RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు...
తెలంగాణ పత్రిక

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 304 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఫిబ్రవరి, 7, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

భారతీయులు బహిష్కరణపై

## దద్దరిల్లిన.. పార్లమెంట్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి,6:
అమెరికా నుంచి భారతీయులు బహిష్కరణపై దద్దరిల్లిన పార్లమెంట్ దద్దరిల్లింది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. గురవారం ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు వాయిదాల పర్వం కొనసాగుతోంది. నేడులోక్‌సభ, రాజ్యసభలు ప్రారంభమైన కొద్దిసేపటికే 12 గంటల వరకువాయిదా పడ్డాయి. తిరిగి ప్రారంభమైనా అదే కొనసాగింది. అమెరికానుంచి వందలాదిభారతీయుల్ని బహిష్కరించడంపై సభలో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై చర్చించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం చేయవద్దని, ప్రణాళికాబద్ధంగా సభను సజావుగా నడిపేందుకు సహకరించాలని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. భారతీయులు బహిష్కరణకు గురవ్వడం అన్న అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెబుతుంది అని ఆయన అన్నారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ రాజ్యసభలో మధ్యాహ్నం 2 గంటలలోపు ప్రకటించే అవకాశం ఉంది.

దేశానికి ఎదురయ్యే సమస్యలను

# చాలా తెలివిగా.. పరిష్కరించాలి

- సబ్ కా సాత్..సబ్‌కా సాత్ వికాస్‌ను కాంగ్రెస్ నుంచి ఆశించలేం
- మేం పదేళ్లు సుపరిపాలన అందించాం
- అందుకే దేశ ప్రజలు మూడోసారి మాకు అవకాశం ఇచ్చారు
- సబ్ కా సాత్.. సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం
- కాంగ్రెస్ ప్రజల కళ్లకు గంతలు కట్టి పాలించింది
- బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇచ్చింది
- కాంగ్రెస్ నేతలపై మోడీ తీవ్ర విమర్శలు - నేషన్ ఫస్ట్ అనేది మా విధానం
- మా హయాంలో సమయమంతా దేశ ప్రగత కోసం వినియోగిస్తున్నాం
- దేశంలో చివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందించడమే మా లక్ష్యం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోడీ



*న్యూఢిల్లీ, ఫిబ్రవరి,6: గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశానికి ఎదురయ్యే సమస్యలను చాలా తెలివిగా పరిష్కరించాలి. మేం పదే ళ్లు సుప రిపాలన అందించాం. అందుకే దేశ ప్రజలు మూ డోసారి మాకు అవకాశం ఇచ్చారు. సబ్ కాసాత్.. సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. కాంగ్రెస్ ప్రజల కళ్లకు గంతలు కట్టి పాలించింది. బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చి తమ అధికారాన్ని కాపాడుకున్నారు అని కాంగ్రెస్ నేతలపై మోడీ తీవ్ర విమర్శలు చేశారు.*

మా హయాంలో సమయమంతా దేశ ప్రగత కోసం వినియోగిస్తున్నాం. దేశంలో చివరి వ్యక్తికికూడా సంక్షేమం అందించడమే మా లక్ష్యం. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం. సుదీర్ఘ సమయంపాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. దేశ ప్రజలందరికి సేవ చేసేందుకు మనం ఇక్కడున్నాం. అంతపెద్ద పార్టీ ఒక కుటుంబానికి పరిమితమైంది. అందుకే ఆపార్టీలో సబ్ కా సాత్.. సబ్‌కాసాత్ వికాస్ సాధ్యం కాదు. అది ఆశించడం మన తప్పు. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్‌మార్పును గమనిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ లను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. భారత వికాసయాత్రలో మహిళలపాత్ర ఎంతో కీలకం. నారీశక్తి వందన్‌ను మొదటగాఅమలు చేస్తూఈ కొత్తభవనాన్ని ప్రారంభించాం.బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు. అంబేద్కర్‌నుఓడించేందుకే ప్రయత్నించింది.దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్ లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసంఎన్నో రకాల పథకాలు చేపట్టామని మోడీ అన్నారు.



తెలంగాణకు

## రూ.176.5 కోట్లు కేంద్ర నిధులు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి,6:
జాతీయ రోడ్డు రవాణా శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయం 2024-2025 పథకం" నిర్వహణలో కీలకమైన మైలెస్టోన్స్ సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి అదనపు ప్రోత్సాహక సహాయం అందించనుంది కేంద్ర సర్కార్. తెలంగాణ రాష్ట్రం మైల్స్టోన్ 1 మరియు మైల్స్టోన్ 2 పథకాలలో 125 కోట్లు, 51.5 కోట్లు అర్హత సాధించిందని ప్రకటన విడుదల అయింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్‌టాక్స్‌కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత 50కోట్లు గా ఉంది. మైల్స్టోన్ 2లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగిం చడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ను పంపినది. ఈ పథకం కింద 75 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రా ష్ట్రంమొత్తం జిల్లాలలో 21జిల్లాలు ప్రయారిటీగా తీ సుకున్నందుకు 31.5 కోట్లు అర్హత సాధించింది,

భారతీయుల బహిష్కరణపై చేతులకు సంకెళ్లతో

## ప్రతిపక్ష ఎంపీల నిరసన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి,6: అమెరికా నుంచి వందలాది మంది భారతీయుల్ని బహిష్కరించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై పార్లమెంటులో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు వెలుపల గురువారం ప్రతిపక్షఎంపీలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అమృత్‌సర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా ఆందోళనం వ్యక్తం చేశారు. భారతీయుల్ని మిలటరీ విమానంలో తీసుకొచ్చిన పద్ధతి తప్పు. వారికి అవమానం జరిగింది. భారతీయుల్ని పంపిస్తారని కేంద్రప్రభుత్వానికి ముందే తెలిస్తే.. వారిని తీసుకురావడానికి వాణిజ్య విమానాన్ని పంపాల్సింది అని గుర్జీత్ సింగ్ అన్నారు. భారతీయులు అమెరికాకు చట్టవిరుద్ధంగా వెళ్లలేదు. అక్కడి వెళ్లిన తర్వాత వారు భారీ నేరాలేమీ చేయలేదు. దీనిపై చర్చించేందుకు తాము స్పీకర్ నోటీసులిచ్చాము అని ఆయన అన్నారు. ఈ బహిష్కరణకు వ్యతిరేకంగా ఆయన చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు.



బహిష్కరణ ప్రక్రియ

## కొత్తేమీ కాదు : జై శంకర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి,6:
అగ్రరాజం అమెరికా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపింది. ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అక్రమ వలసదారులను అమానుషంగా దేశం నుంచి గెంటేస్తున్నారు. తాజాగా అమెరికాలో అక్రమంగా నివశిస్తున్న 104 మంది భారతీయుల్ని సి-17 మిలటరీ వాహనంలో భారత్‌కి పంపింది. పంపేక్రమంలో వలసదారులపై అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరుపైసర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారి చేతులను, కాళ్లను గొలుసులతో బంధించి విమానంలో భారత్‌కు పంపారు. ఈ తీరుపై భారత పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవిషయంపై సభల్లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో గురువారంమధ్యాహ్నం రాజ్యసభలో విదేశాంగ శాఖా మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. అమెరికా చేపట్టిన బహిష్కరణ కొత్తదేమీ కాదు. ఈ ప్రక్రియ కొన్నేళ్లుగా కొనసాగుతోంది. ఇది ఏఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు.



## రేవంత్ తో జగ్గీ వాసుదేవ్ భేటి...



హైదరాబాద్,ఫిబ్రవరి,6,తెలంగాణ పత్రిక :
ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేడు మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సద్గురు కలిసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శాలువతో సద్గురున సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. వారిద్దరు దాదాపు 30 నిమిషాలు సమావేశం అయ్యారు. తమ ఫౌండేషన్ చేపట్టనున్న కార్యక్రమాలకు రేవంత్ రెడ్డిని సద్గురు ఆహ్వానించారు.



## టెన్త్ ప్రశ్నపత్రాలపై సీక్రెట్ సెక్యూరిటీ కోడ్

### ఇకపై పేపర్ లీక్ చేస్తే అంతే సంగతులు - విద్యాశాఖ కీలక నిర్ణయం

(తెలంగాణ పత్రిక బ్యూరో)
హైదరాబాద్ ఫిబ్రవరి06:
తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయి.మార్చి 21నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. అయితే పబ్లిక్ పరీక్షల సమయంలో పేపర్ లీకేజీలు అధికారులకు తలనొప్పిగా మారాయి. అయితే ఈ సారి మాత్రం పేపర్ లీకేజీలకు తావులేకుండా వీటిని అరికట్టేందుకు విద్యాశాఖ పటిష్ట చర్యలు చేపట్టింది.దీనిలో భాగంగా తొలిసారిగా టెన్త్ ప్రశ్నాపత్రాల పై సీక్రెట్ సెక్యూరిటీ కోడ్‌ను ముద్రించనుంది.

ఈ మేరకు పరీక్షల కోసం రూపొందించిన అన్ని ప్రశ్నాపత్రాల్లో ఈ సీక్రెట్ సెక్యూరిటీ కోడ్‌ను ముద్రించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టనుంది. ఈ కోడ్ ద్వారా ఎక్కడైనా పేపర్‌ను లీక్ చేస్తే గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే దీనికి సంబంధించి కార్యచరణకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.అలాగే పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోనుంది.

గతంలో కొందరు ఇన్విజిలేటర్లు పదో తరగతి పేపర్లను లీక్ చేయడం, వాట్సాప్‌లో షేర్ చేయడం వంటి సందర్భాలు పలుమార్లు చోటు చేసుకున్నాయి.

దీనిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడినట్లు తేలితే వారిని కేవలం సస్పెన్షన్‌లతో సరిపెట్టకుండా,ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించనున్నట్లు హెచ్చరించింది.

టీచర్లు సైతం ఇలాంటి చర్యలకు పాల్పడితే సాహసించేది లేదని విద్యాశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం: కేటీఆర్

## ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్

- యూజీసీ నిబంధనలను మార్చడంపై అభ్యంతరాలను
- ధర్మేంద్ర ప్రధాన్ కు తెలియజేశామని వెల్లడి - రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని వ్యాఖ్య..

హైదరాబాద్,ఫిబ్రవరి,6,తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆ యన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడి యాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదే శాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూ జీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియ జేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు.



## మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నా, రెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలే

### - సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(తెలంగాణ పత్రిక బ్యూరో) ఢిల్లీ ఫిబ్రవరి06: మొదటి భర్తతో చట్టబద్ధంగా విడాకులు తీసుకోకున్నా రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు భార్యకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోనందున రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు ఆమెకు ఉండదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోకుండా వేరుగా ఉంటూ, రెండో వివాహం చేసుకున్న భర్త నుంచి సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం పరిహారాన్ని పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. భరణం అనేది భార్య పొందే ప్రయోజనం కాదని, భర్త నైతికపరమైన, చట్టపరమైన విధి అని స్పష్టం చేసింది.



## సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



సిరిసిల్ల, ఫిబ్రవరి 06,(తెలంగాణపత్రిక): హైదరాబాద్‌లోనీ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన,జరిగిన సీఎల్పీ సమావేశంలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప దాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..

## కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ కు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 06,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కుకునూరుపల్లి మండలంలో పలు పార్టీలకు చెందిన నాయకులు సోషల్ మీడియాలో పోటాపోటీన ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్, కోలా ఉపేందర్, సంతోష్ రెడ్డి పలు పార్టీల నాయకులు కార్యకర్తలు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు కుకునూరుపల్లి ఎస్ఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రేగోడు నూతన తాసిల్దార్ కు సన్మానించిన మండల రేషన్ డీలర్లు.



(తెలంగాణ పత్రిక రేగోడు) రేగోడు నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దత్తు రెడ్డికి గురువారం మండల రేషన్ డీలర్లు తాసిల్దార్ కు శాలువా కప్పి సన్మానించారు. రేషన్ డీలర్లు ప్రభాకర్, హనుమంతు, రాములు, విట్టల్, బాలయ్య, సంతోష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను ఘనంగా సన్మానించిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక): మందమర్రి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చెప్పట్టిన పట్టణ ప్రజలకు సుపరిచితుడు తుంగపిడి రాజలింగు ను మార్యద పూర్వంగా కలసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బత్తుల సరిత ,నూగురి రాధ ,కొడరి శ్రీలత ,దాసరి సమతా పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ ప్రియ నగర్ ప్రాంతంలోని కస్తూర్బా కాలనీలో ఒక ఇంటిలో జరుగుతున్న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ ఆదేశాలతో నిజామాబాద్ సి.సి.ఎస్ (ఏసిపి) ఇంచార్జ్ టాస్క్ ఫోర్స్ (ఏసిపి) టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. పేకాట స్థావరం నిర్వాహకుడు తోట సత్యనారాయణ అలియాస్ సత్యంతో పాటు ఏడుగురు పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు రూ.30500 స్వాధీనం చేసుకున్నారు. వారిని రూరల్ పోలీసులకు అప్పగించారు. పేకాటనిర్వాహకుడు సత్యంపై నిజామాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ లలో పేకాట కేసులు ఉన్నట్లు తెలిసింది.



# ఆనాడు కలకల..! ఈనాడు వెలవెల..!

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయని బిఆర్ఎస్..!
### - ఔత్సాహికులు ఉన్నా మీన మేషాలు లెక్కిస్తున్న అధిష్టానం..!







గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):ఎమ్మెల్సీ సీటు కోసం ఆనాడు బిఆర్ఎస్ లో విపరీతమైన పోటీ.. ఎవరికి వారే పోటా పోటీగా ప్రయత్నాలు.. మరికొందరు సిఫారసు లేఖలతో ప్రయత్నం.. ఖర్చు ఎంతైనా వెనక్కి తగ్గని నేతలు.. టికెట్ దక్కితే గెలిచినంతగా ఎగిరి గంతేసే నాయకులు.. బారాబర్ గెలుస్తామన్న ధీమాతో వ్యవహరించిన నేతలు.. ఈ ప్రస్థానం బిఆర్ఎస్ కు కాలం అనుకూలంగా ఉన్న గతంలో.. సీన్ కట్ చేస్తే.. ఈనాడు నేతల్లో నిస్తేజం.. నాయకుల్లో నిర్లిప్తత.. పోటీ చేసేందుకు ఉత్సాహం కరువు.. ఆశావహుల్లో గెలుస్తామో లేదో అని సందేహం.. పార్టీ కార్యాలయంలో కనపడని నేతలు, కార్యకర్తల సందోహం.. ఇదంతా ఇప్పుడు ఎందుకంటే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పట్టాభద్రుల ఎమ్మెల్సీ పదవి కోసం ఎన్నికల నామినేషన్లు ప్రారంభం అయ్యాయి.. తమ అభ్యర్థిని నిలబెట్టేందుకు బిఆర్ఎస్ అధిష్టానం మీనమేషాలు లెక్కిస్తున్నది. ఫిబ్రవరి 3న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయినా కూడా అభ్యర్థిని ప్రకటిస్తారో.. లేదా ఎవరికైనా సపోర్ట్ చేస్తారో చెప్పని దీనస్థితి బిఆర్ఎస్ లో కనిపిస్తుంది. అధికారం పోతే ఎవరి పరిస్థితి అయినా ఎంత దుర్భరంగా ఉంటుందో కండ్లకు కట్టినట్టు చెప్పే వాస్తవం ఇదని, ఎవరైనా ఇది నమ్మాల్సిందేనని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక సీటు కూడా గెలవకపోవడంతో బిఆర్ఎస్ ఒకింత ఆత్మ రక్షణలో పడిందని విశ్లేషకులు అంచనాకు వచ్చారు. ఒకవేళ ఎమ్మెల్సీ సీటు ఓడిపోతే స్థానిక సంస్థల ఎన్నికల మీద ప్రభావం చూపిస్తుందని ఆ పార్టీ ఉద్దేశం కావచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. అభ్యర్థి ఓడినా.. గెలిచినా అభ్యర్థిని ప్రకటిస్తే బాగుంటుందని కొన్ని బిఆర్ఎస్ వర్గాలే అంటున్నాయి. అభ్యర్థిని నిలబెట్టలేని దుస్థితిలో బిఆర్ఎస్ ఉందని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు ఇప్పటికే దెప్పి పొడుస్తున్నాయి. ఆయా పార్టీలకు చెంపపెట్టులా అభ్యర్థిని ప్రకటించి క్యాడర్లో ఉత్సాహం నింపాలని పార్టీ క్యాడర్ అధిష్టానానికి మొరపెట్టుకున్నా.. అధిష్టానం నుండి ఎలాంటి స్పందన లేదని పలువురు పార్టీ ముఖ్య నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అరడజను మంది నేతలు నామినేషన్ వేసేందుకు రెడీగా ఉన్నారని, బిఆర్ఎస్ అధిష్టానం ఆదేశించడమే తరువాయి అన్నట్లు ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదనే అపవాదును రాజకీయ పార్టీగా పట్టభద్రుల్లో బిఆర్ఎస్ మూటగట్టుకుంది. ఈ విషయం కూడా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలిసిందేనని, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెడితే పట్టబద్రులు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితిలో ఉండరని, వారికి నమ్మకం కలిగించడం బిఆర్ఎస్ కు కత్తి మీద స్వాముల మారే అవకాశం ఉందని, అన్ని ఆలోచించి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థిని నిలపకపోవచ్చని మరో వాదన బిఆర్ఎస్ వర్గాల్లో వినిపిస్తోంది. మరో రెండు రోజుల్లో నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు తమ అభ్యర్థిని బిఆర్ఎస్ ప్రకటిస్తుందో లేదో.. లేక ఎవరైనా స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తుందో.. బిఆర్ఎస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం క్యాడర్లో ఉత్సాహం నింపుతుం దా.. నీళ్ల చల్లినట్లు చేస్తుందా అని పలువురు బిఆర్ఎస్ నాయకులు వాపోతున్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నిర్ణయం ఎవరికి అంతుచిక్కని వైనంగా ఉంటుందనేది అందరికీ తెలిసిందే. మరో రెండు రోజులు ఎదురు చూద్దాం.

# మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్





ఏటూరునాగారం (ములుగు) ఫిబ్రవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈ నెల 12 నుండి 15 వరకు మేడారం గ్రామంలో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాం తాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరిం చుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 6( తెలంగాణ పత్రిక) విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం లో ఉన్న శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు.న్యాయమూర్తి నిరాధారణకు గురిఅయిన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.వన్ స్టాప్ సఖి సెంటర్ మరి యు చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న జ్యోతి అనాధాశ్రమంను సందర్శించి అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. కొంత నిత్యవసర సామాగ్రిని అందించారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి ) పూజల్లో పాల్గొన్న.రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలో కేశవాపురం – జగన్నాధపురం గ్రామం లోని శ్రీ కనక దుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. ఈ నెల 10 తేదీన పెద్దమ్మ గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, దాత నూతక్కి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం, అన్నదాన సత్రంల ప్రారంభోత్సవానికి సంబందించిన పూజా కార్యక్రమాల్లో,కొత్వాల, పాల్గొని పూజలు చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్. టి. ఏ సభ్యులు బాధర్ల జోషి, బానోత్ బాలాజీ, మాలోత్ నందా నాయక్, కొండం పుల్లయ్య, దేవా,



ఆరుద్ర వెంకన్న, బాధర్ల నాగేశ్వరరావు, మహిపతి శ్రీను, కుమార్, నూతక్కి శ్రీనివాసరావు, గంధం వెంగళరావు, జనార్దన్ రెడ్డి, గంధం పెద్ద రామయ్య, గంధం సోమయ్య, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నాగా సీతారాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మోమోరియల్ పేరిట వరుసగా రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డి ని అభినందించారు.

## టి యు డబ్ల్యుజె మహాసభలను విజయవంతం చేయాలి



కొడిమ్యాల ఫిబ్రవరి 06.తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూర్ల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈనెల 9వ తారీఖున వేములవాడలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రామ్ గోపాల్ జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వాటిని పరిష్కరించుకునే దిశగా పయనిద్దామని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేష్ గౌరవాధ్యక్షులు సతీష్ రావు సభ్యులు రఫిక్ మహిపాల్ చంద్రశేఖర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంకుస్థాపన పూజ కార్యక్రమం ప్రారంభం



నర్సంపేట ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక) నేడు ఉదయం 8 గంటల నుండి శంకుస్థాపన పూజా కార్యక్రమం ప్రారంభం కాగలదు 11 26 నిమిషాలకు కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్ట కార్యక్రమం జరుగును కావున భక్తులందరూ విచ్చేసి శంకుస్థాపన ముహూర్తం లో పసుపు కుంకుమ నవధాన్యాలు ముత్యం పగడం బంగారం సమర్పించి వెంకటేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అర్చక బృందం కోరుచున్నారు.తదుపరి అన్నదాన కార్యక్రమం ఉంటుంది

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , నాగా సీతా రాములు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మోమోరియల్ పేరిట వరుసగా రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డి ని అభినందించారు.

## మృతిని కుటుంబానికి 30వేల ఆర్థిక సహాయం

చిగురుమామిడి,ఫిబ్రవరి06(తెలంగాణ పత్రిక):చిగురు మామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని పరశురాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాదిగ కులం సంగం తరపున పరామర్శించి 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంఘం తరపున అందజేశారు.ఈ సందర్భంగా బోయిని పరశురాములు భార్య పద్మకు 30వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు కుల సంఘాల సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.మృతిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుల పెద్దలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోయిని ఆది మల్లయ్య, బోయిని సదయ్య, బోయిని వేణుగోపాల్,బోయిని మల్లయ్య, బోయిని రామయ్య, బోయిని వెంకటయ్య, బోయిని కొమురయ్య, బోయిని రాజయ్య, బోయిని రామ్ లక్ష్మణ్, కాశిపాక సంపత్, బోయిని శ్రీనివాస్, బోయిని రవి, బోయిని ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భౌతికవాద పునరుజ్జీవం నేటి కర్తవ్యం

భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ భౌతిక తత్వ శాస్త్రాన్ని బోధించకపోవడం వలన భారతీయ తాత్విక మూలాలు విద్యార్థులకు, ఆధునిక మేధావులకు అందడంలేదు. అసలు నిజానికి భారతీయ మొదటి తత్వశాస్త్ర భాగాలుగా చార్వాకం, జైనం, బౌద్ధం, సాంఖ్యం ప్రసిద్ధమైనవిగా చెప్పబడినవి. సర్వదర్శన సంగ్రహంలో వీటినే తత్వశాస్త్ర మొదటి దర్శనాలుగా ప్రకటించారు. ఈనాడు అన్ని కేంద్ర విశ్వవిద్యాలయాల్లోను, రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లోను తత్వశాస్త్ర విభాగాల్లో చార్వాకాన్ని చెప్పకపోవడం వలన వేదాలే మొదటివి అనుకునే పరిస్థితి వచ్చింది. కాని నిజానికి వేదాలు భారతీయ భౌతికవాదాన్ని పూర్వపక్షంగా వచ్చినవే. భారతదేశం ప్రధానంగా నదీ నాగరికతతో పాటు మాతృస్వామికమైన దేశం. నిప్పు, నీరు,గాలి, నేలను జీవన విధానంగా మలుచుకోన్నదేశం. ఈ మూలాలు విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు తెలియకపోతే వారికి ప్రాకృతిక భౌతిక జ్ఞానం తగ్గుతుంది. ఇప్పుడు ప్రయాగలో జరుగుతున్న కుంభమేళా నదీ నాగరికతను ఎలా విధ్వంసం చేస్తుందో తెలుసుకోలేరు. భారతదేశంలో తత్వ శాస్త్రమంటే ఆధ్యాత్మిక వాదంగా ప్రచారం చేశారు. తత్వశాస్త్రమనగానే ఆత్మ గురించో, పరలోకం గురించో చెప్పేదనే భావన ఏర్పడింది. నిజానికి భౌతికాంశాల నుండి రూపొందిన దాన్నే తత్వ శాస్త్రం అంటారు. భారతదేశంలో అతి ప్రాచీన జాతులు ఈ తాత్వికాంశాల మీద సుదీర్ఘమైన చర్చ చేశారు. శరీరానికి, చైతన్యానికి ఉన్న సంబంధాన్నీ మానవునికీ ప్రకృతికి ఉన్న సంబంధాన్నీ విశ్వ పరిణామాన్ని, మానవ పరిణామాన్నీ భౌతిక దృక్పథంతో వారు వివేచించారు. మానవునికి తన చుట్టూ వున్న ప్రకృతి, సమాజం పట్ల ఉదయించిన అనేక ప్రశ్నలకు వారు భౌతిక దృక్పథంతో సమాధానం వెతికారు. మానవుడు భౌతిక ప్రపంచం నుండి ప్రభవించడం వల్ల అతని ఆలోచనలు, భావాలు, ఊహలు భౌతిక వాస్తవికత వైపే మొదట్లో పయనించాయి. నిప్పునీ, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడమే మానవుని అభివృద్ధి సోపానం. నిప్పుని, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడానికి ముందు, దాని భౌతిక శక్తిని అర్థం చేసుకోక ముందు వడివడిగా ముందుకు నడవలేకపోయాడు. నిప్పు మానవ సామాజిక పరిణామంలో కీలక పాత్ర వహించింది. నిప్పుని ఆరాధించిన జాతుల కంటే, నిప్పుని భౌతిక శక్తిగా గుర్తించిన జాతులు శక్తివంతంగా ముందుకు నడిచాయి. నిప్పు మానవ జీవితాన్ని ఒక భౌతిక శక్తిగా ప్రభావితం చేసింది. భారతదేశంలో చార్వాకులు నిప్పుకి 'భౌతిక శాస్త్రతత్వాన్ని' రూపొందించారు. నిప్పునారాధించే జాతులకీ, నిప్పుని అధీనం చేసుకొన్న జాతులకీ భారతదేశంలో సమరం జరిగింది. తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని సమన్వయించుకోవడంలో విఫలమైనవారు భావవాదులుగా రూపొందారు. వీరు భౌతిక సామాజిక వాస్తవికతకు భిన్నమైన భావవాదంతో భౌతికవాదులకెదురు నిలుస్తూ వచ్చారు. నిప్పుని పదార్థంగా కనుగొన్న చార్వాకుల వారసులు భారతీయ ఆదిమ జాతుల వారే. అడవులు తగులబెట్టి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల పరిణామం నుండి వ్యవసాయ సంస్కృతిని రూపొందించి నిప్పుని భౌతిక శక్తిగా వాడుకున్నారు. వేదాలు భారత దేశానికి వలస వచ్చిన రాజకీయ తెగలైన ఆర్యులు రూపొందించుకున్న భావజాలం. ఈ వేదాలు క్రీఎపూఎఎ 2000–750 సంవత్సరాల మధ్యలో రచించబడినాయని వింటర్‌నిట్జ్ పేర్కొన్నాడు. కీత్ క్రీఎపూఎఎ 1200–350 సంవత్సరాల మధ్యలోవని తెలిపాడు. సాధారణంగా వేద రచన క్రీ.పూ 1400 ప్రాంతంలో ప్రారంభమై క్రీఎపూ 600 వరకు జరిగిందని చరిత్రకారులు భావిస్తున్నారు. వేద శబ్దమునకు "జ్ఞానమ"ని అర్థం ఇవ్వబడింది. జైమిని అభిప్రాయం ప్రకారం వేదాలు రెండు భాగాలు. 1. మంత్రాలు 2. బ్రాహ్మణాలు. మంత్రాల సంకలనాన్ని సంహితలని అంటారు. ఋగ్వేదానికీ, యజుర్వేదానికీ, సామ వేదానికీ, అధర్వణ వేదానికీ, సంహితలున్నాయి. ఇవి ఒకరి నోటి నుండి ఒకరు కంఠస్థం చేశారు. అందుకే వీటిని శృతులు అన్నారు. వేదాలను సంహితులుగానే కాక బ్రాహ్మణాలుగా, అరణ్యకాలుగా కూడా విభజించారు. నాలుగు వేదాల్లో అతి పురాతనమైంది ఋగ్వేదం. ఋగ్వేద మంత్ర కర్తలలో విశ్వామిత్రుడు, వశిష్టుడు, భరద్వాజుడు, గౌతముడు ముఖ్యులు. వీరు క్రీఎపూ 1500 ప్రాంతం వారీగా గుర్తింపబడ్డారు. ఋగ్వేదం క్రీఎపూ 1520 ప్రాంతం నుండి క్రీఎపూ 1420 దాకా వివిధ ఋషుల చేత రాయబడుతూనే ఉంది. ఋగ్వేదంలో అగ్ని, వరుణుడు, సూర్యుడు, ఇంద్రుడు మొదలైన దేవతలను కొనియాడారు. నిజానికి చార్వాక వాదం, జైనవాదం, బౌద్ధవాదం, సాంఖ్య తత్వశాస్త్రం బోధించబడితే విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు భారతదేశంలో తాత్విక మూలాలు అర్థం అవుతాయి. దానివల్ల దేశంలో వైజ్ఞానిక, శాస్త్రీయ, సాంకేతిక జ్ఞానం పెరుగుతుంది. అయితే బిజెపి, ఆర్‌యస్‌యస్, విశ్వహిందూ పరిషత్‌ల భావజాలాలు చొప్పించాలని చూస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. భారత దేశం ఒక మతానికి సంబంధించినది కాదు. ఒక వర్ణాధిపత్యానికి లోబడదు. ఇది లౌకికవాద భావజాలంతో కూడినది. భారతదేశ భౌగోళిక పరిస్థితుల నుంచి అనేక ఉపఖండాల నుండి మన దేశానికి వలస వచ్చిన పాలకులు భిన్న మతాలను తీసుకు వచ్చారు. వైదికం, ఇస్లాం, క్రైస్తవం బయట నుండి వచ్చినవే. చార్వాకం, బౌద్ధం, జైనం, సాంఖ్యం దేశీయంగా పుట్టిన తత్వాలు, ధర్మాలు. అవి ఆ తరువాత మతాలుగా పిలువబడ్డాయి. అందుకే ఈనాడు భారతీయ తాత్విక బోధన ద్వారా విద్యార్థులను, పరిశోధకులను, రాజకీయవేత్తలను ప్రభావితం చేయాలంటే భారతీయ భౌతికవాద చింతన తప్పక జరగాలి. నీటిని కల్మషం చేసే కుంభమేళాలు భారతదేశ సంస్కృతి కాదు. ఇవి వ్యవసాయ సంస్కృతికి, పారిశ్రామిక విధానాలకు వ్యతిరిక్తమైనవి. మనిషిని మూఢ విశ్వాసాల్లోకి నెట్టి జ్ఞాన శూన్యం చేస్తాయి. తాత్విక జిజ్ఞాస నుండి కర్మకాండల్లోకి నెడతాయి. ఇవి పితృస్వామిక భావజాలంతో నడుస్తున్నాయి. ఇవి యువతను పక్కదారి పట్టిస్తున్నాయి.

# ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ బహుమతులను అందజేసిన

## ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు



నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో జనవరి 25 నుండి జనవరి 28వరకు నిర్వహించిన జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించినవంటి ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సంధర్భంగా జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా, అతిథిగా కళాశాల ఓ ఎస్ డి చంద్రశేఖర్ రెడ్డి, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ఏబీవీపీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ఖేలో భారత్ క్రీడలను నిర్వహించడం జరిగింది అని అన్నారు,ఏబీవీపీ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లను ఆదర్శంగా తీసుకుని గత 76 ఏళ్లుగా నడుస్తుంది అని మాట్లాడారు, నేటి కాలంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ అన్నారు. అలాగే విద్యార్థులు క్రీడలకు కళాశాలలకు దూరం అవుతున్నారని మాట్లాడారు. ఏబీవీపీ నిరంతరం విద్యార్థులను , యువతను దేశం కోసం పనిచేసే విధంగా జాతీయా వాదులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకొని పని చేస్తుంది అని అన్నారు. విద్యార్థులు అందరూ ఏకమై దేశ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలని విద్యార్థులకు సూచించారు.అలాగే జీవితంలో గెలుపు ఓటములు సహజం అని చిన్న చిన్న విషయాలకు, పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తొందరపడి నిర్ణయాలు తీసుకొని ప్రాణాలు తీసుకోవద్దు అని అన్నారు. అనంతరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, జయముఖీ కలశాల కార్యదర్శి ప్రణయ్, కార్యకర్తలు ప్రదీప్, సాయి కృష్ణ, అభిరామ్, రాకేష్ రెడ్డి, క్రీడాకారులు సాయి పవన్, సాయి వివేక్, ప్రదీప్, పరుషురాం, కర్ణ, కలశాల ఫిజికల్ డైరెక్టర్ వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎల్ సి.తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు



కొడిమ్యాలఫిబ్రవరి 06తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్ కి తీన్మార్ మల్లన్న పై కోడిమ్యాల మండల రెడ్డి సంఘం ప్రతినిధులు గురువారం ఫిర్యాదు చేశారు.కులం పేరు పెట్టి దూషించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత కొద్దికాలం నుండి రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడడం జరిగింది తన రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేకంగా రెడ్డి సామాజిక వర్గంపై ఇష్టరాజ్యాంగా మాట్లాడిన ఘటన పై విచారణ జరిపి తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్య తీసుకోవాలని మండల రెడ్డి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మండల గోపాల్ రెడ్డి, కోశాధికారి పాశం కిషన్ రెడ్డి ,మండల రెడ్డి సంఘం ప్రతినిధులు సంధి రెడ్డి లక్ష్మారెడ్డి, సురు కంటి ముత్యం రెడ్డి, బండ లింగారెడ్డి, బండ నరసింహారెడ్డి, నోముల రాంరెడ్డి, గోగురి శేఖర్ రెడ్డి, ఎడమల జితేందర్ రెడ్డి, పిడుగు లక్ష్మారెడ్డి సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రెడ్డి ,గడ్డం లక్ష్మారెడ్డి,మారు జనార్ధన్ రెడ్డి, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,ఊట్కూరి గోపాల్ రెడ్డి ,గుంటుకు లక్ష్మారెడ్డి, పరం సత్తిరెడ్డి, గుంటూకు రమేష్ రెడ్డి,రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## - ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం, నిరసన-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను, తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారని పంటల ధరల నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులే లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు– కార్పోరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉన్నదని, ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని అన్యాయానికి వివక్షతకు గురి చేశారని రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణం గా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని, ఇలాంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలని ఈ క్రమంలో ఈనెల 8న కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి పిడిఎస్యు మాజీ నేత గౌని నాగేశ్వర్ రావు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక):విద్య రంగాలు నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెంలోని రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు జరిగిన పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) కొత్తగూడెం పట్టణ నాయకులు పి.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు,కామ్రేడ్ గౌని నాగేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతుందని విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు రాక రియంబర్స్ మెంట్ రాక వారి సర్టిఫికెట్స్ ని మేనేజ్మెంట్స్ వాళ్ళ దగ్గర ఉంచుకొని ఇబ్బందులకు గురి చేస్తుందని దీనితో వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారని వారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ లను కూడా పెంచాలని ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను తయారు చేయాలని వారు అన్నారు.

కానీ మన ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నట్టుగా ప్రభుత్వ విద్యాలయాలను ప్రోత్సహించడం లేదని ఆ బడ్జెట్లలోని వారి నిధులను బట్టి అర్థమవుతుందని వారు అన్నారు. ఎలాంటి ఒకటో ఒకరు జరగకుండా విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలని వారు అన్నారు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు రఘు,వెంకటేష్,చరణ్,సతీష్,శశి కుమార్, దీపక్,నితీష్ కుమార్,వెంకటేశ్వర్లు, జస్వంత్, అరుణ్,వేణు గోపాల్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.





కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక) ఖమ్మం జిల్లా, ఖమ్మం బైపాస్ రోడ్డు నాయుడుపేట సర్కిల్ రామ్ లీలా ఫంక్షన్ హాల్ నందు షేక్ రహమతుల్లా.కుమార్తె వివాహం "నిఖా" అంగరంగ వైభవంగా జరిగింది, ఈ వివాహ వేడుకలో, బంధుమిత్రులు, ముస్లిం మైనార్టీ నాయకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



హుజురాబాద్ ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) గురువారము రోజున ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల(బాలుర) గురుకుల విద్యాలయంలో(సైదాపూర్ శాఖ) పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆఖ్యారపురాని గారు మాట్లాడుతూ విద్యార్థుల లో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని , ప్రతి సంవత్సరము ఈ పాఠశాల విద్యార్థులకు పరీక్షప్యాడులు ఇవ్వడము, టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీ యమని తెలుపుతూ, ట్రస్ట్ చేసే సేవ కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి నలుగురు విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ ఆఖ్యారపు రాణి చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన కే అశ్వదు, ఎం అరవింద్, ఏ సిద్ధార్థ, జి వినాయకు లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకం



వర్గల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకమని, మాటల్లో కాదు చేతుల్లో చూపిన మహా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని, ఎస్సీలలంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటారని ఎస్సీసెల్ వర్గల్ మండల అధ్యక్షులు పోతగల్ల రవి అన్నారు. గురువారం ఆయన వర్గాల్లో మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా, దళితుల జీవితాల్లో చీకటితొలగిన రోజు, దళిత జీవితాలలో వర్గీకరణ ద్వారా వెలుగులు నింపిన సీఎం రేవంత్ రెడ్డికి పోతగల్ల రవి కృతజ్ఞతలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం దేశంలో అనేక పోరాటలు మాదిగలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో కట్టుబడి ఉనట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలపడం శుభసూచకమన్నారు. దళితుల అభివృద్ధికి గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిందని, దళితులకు ఉన్నత పదవులు అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికీ ఇప్పటికీ పాటుపడిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల మాదిగలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వర్గల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతగాళ్ళ రవి తెలిపారు.

# కార్యదర్శులతో సమీక్ష సమావేశం - ఎంపీడీవో భాస్కరరావు

ఎలిగేడు, ఫిబ్రవరి06, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రోజున పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో, ఎంపీడీవో భాస్కరరావు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో చేసే ఉపాధి హామీ పనులను గుర్తించి అలాగే ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, నర్సరీ నిర్వహణ, హౌస్ టాక్స్ కలెక్షన్స్ తదితరాంశాలపై సమీక్ష నిర్వహించి సలహాలు సూచనలు చేయడంతో పాటు సీగ్రేషన్ షెడ్ నిర్వహణ విజిబుల్ క్లీన్ పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని. గ్రామంలో 100% టాక్స్ కలెక్షన్ పూర్తిచేయాలని రాబోయే కాలం వేసవికాలం కాబట్టి త్రాగునీటిపై సమస్యలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు.ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీ ఓ ఎండి ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యాసంగి సీజన్ లో వచ్చే వరి ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**- ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలి- అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్**






వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): యాసంగి పంటల దిగుబడి అంచనా, కొనుగోలు, సి.యం.ఆర్ ధాన్యం పై అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. యాసంగి సీజన్ లో సైతం వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజావుగా పూర్తి చేయవచ్చన్నారు. ఖరీఫ్ సీజన్ లో మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన టార్ప లిన్ లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితంగా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్లను ముందు గానే పిలిపించి ఒక సమావేశం నిర్వహించాలని, వరి కోతలు చేసేటప్పుడు 18-20 ఆర్పియం తో కోతలు చేయాలని, తద్వారా తాలు, చెత్త లేకుండా నాణ్యమైన గింజలు పొందవచ్చన్నారు. డీజిల్ మిగిలించుకోడానికి తక్కువ ఆర్.పి యం.తో యంత్రాలు నడిపి రైతులకు తాలు, చెత్తతో ఇబ్బంది పడే విధంగా చేస్తుంటారన్నారు. అదేవిధంగా అధికారులు తరుచుగా మిల్లులను తనిఖీ చేయాలని, ఖరీఫ్ లో ఇచ్చిన ధాన్యం నిల్వలు తక్కువ ఉంటే మాత్రం మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, అలా జరగని పక్షంలో అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్ లో 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని, దాదాపు 3.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడానికి అవకాశం ఉందన్నారు. వచ్చిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సి.యం.ఆర్ ధాన్యం ఇవ్వని డిఫాల్ట్ మిల్లుల పై ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని, మిల్లర్లకు సహకరించిన సిబ్బంది పై సైతం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తరచుగా మిల్లులను తనిఖీ చేసి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.యం జగన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025

**- క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి-జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**






కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక):జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు గల పెరేడ్ మైదానం మరియు క్రీడా మైదానం నందు ఈ రోజు జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు.భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథి అయిన ఎస్పీ గారిని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన తర్వాత ఎస్పీ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.క్రికెట్,వాలీబాల్,చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు.పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హెూంగార్డ్స్ టీమ్ మరియు పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం మరియు ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం, మాలలకు న్యాయం

### ఖండిస్తున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ డిమాండ్




కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశంలో, నల్లగంట్ల వెంకన్న మాదిగ. మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రి వర్గం కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ ఏర్పాటు తప్పని పరిస్థితుల్లో తెలంగాణ నుండి ఏడు మండలాలను 250 గ్రామాలను బలి ఇచ్చినట్టుగానే ఎస్సీ -సి గ్రూపులో ఉన్న ఆర్థికంగా ఎదిగిన మాలల ఉపకులాలను మన్నెమాల కులస్తులైన గంటా చక్రపాణి, పంబాల కులస్తులైన గద్దర్ కులాలకు న్యాయం చేసే విధంగా ఏ గ్రూపులో అత్యంత వెనుకబడిన కులాలకు ఎస్సీ ఏ గ్రూపులో చేర్చటం వలన గంటా చక్రపాణి,గద్దర్,ల కోసం వారిని బలి ఇవ్వడం జరిగింది, జాతీయ కాంగ్రెస్ పార్టీ గాని, మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గానీ,ఎస్సీలు మాల కులస్తులైన వారికే మేలు చేసే విధంగా పనిచేస్తున్నాయని, తద్వారా ఎస్సీ వర్గీకరణలో కులాల కులాల వారీగా విభజిస్తే మాదిగలకు అన్యాయం జరిగిందని, నిక్కర్చైన మాదిగలకు పనులు శాతం రిజర్వేషన్ రావాలని లేని పక్షంలో మరి ఉద్యమానికి శ్రీకారం చూస్తామని, మందకృష్ణ మాదిగ నాగత్వంలో మేము డిమాండ్ చేస్తున్నాము, కాంగ్రెస్ పార్టీ మాలలకు న్యాయం చేసే విధంగా మాదిగలకు అన్యాయం చేసే విధంగా పని చెయ్యాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన మూలం చెల్లించుకోక తప్పదు దీని విషయంలో జాతి య అధ్యక్షులు మల్లికార్జున కార్గేమరియు సోనియా గాంధీ ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో పునరాలోచించి మాది లకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నాము, ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లాల కన్వీనర్ నల్ల గట్ల ఎంకన్న మాదిగ, మరియు కొత్తపెల్లి సోమయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఫోకస్ పెట్టాలి

**- ఉపాధ్యాయులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక): పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత 10/10 జీపిఏ సాధించేలా ఫోకస్ పెట్టేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం కొండపాక మండలంలోని దుద్దెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల (బాలురు), కొండపాక లో ఉన్న జగదేవపూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాల (బాలికలు) మరియు కొండపాక మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి... ఆయా హాస్టల్లో భోజనం, వసతి మరియు విద్యా సౌకర్యాలను పరిశీలించారు. దుద్దెడ టీజీడబ్ల్యూ ఆర్ఎస్/ జెసి ని సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో వార్షిక పరీక్షల ప్రిపరేషన్ గురించి వాకబ్ చేశారు. మార్చి 6 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున 100 శాతం ఉత్తీర్ణత సాధించాలంటే అన్ని సబ్జెక్టులను రిపీటెడ్ గా చదవాలని అన్నారు. ముఖ్యంగా ఈజీగా అర్థమయ్యే సబ్జెక్టులను ప్రాక్టీస్ చేస్తూ కఠిన తరమైన సబ్జెక్టులను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు మంచిగా రాసేలా స్లిప్ టెస్ట్ లు ఎక్కువ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటగదిని హాస్టల్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని ఆకుకూరలు అధికంగా ఉండేలా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కృష్ణను ఆదేశించారు. టీజీడబ్ల్యూఆర్ఎస్ / జేసీ బాలికల గురుకుల విద్యాలయంలో వంటగది, స్టోరేజ్ రూములను పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని, ఎక్స్పైరీ దగ్గర పడ్డ వంట సరుకులను వాడ రాదని, ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ సవితను ఆదేశించారు. అనంతరం బీసీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థినిల లివింగ్ రూమ్స్ పరిశీలించి పైకప్పుకు పెయింట్స్ వేయించుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులు వివిధ స్కూళ్లకు చదువుకోవడానికి వెళు తున్నందున వారి సెక్యూరిటీగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు. జిల్లాలో గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించుటకు మరియు పెంచిన డైట్ చార్జీలు మరియు కాస్మెటిక్ చార్జీల ప్రకారం విద్యార్థులకు అవి సక్రమంగా అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు. ఎక్స్పైరీ డేట్ దాటిన సరుకులను వాడ రాదని వాటి స్థానంలో ఫ్రెష్ సరుకులను వాడాలని చెప్పడం జరిగింది. బియ్యం కు సంబంధించి అవసరమైతే సివిల్ సప్లై ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన కనీస అవసరాలు అన్ని గురుకులాలు, హాస్టల్లో విద్యార్థులకు లభించేలా పర్యవేక్షణ చేస్తున్నామని అని అన్నారు. కలెక్టర్ వెంటా తహాశీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

### జమ్మికుంట కృషి విజ్ఞాన్ కేంద్రం



హుజురాబాద్ ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మండల వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ కృషి విజ్ఞాన్ కేంద్రంలో కేవీక్ లో డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపు రుగుల నిర్మూలన కార్యక్రమము పై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకి మరియు ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల అధ్యాపకులకి మరియు గ్రామీన, పట్టణ ఐ సి డి యస్ అంగన్వాడీ టీచర్స్కి ఆరోగ్య అవగహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ ఆరోగ్య అవగహన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హేమలత మరియు ఎంపీఓ మరియు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు హాజరు ఐనారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నులి పురుగుల వలన కలిగే ఇబ్బందులు గురించి నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, తరచూ కడుపు నొప్పితో బాధ పడడం వంటి వివరిస్తూ వాటికి సంబంధించి తగు జాగ్రత్తలు నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినకూ డదని బయట చేసే తినుబండారాలు కలుషిత ఆహార పదార్థాలు తినకూడదని సరైన పద్ధతిలో హ్యాండ్ వాష్ టెక్నిక్ చేయాలని అని వివరించడం జరిగింది. 1 నుండి 19 సంవత్సర పిల్లలందరికి ఆల్బెన్ డా జోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున తప్పకుండా పిల్లలందరి వేహించాలని సూచించారు. 1నుండి 2సంవత్సరం ల పిల్లలకి సగం మాత్ర మరియు 3నుండి 19 సంవత్సరం ల పిల్లలకి పూర్తి 400 యం జి మాత్ర వేయాలని అన్నారు. తప్పిపోయిన పిల్లలకి ఈ నెల 17వ తారీఖున మల్లి వేయడం జరుగుతుంది. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగినది.డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ హేమలత, డాక్టర్స్ రాజేష్, చందన మరియు హెల్త్ ఎడ్యుకేటర్స్ ప్రతాప్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, కుసుమకుమారి అన్ని పాఠశాలల ,కళాశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ గా రావుల నరేంద్ర కుమార్(నాని)






వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 6 : సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్న వెంకటాపురం మండల నివాసి రావుల నరేంద్ర కుమార్ కు వరించిన భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి. రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరగిరి ప్రీతం, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డబ్బేటి రమేష్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవికుమార్, ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్ సమ క్షంలో నియామక పత్రాన్ని అందుకున్న రావుల నాని. డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య,మాట్లాడుతూ సుదీర్ఘకాలం పార్టీకి పనిచేసినందుకు తగిన గుర్తింపు లభించిందని, కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారిని ఎవర్ని విస్మరించదని తెలియజేశారు. ఈ సందర్భంగా రావుల నాని మాట్లాడుతూ భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవి , ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ వర్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలి పోస్టులను పెంచాలనే డిమాండ్ చేస్తూ నిరసన

**- కలెక్టర్ నారాయణ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్ఎం సంఘ ప్రతినిధులు**




తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :ఈ నిరసనలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏకతాటిపై కదిలారు. ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్ఎం సంఘ ప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాల నేతలు కలిసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, రెండవ ఏఎన్ఎంలు గత 18 ఏళ్లుగా సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి భవిష్యత్తు ఇంకా అనిశ్చితిలో ఉందని అన్నారు. ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ జయమ్మ మాట్లాడుతూ, రెగ్యులరైజేషన్ లేకపోవడం వల్ల రెండవ ఏఎన్ఎంలకు పెనుముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేసి, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. కలెక్టర్ నారాయణ రెడ్డి సమస్యను సానుకూలంగా పరిగణిస్తామని, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆందోళన అనంతరం నాయకులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు భవిష్యత్తులో ఇంకా ఉద్ధృతమైన ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

## స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నాటు సారాయి కేంద్రాలపై పోలీస్, ఎక్సైజ్ మూకుమ్మడి దాడులు

**600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, 20 లీటర్ల నాటుసార స్వాధీనం, ముగ్గురుపై కేసు నమోదు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం- ఫిబ్రవరి 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు వి.బి. కమలహాసన్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ల ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ ఎస్సై ఎస్, రాజేశ్వరి, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ల ఆధ్వర్యంలో, ఇనుగుర్తి మండలంలోని లాలు తండాలో, శివరామ్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై, మూకుమ్మడిగా దాడులు చేశారు. ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాయిని, 20 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని, లాలు తండా కు చెందిన ముగ్గురుపై కేసు నమోదు చేశారు. తదానంతరం ఎస్సై లు, లాలు తండావాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాటు సారాయి తయారుచేసిన, రవాణా చేసిన, అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన, మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని, మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ శ్ ఎస్. రాజేశ్వరి, సిబ్బంది. అలాగే కేసముద్రం ఎస్ఐ.మురలీధర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారని, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి తెలిపారు.




# పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు నేరం

# శారీరకంగా, మానసికంగా క్షోభకు గురి కావద్దు

## జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత







నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-06: ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారు. అయితే, పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం వారి ప్రగతికి ప్రతిబంధకంగా మారుతోంది. వేధింపులు, దాడులు మహిళల్లో అభద్రతను పెంచి పోటీ ప్రపంచంలో వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. శారీరకంగా, మానసికంగా వారిని క్షోభకు గురి చేస్తున్నారని జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత పేర్కొన్నారు. గురువారం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే పోస్టర్లు ఆవిష్కరించారు. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా, శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా, వారితో అశ్లీల పదజాలం వాడినా, అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా, అశ్లీల చిత్రాలు తీసినా, చూపించినా, శారీరకంగా గాని మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయనీ పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగ సంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు కర్మాగారం, విద్యాసంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్టు, ఎన్జవో, సేవలందించే సంస్థ, ఆసుపత్రి లలో మహిళపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా షీ టీమ్,భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. మహిళలకు గృహ హింస నుంచి రక్షణ.. గృహ హింస చట్టం ప్రతి మహిళకు గృహ హింస నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టం స్త్రీలను వారి భర్త-భార్య సంబంధాలలో హింస నుండి మాత్రమే కాకుండా, వారు గృహ సంబంధంలో ఉన్న వ్యక్తులతో ఒకే ఇంట్లో నివసించే మహిళలను కూడా రక్షిస్తుంది. స్త్రీలను వివాహం ద్వారా వారి సంబంధాలలో హింస నుండి రక్షిస్తుంది. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సలహాల కోసం 15100 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో వివిధ ఛాయాచిత్రాలు వీడియోలు భద్రంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫోటోలు వీడియోల ద్వారా సైబర్ నేరగాళ్లు పన్నాగం వేసి మహిళలను వేధిస్తున్నారని వారి ఖాతా నుంచి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సైబర్ నేరగాల నుండి వచ్చిన ఫోన్ ఈ చట్టం స్త్రీలు పని చేసే ప్రదేశాలలో వారిపై లైంగిక వేధింపులను అరికట్టడానికి, అదే సమయంలో ఈ చట్టాన్ని దుర్వినియోగ పరుస్తూ తప్పుడు ఫిర్యాదులను చేయవద్దని కోరారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు..ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనిచేసే మహిళలు, పది మంది కాని అంతకంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లయితే అక్కడ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐ సి సి) ఏర్పాటు చేయాలి. ఇంటర్నల్ కమిటి సభ్యుల పేర్లు, సెల్ నెంబర్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలవారి కార్యాలయాల్లో అందరికి కనిపించే విధంగా బోర్డు ఉండాలి. అక్కడ పనిచేసే మహిళ వేధింపులకు గురి అయితే ఆ ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ కమిటి విచారణ జరిపి వారి సర్వీస్ రూల్స్ ప్రకారం చర్య తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి. హెచ్.సింధు శర్మ ,ఐ.పీ.ఎస్., నిజామాబాదు జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుష్బూ ఉపాధ్యాయ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, కంప్లైంట్ అథారిటీ చైర్ పర్సన్ నీరజ రెడ్డి,అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డీ.సీ.పీ (ఏ ఆర్) కె.రామచంద్ర రావు,నిజామాబాద్ ఏ.సి.పి రాజ వెంకటరెడ్డి, నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీనివాసరావు, మరియు సి.ఐలు , ఆర్.ఐ,లు ఎస్.ఐలు, ఎఆర్ఎస్.ఐలు, పోలీస్ మహిళా ఉద్యోగినులు, సి.పి.ఓ ఆఫీస్ మహిళా ఉద్యోగినులు,,ఫారెస్ట్ డిపార్ట్ మెంటు, రెవిన్యూ డిపార్ట్మెంట్, జ్యుడీషియల్ డిపార్ట్మెంట్, వస్త్రా దుకాణాల మహిళా ఉద్యోగినులు, అంగన్వాడి, ఆశా వర్కర్స్ ,జువెలర్స్ షాప్, ఉద్యోగినులందరూ హాజరు కావడం జరిగింది.



# డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో మహిళా కాలేజ్ ఉత్తమ ఫలితాలు

## అటానామస్ హెూదాతో కళాశాల గణనియామైన ప్రగతి




జగిత్యాల ప్రతినిధి :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 06 : డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో జగిత్యాల ప్రభుత్వ మహిళా అటానమస్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. జగిత్యాలలోని మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ హెూదా పొందిన తరువాత మొదటిసారి నిర్వహించిన బిఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) జగిత్యాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా. రంగప్రసాద్ సమక్షంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ, “జగిత్యాల జిల్లాలో అటానమస్ హెూదా పొందిన ఏకైక కళాశాలగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల ఏర్పడిన తరువాత మొత్తం 242 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 147 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తంగా కళాశాల ఉత్తీర్ణత శాతం 60.74 శాతంగా ఉందని, బి.ఏ.లో 52.17శాతం , బి.కాం.లో 66.15శాతం బి.ఎస్సి లైఫ్ సెన్సెస్ లో 64.28శాతం హెూహెూబి.ఎస్సి ఫిజికల్ సైన్స్ లోహెూహెూ58.33శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, పరీక్షల ఫలితాలు కళాశాల వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఫలితాలు జగిత్యాల జిల్లాలోని ఇతర శాతవాహన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలు సాధించిన పరీక్షల ఫలితాల కంటే అధికంగా ఉన్నాయని తెలియజేస్తూ,హెూహెూఅటానమస్ హెూదా వల్ల ఫలితాల్లో కళాశాల గణనీయమైన ప్రగతి సాధించిందని, ఇందుకు కళాశాలలో అన్ని సౌకర్యాలు తక్కువ సమయంలోనే సమకూర్చిన శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా పరీక్షలను విజయవంతం చేసిన పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ టీ. ప్రమోద్ కుమార్, డా. వి. వరప్రసాద్, హెూఎన్ సంగీత రాణి సహకరించిన వివిధ సబ్జెక్టుల విభాగాధిపతులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకుగాను జగిత్యాల ప్రభుత్వ మహిళా అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రిన్సిపాల్ తదితరులకు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా. రంగప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె. రామచంద్రం, వైస్ ప్రిన్సిపల్ జి. చంద్రయ్య, ఐ.క్యు.ఏ.సి కో-ఆర్డినేటర్హెూహెూడా. ఎన్. వాసవి, టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు ఎంఏ రహీమ్, ఎస్ మల్లికార్జున్, డా. జమున తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

## మహెూత్సవ కార్యక్రమాలురెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 :రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహంకాళి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఉదయం గురు వందనం. మంటప పూజ. ఆదివాస దేవత ఉద్వాసన. మహన్నవనం ఆదివాసంగా హెూమాలు. అవాహిత దేవత హెూమాలు. ప్రధాన దేవతాముల మంత్ర హెూమాలు. చండీ హెూమం. సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిగాయి సాయంత్రం సమయంలో ప్రదోషకాల పూజ. ధాన్య దివాసము. పుష్ప దివాసము. ఫల దివాసము. షయ్య దివాసము. ప్రతి ఇంటి నుండి కొంత ధాన్యం పుష్పాలు పండ్లు తీసుకొని అమ్మవారి సమర్పణ చేశారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవ సంక్షేమ సంఘం కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరయ్యారు




# సైబరాబాద్ పోలీసులు ప్రైవేట్ సంస్థలతో

## ప్రైవేట్ సెక్యూరిటీ భద్రతా సమన్వయా సమావేశం..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 06,(తెలంగాణ పత్రిక):సైబరాబాద్ పోలీసులు, మాధపూర్ డిసిపి పర్యవేక్షణలో డాక్టర్ వినీత్ జి, ఐపిఎస్, సైబరాబాద్ సిపి ఆఫీస్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో (ఫిబ్రవరి 6, 2025) సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం పబ్బులు, బార్లు మరియు రెస్టారెంట్లు, హెూటళ్ళు, లాడ్జీలు, వినోద సంస్థలు, ఈవెంట్ నిర్వాహకులు మరియు ప్రైవేట్ భద్రతా సంస్థల ప్రతినిధులను భద్రతా సమన్వయాన్ని పెంచడానికి చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉండేలా తీసుకువచ్చారు. సమావేశంలో, డిసిపి డాక్టర్వినీత్ జి, ఐపిఎస్, ప్రజల భద్రతను కొనసాగించడానికి చట్ట అమలుకు సహాయపడటంలో ప్రైవేట్ భద్రతా సంస్థలు మరియు ఈవెంట్ నిర్వాహకుల కీలక విషయాలను చెప్పారు. వృత్తి నైపుణ్యం మరియు చట్టబద్ధమైన కార్యకలాపాల యొక్క ఉన్నత ప్రమాణాలను సమర్థించడానికి ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు (రెగ్యులేషన్) చట్టం (పిఎస్ఎఆర్ఏ), 2005 కు కఠినమైన కట్టుబడి యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. భద్రత మరియు నేరాల నివారణను పెంచడానికి కీలకమైన సమ్మతి చర్యలపై చర్చలు దృష్టి సారించాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటెలిజెన్స్, తెలంగాణ జారీ చేసిన చెల్లుబాటు అయ్యే(పిఎస్ఏఆర్ఏ) లైసెన్స్ చట్టబద్ధమైన కార్యకలాపాలకు తప్పనిసరి అని ప్రైవేట్ భద్రతా సంస్థలకు గుర్తు చేశారు. దుర్వినియోగం లేదా ప్రజల గందరగోళాన్ని నివారించడానికి భద్రతా సిబ్బంది పోలీసులు, సైనిక లేదా పారామిలిటరీ దళాలను పోలి ఉండే యూనిఫాంలు ధరించకుండా చూసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించారు. అదనంగా, అన్ని సెక్యూరిటీ గార్డులు చట్ట అమలు ద్వారా సులభంగా ధృవీకరణ కోసం అన్ని సమయాల్లో అధికారిక ఫోటో గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని చేపేరు.సంస్థల భద్రతను నిర్ధారించడానికి, అన్ని వేదికలు శిక్షణ పొందిన భద్రతా సిబ్బందితో సాధారణ భద్రతా తనిఖీలను నిర్వహించాలని ఆదేశించారు. సంభావ్య బెదిరింపులను నివారించడానికి మరియు వినియోగదారులకు సురక్షితమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి భద్రతా బృందాలు అప్రమత్తంగా ఉండాలి. పబ్బులు మరియు ఇతర రాత్రి జీవిత సంస్థలను సకాలంలో మూసివేయాలి అని చెప్పేరు, వ్యాపారాలు పబ్లిక్ ఆర్డర్ను నిర్వహించడానికి అనుమతించబడిన గంటల్లోనే పనిచేస్తాయని నిర్ధారిస్తుంది. శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని ప్రవేశం మరియు నిష్క్రమణ పాయింట్ల వద్ద మోహరించాలని మరియు జనాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు అవాంఛనీయ సంఘటనలను నిరోధించడానికి సంస్థలను స్థాపనలు సూచించాయి. ఏవైనా నేర సంఘటనలను వెంటనే నివేదించాలని మరియు శీఘ్ర ప్రతిస్పందన మరియు సమర్థవంతమైన నేరాల నివారణను సులభతరం చేయడానికి చట్ట అమలుతో అనుమానితుల గురించి సమాచారాన్ని పంచుకోవాలని ప్రైవేట్ సంస్థలు కూడా సూచించబడ్డాయి. అదనంగా, సంఘవిద్రోహ అంశాలపై కఠినమైన గడియారం నొక్కి చెప్పబడింది, వారి ప్రాంగణంలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను గుర్తించడానికి మరియు నిరోధించడానికి పోలీసులతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగించాలని సంస్థలు సూచించబడ్డాయి. సైబరాబాద్ పోలీసులు అన్ని ప్రైవేట్ భద్రతా సంస్థలు మరియు ఈవెంట్ నిర్వాహకులను ప్రజలకు సురక్షితమైన మరియు మంచి పర్యవేక్షణ వాతావరణాన్ని నిర్ధారించడానికి చట్ట అమలు అధికారులతో కలిసి సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి మాధపూర్ ఎడిసిపి జయరం, మాధపూర్ ఎసిపి సిహెచ్. శ్రీకాంత్, మాధపూర్ జోన్ ఎల్ అండ్ ఓ ఇన్స్పెక్టర్లు మరియు వివిధ ప్రైవేట్ సంస్థలు, ఈవెంట్ మేనేజర్లు మరియు భద్రతా సంస్థల ప్రతినిధులు .

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను

## ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 6): కీలకమైన రెండు వేర్వేరు హత్య కేసులోని నిందుతులు చేసిన నేరం నుండి తప్పించు కోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్ (జిల్లా కోర్టు) బి.కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ కోర్టు) ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు అదనారయణ, భద్రాజీ, హెూంగార్డు యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. బార్య హత్య కేసులో ముదిగొండ మండలం బాకాపురం తండాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ తేజావత్ ఉపేందర్ నాయక్, అతడి తల్లి పద్మకు జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాజగోపాల్ బుధవారం తీర్పు వెల్లడించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో భూమి గొడవలు, పాత కక్షల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురిని హత్యచేసిన కేసులో తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ చిన్నాకు జీవితఖైదు విధిస్తూ ఖమ్మం మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డి.రాంప్రసాదరావు మంగళ వారం తీర్పు చెప్పారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్షంచారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్వక్ సాయి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ముదిగొండ సిఐ మురళీ, కూసుమంచి సిఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ పాల్గొన్నారు.

# ఆర్. శేఖర్ గౌడ్ గొప్ప మనసుకు

# హృదయపూర్వక అభినందనలు!



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో:జాతీయ పక్షి నెమలిని గమనించి, తగిన అధికారులకు సమాచారం అందించి, దానిని రక్షించేందుకు సహకరించిన ఆర్. శేఖర్ గౌడ్, నిజంగా ప్రశంసనీయం. ప్రకృతి పరిరక్షణకు, జీవ వైవిధ్య సంరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి. సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.డి. జాకీర్ హుస్సేన్ లాంటి ప్రతిష్టిత వ్యక్తులు స్పందించి నెమలిని రక్షించడం,దాని సంరక్షణకు చర్యలు తీసుకోవడం ఎంతో ప్రశంసనీయం.జీవ వైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమే. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలి. వన్యప్రాణులను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించి, ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలి. ఇలాంటి ఉదాహరణలు మరింత మందిని ప్రేరేపించాలి. ఆర్. శేఖర్ గౌడ్, చేసిన గొప్ప పని అందరికీ స్ఫూర్తిగా మారాలని ఆకాంక్షిస్తూ, ఆయన సేవాభావానికి మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం! ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బ.సుదర్శన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## హల్దీ వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను 8 ఇసుక డంపులను సీజ్ చేసినవెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ







వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని హల్దీ వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అధికారులు సీజ్ చేశారు. విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారంటూ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన తహసిల్దార్ కృష్ణ, పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేశారు 8 ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తాసిల్దార్ కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, వెల్దుర్తి%ూూ×% రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఐసిటిసి/ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపాలిటీ లో మెగా హెల్త్ క్యాంప్.



కోరుట్ల. తెలంగాణ పత్రిక,ఫిబ్రవరి 6:కోరుట్ల మున్సిపల్ సిబ్బందికి సుమారు 150 మందికి పైగా వివిధ రకాల రక్త పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి, డాక్టర్ వినోద్, డాక్టర్ శృతి లయ, డాక్టర్ శివాని, ఐ సి టి సి కౌన్సిలర్ మల్లికా ర్జున్, ఐ సి టి సి మేనేజర్ సంతోష్, ఫార్మసిస్ట్, ప్రవళిక,ల్యాబ్ టెక్నీషియన్ సాజిద్ అలి, శ్రీధర్,రమ్య,నాగరాజు,శంకర్,రాజేష్, టీ బి సిబ్బంది మరియు ఏ ఎన్,ఎం లు, ఆశలు తదితరులు పాల్గొన్నారు

## ఆగమ్మ మెమోరియల్ స్టేట్మెంట్ 2025 వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక )గురువారం జవహర్ లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో 6వ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్ మీట్ స్పోర్ట్ 2025 వేడుకలు ముఖ్య అతిథి హనుమంత్ రావు (ఎంపీ) తాడూరు శ్రీనివాస్ (ఎంబిసి చైర్మన్), చేతన్ హరీష్ ( హబ్సిగూడ కార్పొరేటర్) గిరి వర్ధన్ (బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), యశ్వంత్, హన్మంతరావు తాడూరి శ్రీనివాస్ చేతన హరీష్ గిరిధర్ గౌడ్ లక్ష్మణ్ శ్రీకాంత్ గౌడ్ వెంకట్రాజ్ ఉపేంద్ర యశ్వంత్ పిస్రీ శంకర్ పి హన్మంతరావు ఆవుల సుధాకర్ దారం వెంకట్ రాజదాసుదర్శన్ రెడ్డి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై జాయింట్ రైడ్.. 20కి.బెల్లం,20లీ.సారాయి, 2కె.జి ల పటిక స్వాధీనం..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 6: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లాలు తండ,శివరాం తండాలలో గుడుంబా స్థావరాలపై పోలీస్,ఎక్సైజ్ శాఖల ఎస్సైలు మురళీధర్ రాజు,ఎస్ రాజేశ్వరి ల ఆధ్వర్యంలో గురువారం జాయింట్ రైడ్‌నిర్వహించారు. గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి, తెలిపిన వివరాల ప్రకారం..ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వి.బి కమలహాసన్ రెడ్డి,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి,కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ లు తమ సిబ్బందితో ఇనుగుర్తి మండలం లాలు తండ,శివరామ్ తండాలలో గుడుంబా స్థావరాలపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దాడులు నిర్వహించారు. 600 లీ.బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. 20 లీ.సారాయి,20 కి.బెల్లం,2 కి. పటిక స్వాధీనం చేసుకొని లాలు తండా కు చెందిన ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనంతరంఎస్సైలు అండ వాసులకు నాటు సారాయి వల్ల కలిగే దుష్ఫలితాల పై అవగాహన కల్పించారు. నల్ల బెల్లం, సారాయి,మారక ద్రవ్యాల వంటి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులు చదువుల్లో రాణించి సమాజానికి ఉపయోగపడాలని సూచించారు.



## ఎన్ డి డి కార్యక్రమం అమలు పై

# మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక): కొత్తగూడెం మండల పరిధిలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సపయబస్తీ, రామవరం,పాత కొత్తగూడెం పి పి యూనిట్ సిబ్బందికి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్ అందరికీ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అమలు చేయడంపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ కొత్తగూడెం మునిసిపల్ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. పట్టణ పరిధిలో గల ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల చదువుతున్న పిల్లలకు, 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగు నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించవలెను, అపరిశుభ్రమైన పరిసరాలు, చేతుల శుభ్రం చేసుకోకపోవడం, మరుగుదొడ్లను వాడిన తర్వాత చేతులు కడుక్కోకపోవడం, కాళ్లకు చెప్పులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయడం, పిల్లలు మట్టిలో ఆడుకోవడం కాళ్లకు చిన్న చిన్న గాయాలు అవడం వలన మట్టి ద్వారా వ్యాపించే వ్యాధులు సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మెంతిస్ కొంకి పురుగు,నులిపురుగు, బద్దె పురుగు, ఎలిక పాము, మొదలగు పరాన్న జీవులు మట్టి ద్వారా శరీరంలోకి ప్రవేశించి మనము తీసుకునే ఆహారంలో ఎక్కువ భాగము పరానజీవులు తీసుకుని మనకు అనారోగ్యాన్ని కలిగిస్తాయి ఎక్కువగా రక్తహీనత రావడం, చురుకుగా లేకపోవడం మగతగా ఉండడం, ఆహారం జీర్ణం కాకపోవడం తరచుగా కడుపులో నొప్పి రావడం మొదలగు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు వీరందరికీ సంవత్సరానికి రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఈ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు స్కూలు టీచర్లు



అందరూ భాగస్వాములు అవ్వాలని అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయాలని తెలియజేశారు నలిపరుగు నివారణ కొరకు వేసే ఆల్బెండజోళ్ళు మాత్రల వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని తల్లిదండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవచ్చు అని తెలియజేశారు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల సిబ్బంది అందరూ కూడా జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగస్వామం అవ్వాలని తెలియజేశారు మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేసి తరువాత జిల్లా కలెక్టర్ సందేశము చదివి వినిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ . డాక్టర్ రాము డాక్టర్ దుర్గ డాక్టర్ రిషిత ,శేషాంజన్ స్వామి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ దయాల్ మండల విద్యాధికారి , రాంప్రసాద్ హెచ్ ఇ ఓ, కరుణేశ్వరి ,శ్రీనివాస్,శారదా అంగన్వాడీ సూపర్ వైజార్స్,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపల్లి గృహకల్ప ఆక్రమణలపై

# రెవిన్యూ అధికారుల కొరడా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక)ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఫ్రీ కాస్టు గోడలను గురువారం కాప్రా మండల రెవెన్యూ అధికారులు సిబ్బంది కూల్చి నేల మట్టం చేశారు. గత గురువారం ఇందిరమ్మ గృహకల్పలో సెప్టిక్ ట్యాంకులను ఆక్రమించి నిర్మించిన కాంపౌండ్ వాల్ గేట్ ను కాప్రా మండల తహసిల్దార్ సుచరిత పర్యవేక్షణలో కూల్చివేసిన విషయం తెలిసిందే. రేపు ఫిబ్రవరి 7వ తేదీ శుక్రవారం చర్లపల్లి గృహకల్ప బిస్లరీ వాటర్ బాటిల్ ప్లాంట్ లోపలికి వెళ్లే దారి గేటు ముందు కడిరాళ్ళను పాతి దారిని మూసివేస్తామన్నారు. అదేవిధంగా సెప్టిక్ ట్యాంకుల దగ్గర సైతం కడి రాళ్ల ను పాతి ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతామని తహసిల్దార్ సుచరిత స్పష్టం చేశారు. కబ్జాదారుల చెరువు నుంచి ఇందిరమ్మ గృహకల్ప స్థలాలను కాపాడిన కాప్రా మండల



తహసిల్దార్ సుచరిత కు సిబ్బందికి. చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సి ఎస్ ఇందిరమ్మ గృహకల్ప కుటుంబాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిన వివక్షకు నిరసనగా మోడీ దిష్టి బొమ్మను దగ్ధం

### యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ఆదేశాల మేరకు...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక ) నేడు గాంధీ భవన్ లో మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం యువజన అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్న మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దొంగ హామీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్. నేడు దేశ యువతను మత్తుకు బానిసలుగా చేస్తూ. నిరుద్యోగులకు టోపీ పెడుతున్నారని మోడీ సర్కార్ పై మండిపడ్డారు, అదేవిధంగా పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టి పక్క రాష్ట్రాలకు నిధులు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపడం బాధాకరమని అన్నారు... తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం చిల్లి గవ్వ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు పదవిలో ఉండి కూడా దండగే అన్నారు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై చూపిన వివక్షకు కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు స్పందించక పోతే హైదరాబాద్ రోడ్లమీద తిరగనీయకుండా ఎక్కడికక్కడ యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర కార్యదర్శులు, హైదరాబాద్, ఖైరతాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు పూర్తి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల లో ఉద్యానాలు

# ఏర్పాటు చేస్తాం: కార్పొరేటర్ బన్నాల

### చిలికానగర్ డివిజన్లోని పలు ఉద్యానాలు సందర్శించిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6( తెలంగాణ పత్రిక ): ఎల్బీ నగర్ జోన్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అన్నపూర్ణ ని కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ తో కలిసి డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ, బాలాజీ ఎన్క్లేవ్,విశాతత్ ఎన్క్లేవ్, అజ్మత్ నగర్ పార్కులను సందర్శించి పార్కుల అభివృద్ధి సుందరీకరణకు కొత్త ప్రతిపాదనను చేయా లని కోరుతూ పలు కాలనీలో బెంచీలు, గజబోలు, కాలనీవాసులు పార్కులో తిరగడానికి వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ము, పిల్లలు ఆట పరికరా లను , వయో వృద్ధులకు పార్కులలో ఇండోర్ ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని ,ప్రతి కాలనీలో పార్కులకు కేటాయించిన స్థలాలలో పార్కుల అభివృద్ధి మెయింటెనెన్స్ తప్పనిసరిగా చేసే విధంగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణని కోరడం జరిగింది. రాఘవేంద్ర నగర్ కాలనీ, బాలాజీ ఎన్క్లేవ్,విశాతత్ ఎన్క్లేవ్, అజ్మత్ నగర్ పార్కులను సందర్శించి పార్కుల అభివృద్ధి సుందరీకరణకు కొత్త ప్రతిపాదనను చేయా లని కోరుతూ పలుడిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ తన వెంబడి ఉన్న ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది నరసింహారావు, నర్సింగ్ రావు కు కార్పొరేటర్ కోరిన విధంగా పార్కులకు నూతన ప్రతిపాదనలు తయారుసాంక్షన్ కి పెట్టాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి శ్యామ్, బాలాజీ ఎంక్లేవ్ సలహాదారులు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, అతిశేశి రాథోడ్, యాకూబ్ రెడ్డి, సభ్యులు ఓంకార్ సింగ్ , కెనడే, నారాయణరావు, శ్రీనివాస చారి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను కలిసి సన్మానించిన అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక)ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ నియోజకవర్గ బిజెపి బలపరచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య కరీంనగర్ లో జరిగిన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళితమోర్చ నాయకులు గంధమల్ల గోపి

## ఆర్థిక సాయం అందజేసిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్



సిరిసిల్ల, ఫిబ్రవరి06,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సాయం అందజేశారు. నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ లలిత దంపతుల పాప బుధవారం ప్రమాదవశాత్తు మరణించగా, బాధిత కుటుంబానికి బుధవారం రాత్రి తక్షణ సహాయం కింద రూ. లక్ష అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం రూ. మరో లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## బొడ్డుపల్లి సత్యనారాయణ దర్శిక్ అన్న ప్రసన్న వేడుకల్లో పాల్గొన్న టీజేఎంయు నాయకులు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని పెద్దమ్మతల్లి దేవాలయం నందు శబరి ఫంక్షన్ హాల్ నందు, బీసీ నాయకులు బొడ్డుపల్లి సత్యనారాయణ. మనవడు దర్శిక్ అన్న ప్రసన్న వేడుకలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించిన,తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, కురుమేల శంకర్, మరియు జిల్లా నాయకులు కొప్పుల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మరియు బీసీ సంఘం నాయకులు భూపతి శీను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు,తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



ఎద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:–ఫిబ్రవరి 6. (తెలంగాణ పత్రిక):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో, అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. యమున అధ్యక్షతన, జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా, మండల టాస్ఫోర్స్ మీటింగ్ లైన్ డిపార్ట్మెంట్ అయిన విద్య ఐకెపి, ఐసిడిఎస్, అధికారులతో ఎంపీడీవో,తాసిల్దార్ ఆధ్వర్యంలో, అవగాహన సదస్సును నిర్వహించి, పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 10వ తారీఖున నులిపురుగుల సంబంధించిన ఆల్బెండజోల్ టాబ్లెట్లను, ప్రతి ఒక్క పిల్లలకు మింగించే విధంగా, అందరూ కలిసి విజయవంతం చేయవలసిందిగా కోరారు. డాక్టర్ బి. యమున మాట్లాడుతూ.. పిల్లలు తరచూ చేతులు శుభ్రంగాకడిగే విధంగా, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యక ర్తలు చూడాలని సూచనలు ఇచ్చారు. పదో తారీఖున తప్పిపోయి న పిల్లలకు మా పాపడే గా, ఈనెల 17వ తారీఖున ఆల్బెండజోల్ టా బ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మండల టాస్ఫోర్స్ సమావేశంలో ఎంపీడీవో ఎర్ర వీరస్వామి, తాసిల్దార్ సంగు శ్వేత , ఎంఈఓ. రామగిరి రవీందర్,అయోధ్యాపురం వైద్యాధికారి డాక్టర్ బి.యమున, తీగలవేణి ఎంఓ.డాక్టర్ ఓర రాంబాబు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐకెపి ఉద్యోగులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# వనపర్తిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### -నిరంతరం ట్రాఫిక్ పోలీసుల కృషి



వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్సై హరిప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర ఏఎస్ఐ నిరంజన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ ను కఠిన తరం చేస్తూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, పొట్టి శ్రీరాములు చౌరస్తాతో పాటు, ఇంద్ర పార్క్ తదితర ప్రధాన రహదారుల వెంట విచ్చలవిడిగా అడ్డు అదుపు లేకుండా యువత త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు ఊరు అవుతున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఈ ట్రాఫిక్ రూల్స్ ను నిబంధనలను మరింత కఠినం చేస్తూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ లో ఎలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రతినిత్యం కృషి చేస్తున్నారు, రోజు రోజుకు విస్తరిస్తున్న జిల్లా కేంద్రంలో అడ్డు అదుపు లేని ట్రాఫిక్ ను నియంత్రించడంలో ట్రాఫిక్ పోలీసులు సఫలీకృతం అయ్యారు, ప్రత్యేకంగా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ వాహనాన్ని కూడా ఏర్పాటు చేసి ట్రాఫిక్ వాహనం పట్టణంలో ప్రధాన రహదారుల వెంట నిత్యం 24 గంటలు పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ లో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నారు, ముఖ్యంగా యువత భవిష్యత్తును తమ ప్రాణాలను గుర్తుపెట్టుకొని తల్లిదండ్రులకు ఇబ్బంది కలగకుండా విచ్చలవిడిగా వేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలలో మరణించడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికైనా తల్లిదండ్రులు గమనించి తమ తమ పిల్లల పిల్లల పట్ల దృష్టి కేంద్రీకరించాలని వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో మైనర్ పిల్లలకు వివాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని పోలీసులు తెలిపారు, ఈ ట్రాఫిక్ పెట్రోలింగ్ లో ట్రాఫిక్ ఎస్సై సురేంద్ర ఏఎస్ఐ నిరంజన్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ డిఎం షేక్ ఇర్ఫాన్ సస్పెండ్



వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):సివిల్ సప్లయ్ కార్పోరేషన్ వనపర్తి జిల్లా మేనేజర్ గా పనిచేసిన షేక్ ఇర్ఫాన్ ను సస్పెండ్ చేస్తూ సివిల్ సప్లయ్ మేనేజింగ్ డైరెక్టర్ డిఎస్ చౌహాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే గతంలో వనపర్తిలో పనిచేస్తున్న సమయంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు మేరకు అతనిని వనపర్తి నుండి మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేయడంతో ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వనపర్తిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వచ్చిన అవినీతి ఆరోపణలపై, అతని అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు సస్పెండ్ చేశారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 06 మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఉదయం విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తికి చెందిన ఆరాధ్య (16) బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతుంది, ఉదయం 6:30 గంటల సమయంలో తరగతి గదిలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఇది గమనించిన తోటి విద్యా ర్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు.వెంటనే స్కూల్‌కు వచ్చిన టీచర్లు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా,అప్పటికే విద్యార్థిని మృతిచెందిందని నిర్ధారించారు.విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# అభివృద్ధికి బాటలు వేసింది మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### -బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఏదుల కాంగ్రెస్ పార్టీ నాయకులు
### -ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



.నపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వములో శేషిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, భారత్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి, సురేష్, రాజు, బుచ్చి రెడ్డి,భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం ఏర్పాటు చేయడంలో ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డి అన్ని అన్నారు. సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల, అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, రాజు రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్, మాజీ సర్పంచ్, సునీల్ కుమార్ మాజీ సర్పంచ్ శేషయ్య మాజీ ఉపసర్పంచ్, జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ చిత్తడి నేలల సంరక్షణ దినోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ప్రపంచ చిత్తడి నేల సంరక్షణ దినోత్సవంను నిర్వహించారుఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిత్తడి నేల సంరక్షణ ద్వారా పర్యావరణ సంరక్షణను మరియు సమతుల్యతను కాపాడవచ్చని బయోడైవర్సిటీని అభివృద్ధి చేయుటలో తోడ్పడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిల్లలకు చిత్రలేఖనము మరియు ఎలక్యుషన్ పోటీలను నిర్వహించి, చిత్రలేఖనములో ప్రథమ బహుమతి పొందిన కీర్తి, ద్వితీయ బహుమతి పొందిన రోజాకు,ఎలాక్యూషన్ లో ప్రథమ బహుమతి పొందిన దివ్య జ్యోతి కి బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, కెమిస్ట్రీ విభాగ అధ్యాపకులు వి.వాని జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కేవీ బిక్షమయ్య, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి,డాక్టర్ శ్రావణ్ కుమార్,ఆది విష్ణు, మనోహర్, శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపకులు తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# నిషేధిత మత్తు పదార్థాల దహనం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుకున్న 12 కోట్లకు పైగా విలువ గల నిషేధిత పదార్థాలను జక్రాన్ పల్లి లో గల సిరి మెడికేర్ దహనం చేసినట్లు డి పి ఈ ఓ నిజామాబాద్ కె. మల్లారెడ్డి తెలిపారు.154 కేసుల్లో పట్టుకున్న ఆల్ఫోజలం, డైజోఫామ్, గంజాయిని దహనం చేసినట్లు ఆయన చెప్పారు.

# 10న,డి వార్మింగ్ డే విజయవంతం చేద్దాం...

### -తహసిల్దార్ రాజు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 6: పిల్లల్లో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీకి ఈ నెల 10న,డి వార్మింగ్ డే పురస్కరించుకొని ప్రత్యేక క్యాంపుల ద్వారా విజయవంతం చేద్దామని స్థానిక తహసిల్దార్ కోని చింతల రాజు పిలుపునిచ్చారు. పీహెచ్సీలో ఈ మేరకు మెడికల్ ఆఫీసర్స్ డా.శారద,డా.రమ్య ల ఆధ్వర్యంలో గురువారం టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ఎంపీడీవో బాలరాజుతో కలిసి హాజరై పలు సూచనలు ఇచ్చారు. మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలు పాఠశాలల్లో పిల్లలకు అందించనున్న దృష్ట్యా ఆయా పాఠశాలలకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు.నులిపురుగుల ఎలా వ్యాప్తిస్తాయి,పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం సంబంధిత మాత్రలు వేసే విధానం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6వట్టిపల్లి మండల కేంద్రంలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన బేగరి దయానంద్ కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద అతనికి వచ్చిన చెక్కుని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోయిన సత్యనారాయణ, అందజేశారు అతనితో పాటుదనేశ్వర్, వార్డ్ మెంబర్ తలారి రాజు, శ్రీకాంత్ లు పాల్గొన్నారు గ్రామంలో ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సత్యనారాయణ చెప్పుకొచ్చారు

# హుజూర్ నగర్ గ్రీన్ వుడ్ పాఠశాలకు సీబీఎస్ఈ అనుమతి





### -స్కూల్ చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరిత

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 06 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ గ్రీన్ వుడ్ పాఠశాలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ ) ద్వారా అనుమతి లభించింది ఇది తమకు చారిత్రాత్మకమైన విషయమని పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరిత లు అన్నారు. గురువారం సీబీఎస్ఈ గుర్తింపు పొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ టు సెకండరీ ఎడ్యుకేషన్ వరకు గ్రీన్ వుడ్ పాఠశాల సీబీఎస్ఈ కింద గుర్తింపు పొందిందన్నారు. పూర్తిస్థాయి సొంతభవనాలతో, అధునాతనమైన లేబరేటరీలు, పూర్తిస్థాయి కంప్యూటర్ వ్యవస్థ, సిబిఎస్ఈ కి అవసరమైన మౌలిక వసతులు, అత్యున్నతమైన బోధన వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన బోధన సిబ్బందితో ఈ గుర్తింపు సాధ్యమైంది అన్నారు. సీబీఎస్ఈ గుర్తింపుతో ఈ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు, అత్యున్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఈ విషయంలో సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,పెద్దలకుధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎన్.సి.ఈ.ఆర్.టి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి అంతర్జాతీయ పాఠశాల నెలకొల్పుతానని చెప్పి విస్మరించిందన్నారు. అన్ని సమస్యలను మండలిలో ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, వెంకటరమణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు ఆన్ లైన్ చేయాలి..ఎడిఎ.

### -డిజిటల్ క్రాఫ్ బుకింగ్ ఆఫీసర్స్ విసిట్.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 6: డిజిటల్ పంటల నమోదు పోర్టల్ వివరాలను వెంట వెంటనే ఆన్ లైన్ చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు(ఎడిఎ)ఎ.శ్రీనివాస రావు సూచించారు.మండలంలోని ఆలేరు క్లస్టర్ ఏరియాలోఎఇఒ మణికంఠ నిర్వహిస్తున్న 2024-25 సం.రబీ డిజిటల్ క్రాఫ్ బుకింగ్ కార్యక్రమాన్ని ఎడిఎ శ్రీనివాసరావు స్థానిక ఎంఎఒ షేక్ యాస్మిన్ తో కలిసి గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ..సంబంధిత డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ కు సహకరించి నమోదు చేయించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కొండపాక, జనవరి 06 (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలో గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన బొల్గం నారాయణగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని, అధైర్యపడవద్దని స్పష్టం చేశారు.

# పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2025 పథకాలు సాధించిన వనపర్తి జిల్లా పోలీసు సిబ్బంది

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామవనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి ఫిబ్రవర-06 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): కరీంనగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన 1).ఏ.యాదగిరి %గూ=ాజ%-2017 తైకాండలో బంగారు పతకం. 2).ఇ.ఈశ్వర్ %గూ=ాజ%- 2253 కరాటేలో వెండి పథకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గురువారం రోజు తన ఛాంబర్ లో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం మరియు సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే



అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు.రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కనపర్చి జిల్లాకు మధ్య పేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో సాయుధ దళాల అదనపు ఎస్పి, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, పాల్గోన్నారు.

# 24 గంటలలో చోరి కేసును చేధించిన ఖమ్మం వన్ టౌన్ పోలీసులు: ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 6): 24 గంటలలో చోరి కేసును చేధించి నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కారెపల్లి మండలం గంగారంతాండకు చెందిన భుక్య మంగిలాల్ అనే రైతు పత్తిని విక్రయించేందుకు ఫిబ్రవరి 3 న ఖమ్మం పత్తి మార్కెట్ కు తీసుకొనివచ్చి పత్తిని విక్రయించగా వచ్చిన 74 వేల రూపాయలను తన సంచిలో పెట్టుకొని ఇంటికి వెళ్లేందుకు రాత్రి సుమారుగా 8:00 గంటల సమయంలో ఖమ్మం పాత బస్ స్టాండ్ కు వచ్చి ఇల్లందు వెళ్లె బస్సు కోసం వేచి వుండగా గుర్తు తెలియని వ్యక్తులు నగదు దొంగిలించినట్లు బాధితుడు ఫిబ్రవరి 4 మంగళవారం రోజున ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టి 24 గంటలలో చేధించి %.ా.=% కాలనీ కి చెందిన అగు అబ్దుల్లా



అనే నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చోరి నిందుతుడిని పట్టుకోవడం కీలకంగా వ్యవహరించిన పి. హరికృష్ణ, బోర్రయ్య కానిస్టేబుళ్లను టౌన్ ఏసీపీ రమణమూర్తి అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ పై భగ్గుమన్న మాల మహానాడు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 6): ఎస్సీ వర్గీకరణ పై జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధంగా అన్యాయంగా ఎస్సీలను వర్గీకరిస్తూ అసెంబ్లీలో తీర్మానించడం పట్ల మాల మహానాడు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్లోని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలను విభజిస్తూ దళితులను విభజించి పాలించే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన శాస్త్రీయంగా లేదని ఆర్టికల్ 21 ప్రకారం కులగనన కేంద్రమే చేయాల్సి ఉందని రాష్ట్రాలకు అధికారం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన అంతా తప్పుల తడికేనని మాలలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని గుంతేటి హెచ్చరించారు రాష్ట్ర కో కన్వీనర్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు కూడా పరిగణలోకి తీసుకోకుండా తప్పుడు కులగననతో ఏకపక్షంగా ఎస్సీలను వర్గీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ వర్గీకరణను తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ పెరిగిన షెడ్యూల్డ్ కులాల జనాభా ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్లు 20 శాతానికి పెంచకుండా ప్రస్తుతం ఉన్న 15% ని అసంబద్ధంగా అజ్ఞానంతో విభజించారని మాలలను అణచివేసే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు రాజ్యాంగం ప్రకారం అందరికీ సామాజిక న్యాయం అందాలని దేశంలో వివిధ కులాల్లో పేదరికం పెరగడానికి విద్య ఉద్యోగాలు పొందక పోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఇప్పటికైనా దళితులలో పేద వర్గాల అభివృద్ధికి శాస్త్రీయ విధానాన్ని ప్రకటించాలని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను లింగాల డిమాండ్ చేశారు భవిష్యత్తులో దళిత ఐక్య ఉద్యమాలు నిర్వహించి పాలకుల కుట్రలు చేదిస్తామని రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు కొట్టే సుధాకర్ దాసరి శ్రీనివాస్ తొగరు భాస్కర్ చింతమల్ల గురుమూర్తి రెంటాల ప్రసాద్ జమ్మి వీరబాబు పేరం మల్లయ్య తలారి రాధాకృష్ణ కరాటే వేణు గొట్ట ముక్కుల శ్రీనివాస్ మేనయ్య రమేష్ చింతల వెంకటేశ్వర్లు ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కుకునూరుపల్లి నూతన ఎంపీడీఓను కలిసిన అనుముల సంపత్ రెడ్డి

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 06,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండలం నూతన ఎంపీడీవో రాంప్రసాద్ ను గురువారం కుకునూరుపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి చిన్నకిష్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యల మీద ఎంపీడీవోతో చర్చించడం జరిగిందని ప్రధానంగా స్ట్రీట్ లైట్స్ నిర్వహణ, పారిశుద్ధ్య కార్యకలాపాలు, మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటి సరఫరా వంటి గ్రామ సమస్యలపై చర్చించడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఎంపీడీఓ పలు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, చిన్న కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంతోష్



చారి, జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజా గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీఓను సన్మానించిన స్థానిక నాయకులు...

**-సీనియర్ నాయకులు బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్న నాయకులు**

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 06,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీవో రాంప్రసాద్ ను గురువారం కుకునూరుపల్లి మండలానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో రాంప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయుకులు భగవంతం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు పరిష్కారం చూపాలని, అధికారి విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసినప్పుడే ప్రజలు అధికారి తన సర్వీసులో ఏ మండలంలో పనిచేసిన గుర్తుంచుకుంటారని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. నాటి ప్రభుత్వం తీసుకున్న మండలాల ఏర్పాటులో భాగంగా ఏర్పాటైన మండలాల ద్వారా



ప్రజలకు పాలన మరింత చేరువ అయ్యే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ భగవాన్, చిన్న కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, యూత్ నాయకులు సంతోష్ చారి, మాజీ సర్పంచ్ రాజాగౌడ్, బీజేపీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు జవహర్ నవోదయ విద్యాలయ 9వ, 11వ తరగతి ప్రవేశ పరీక్ష

**-సిద్ధిపేట జిల్లాలో ఉన్న పది కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు**

**- డాక్టర్ అనురాధ, పోలీస్ కమిషనర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక): ఈ నెల 8 న జవహర్ నవోదయ విద్యాలయ 9వ, 11వ తరగతి ప్రవేశ పరీక్షను సిద్ధిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పది పరీక్ష కేంద్రాల వద్ద సిఆర్పిసి 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ డాక్టర్ అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 08-02-2024 న ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష జరుగు సమయములో పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పరీక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి అనురాధ మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎటువంటి




మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.గజ్వేల్ నియోజకవర్గంలో పరీక్షా కేంద్రాలు..1. గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.2. జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రజ్ఞాపూర్.3. సాయి జిడిఆర్ హైస్కూల్ గజ్వేల్. 4. సెంట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్.5. సెంట్ పీటర్స్ హై స్కూల్ తూప్రాన్ రోడ్ గజ్వేల్.6. జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్.7. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.8. జడ్పీహెచ్ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్.9. తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్ల్స్ ముట్రాజ్ పల్లి, కేజీటుపీజీ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్. 10. సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్. పై కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు జరుగుతాయని డాక్టర్ అనురాధ పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని తన నివాసంలో గురువారం తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన శశాంక్ తండ్రి సంతోష్ గౌడ్ కు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్వోసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండ్ తో పాటు ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వధువు వివాహానికి పుస్తె, మట్టెలు, పెళ్లిచీర అందజేత

వర్గల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తె, మట్టెలు, పెళ్లి చీరె పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు గౌడ సంఘం రాష్ట్ర ఎక్స్ క్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్. గురువారం వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన నిరుపేద వధువు రేణుకకు పుస్తె మట్టెలు, పెండ్లి చీరె అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వేలూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మహంకాళి ఆగమ్మ తన కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతుందనే విషయం తనదృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయం చేయాలని మహంకాళి ఆగమ్మ కూతురు రేణుక వివాహానికి పుస్తె, మట్టెలు, పెళ్లి చీరె అందజేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆస్తులు,



డబ్బులు సంపాదించినా కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం వల్ల ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మన శక్తి మేరకు మానవత్వంతో సహాయం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, కనకరాజు, లింగరాజు, దండు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మెయిన్ లైన్ జామ్..! డ్రైనేజీ వాటర్ రివర్స్..!

**- నాలుగు రోజులుగా సమస్యను పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- డ్రైనేజీ సిబ్బంది మా వద్ద లేదంటున్న మున్సిపల్ అధికారులు**

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 155 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన నుండి ఏదో ఒక వార్డులో డ్రైనేజీ సమస్య కంటిన్యూ అవుటూనే ఉంది. అందులో భాగంగా 14వ వార్డులోని ఎయిర్టెల్ గల్లీలో నాలుగు రోజుల నుండి మెయిన్ లైన్ జామై డ్రైనేజీ వాటర్ రివర్స్ రావడం జరుగుతుంది. ఈ సమస్యను సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యంగా మారింది. మున్సిపల్ అధికారులకు సమస్యపై ఫిర్యాదు చేయగా డ్రైనేజ్ కి సంబంధించిన (యంత్రాంగం) సిబ్బంది



మా వద్ద లేదని నాలుగు రోజుల నుండి కాలయాపన చేస్తున్నారని సమస్యతో శతమాతమవుతున్న ప్రజలు విసుగు చెందుతున్నారు. 14 వ వార్డు గల్లీ వాసులు మురికి నీరుతో చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ ఎడ్ సెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ ఫిబ్రవరి 06ఈ సంవత్సరం ప్రవేశ పరీక్షలకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. తెలంగాణ ఎడ్?సెట్ షెడ్యూల్ విడుదల చేసింది.జూన్ 1న పరీక్ష నిర్వహించనున్నారు. అందుకోసం వచ్చే నెల మార్చి 10న నోటిఫికేషన్ ఇవ్వనుంది. మార్చి 12 నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు.జూన్ 1న ఎగ్జామ్ ఉండనుంది.బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహిస్తారు.ఈ పరీక్ష రెండు సెషన్లలో జరుగనుంది. మొదటి సెషన్ ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,రెండవ సెషన్ మధ్యాహ్నం2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనుంది.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు పాలసీలు ప్రతి ఖాతాదారునికి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):
కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పాలసీలను ప్రతి ఖాతాదారునికి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కానీ ప్రయోజనాలు చాలా గొప్పగా ఉన్నాయని తెలిపారు. జీవన్ జ్యోతి భీమా కొరకు సంవత్సరానికి రూ. 430 సురక్ష యోజనకు కేవలం 20 రూపాయలు కట్టాల్సి ఉంటుందన్నారు. వినియోగదారుడు మరణిస్తే భీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజన పొందుతారని తెలిపారు. ఇంతటి మహత్తరమైన భిమాల పై ప్రజలకు అవగాహన లేదని అందువల్ల వినియోగదారులు బ్యాంకుకు వచ్చినప్పుడు లేదా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భీమా పాలసీలు చేయించాలని సూచించారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు తప్పకుండా భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుకు ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే మహిళలకు ప్రతి ఒక్కరికి కేంద్ర బీమా పథకాలు వర్తింపచేయాలని డి ఆర్ డి ఓ కు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, రైతులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో ప్రతి వర్గానికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు ఇస్తుందని, స్వయం ఉపాధి కొరకు ముందుకు వచ్చే వారందరికీ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన కింద రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సబ్సిడీ పథకాల పై అవగాహన ఉండదని, బ్యాంకు కు వచ్చే వారికి వివిధ రకాలైన సబ్సిడీ రుణాల పై అవగాహన కల్పించి రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు . పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి వెరిఫికేషన్ పూర్తయి, బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 927 దరఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయి, ఇంకా పెండింగ్ లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్దిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ (ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇటుక కు డిమాండ్ ఉందని, దీనికి సంబంధించి జిల్లాలో కొరత ఏర్పడిందని ఎవరైనా ఇటుక తయారి యూనిట్లు పెట్టేవారు ఉంటే పీఎం ఈజీపీ కింద వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డీఆర్డీవో పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, ఏఎల్డిఎం సాయి, ఇండస్ట్రీస్ జీఎం, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు,పెళ్లిరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 06ఆలేరు పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జినుకల నవీన్ ముదిరాజ్ 3వ పెళ్లిరోజు సందర్భంగా మరియు వారి పుత్రుడు అర్జున్ షార్జా గారి పుట్టినరోజు ను పురస్కరించుకొని స్థానిక సాయిబాబా మందిరంలో గురువారం నాడు అన్నప్రసాద వితరణ,పండ్లు పంపిణీ చేయడం జరిగింది.వారి కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు,భోజనాన్ని స్వీకరించిన ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుటుంబ సభ్యులు భార్య భవ్య ముదిరాజ్,నవీన్ తండ్రి కృష్ణ ముదిరాజ్,మామ పొన్నం బాలయ్య ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన సదస్సు

10 వ తేదీన జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా గోపాల్ పేట్ మండల ప్రజాపరిషత్ అధికారి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో %వీజూా% శ్రీనివాస్ గౌడ్, మండలం లోని స్కూల్ టీచర్లకు మరియు హెడ్ మాస్టర్స్ కు గ్రామపంచాయతీ సెక్రటరీలకు అల్ బెండ్ జోల్ మాత్రల గురించి మండల వైద్యాధికారిని కృష్ణ కుమారి గారు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్దగౌడ్ గారు అవగాహన కల్పించడం జరిగినది

# సభ్యత్వ నమోదు తెలంగాణ ముందంజ

## -జగిత్యాల జిల్లాను సైతం ముందు వరుసలో నిలబెట్టాలి
## -మహిళా కాంగ్రెస్ కరీంనగర్, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ

జగిత్యాల ప్రతినిధి :మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, అదే స్ఫూర్తితో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని కరీంనగర్, జగిత్యాల జిల్లాల మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ సుగుణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ జగిత్యాల విభాగం సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుల ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించగా, కరీంనగర్, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గత సెప్టెంబర్ 15 నుండి మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వరకు సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభమై కొనసాగుతుందని తెలిపారు. మహిళ కాంగ్రెస్ లో జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు.అనంతరం ఇంచార్జి సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15 న మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, జగిత్యాల జిల్లాను సైతం రాష్ట్రంలో ముందు నిలిపేలా ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు.ఇప్పటివరకు సభ్యత్వం నమోదు చేయని మహిళా కాంగ్రెస్ సభ్యులు సభ్యత్వ నమోదు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో అవకాశం వస్తే ప్రతి మహిళా పోరాడాలని, విజయం సాధించాలని సూచించారు.మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డికి సహకరిస్తు, సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సుగుణ కోరారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత ,నాయకురాళ్లు నాగలక్ష్మి , సోగ్రాభి , బింగి సుమ , మమత , విజయలక్ష్మి , కరుణశ్రీ , మంజుల , మ్యాదరి లక్ష్మి , లత , పద్మ , జయశ్రీ , రూప , హరిత, రూబిన తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణంలో సీసీ బెడ్ నిర్మాణం..

## -మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక):
శ్రీరంగపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ శ్రీ శ్రీ ఆదిబసవేశ్వర స్వామి గుడి నందు చుట్టూ భక్తులు శివ స్వాములు ప్రదక్షిణలు చేయడానికి ఇబ్బందిగా ఉంది అన్ని శ్రీ ఆదిబసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి తెలుపగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి తక్షణమే శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజుని అదేషించగా శ్రీహరిరాజు ఆధ్వర్యంలో సిమెంట్, డస్ట్ కంకరను వెంటనే అది బసవసన్న స్వామి గుడి దగ్గరికి తరలించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి శివ స్వాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సహకరించిన శ్రీహరిరాజు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరిరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు బి గోవిందు శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చర్యలు ఎప్పుడో.. మురుగు తొలగేదెప్పుడో..?





## - ఒక వైపు మున్సిపల్ స్వచ్ఛత అంటూ ప్రచారం.!
## - మురుగు నీరు మాత్రం తొలగించటం లేదు.

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఎస్సీకాలనీ (మాలకుంట)లో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల, బాలుర సమీకృత వసతి గృహం ముందు ఉన్న మురికి కాలువ చెత్త చేదారంతో నిండుకుంది. కొంత మేరకు మురుగు కాల్వ ఉన్నది, మరికొంత దూరం మాత్రం మట్టి కాలువ ఉన్నందున మురుగు నీరు పారక ప్లాస్టిక్ గ్లాస్ లతో, దోమలతో మురుగునీరు నింపుకుంది.దీంతో దోమలు ప్రభలుతుండటంతో చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లోని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు.. వ్యాదులభారిన పడుతారు. రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు.దానికి తోడుగా దోమలతో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున.. వెంటనే మున్సిపల్ కమిషనర్, అధికారులు స్పందించి నూతనంగా మురుగు కాలువను నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# సాగర సంగం నూతన అధ్యక్షులుగా సూరం ప్రభాకర్ సాగర్



వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం నూతన సాగర సంగం (ఉప్పరి) అధ్యక్షులుగా సూరం ప్రభాకర్ ను ఒకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ సాగర సంగం అధ్యక్షులు రాధాకృష్ణ తెలిపారు సాగర సంగం ఉపాధ్యక్షులుగా కె విష్ణు సాగర్ ఈ సందర్భంగా నూతన సాగర సంగం అధ్యక్షులు సూరం ప్రభాకర్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులు సహకార సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సంఘానికి అందుబాటులో ఉండే సేవలు అందిస్తామని అన్నారు సంఘం సభ్యులు అందరూ సహకరిస్తే సంఘానికి అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ సాగర్. ఆవుల రాజు. సూరం శ్రీనివాసులు. షోరూం గోపాల్. లోకేష్. కడుకుంట్ల రవి. సూరం గోవర్ధన్, కడుకుంట్ల శేఖర్, గడ్డపార సత్యనారాయణ, మాడల్ ప్రవీణ్ సాగర, బంజర బాలరాజ్, కాసాని శివసాగర్. మోత్కుల విష్ణుసాగర్, సూరం జానకి రాముడు. బంజర రవి, రాకేష్, ఎమ్మెస్ బాబు, సాయి కిరణ్, సాగర మన్యంకొండ, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాను దర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేటతెలంగాణపత్రికఫిబ్రవరి6అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా ధ్యాన మందిర కమిటీ వారి ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్,మాజీ లిఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లి 30వ వార్షికోత్సవ మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా మెచ్చా శ్రీ సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే మాజీ ఎమ్మెల్యే మెచ్చా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున రావు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను,యువ నాయకులు పిట్టల లాలు,పానుగంటి గణేష్,తదితరులు ఉన్నారు.

## లేబర్ వెల్ఫేర్ బోర్డు నిధులను కాపాడుకుందాం...



-సిఐటియు భవననిర్మాణ సంఘం పిలుపు.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షల పేరిట వైద్య బృందం గ్రామాలకు వచ్చి లేబర్ కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఆరోగ్య పరీక్షల పేరిట రక్తం తీసుకుంటూ తూతూ మంత్రంగా రిపోర్ట్ ను తయారు చేసి లేబర్ సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కాజేయడానికి పెద్ద ఎత్తున రాష్ట్ర లేబర్ కమిషనర్ డిపార్ట్మెంట్ కుట్రలు చేస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్క భవననిర్మాణ కార్మికుడు గ్రామాలకు వైద్య బృందం వస్తే వాపస్ పంపియాలని జిల్లా భవన నిర్మాణరంగం సంఘం సిఐటియు పిలుపునివ్వడం జరుగుతుంది, అలాగే భవన నిర్మాణ కార్మికులు ఎవరు వైద్య పరీక్షలు చేసుకోవద్దని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సిఐటియు భవననిర్మాణరంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు భవన నిర్మాణ కార్మికులు, బొజ్జ శీను, గుంటి రాజు, ఎడపల్లి శీను, బొడ్డు దుర్గేశం, బొడ్డు బాబు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టిసి డిపో మేనేజర్ ను సన్మానించిన ఎండి సజ్జనార్



ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత కొత్త బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో మహిళా ప్రయాణికురాలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన డిపో మేనేజర్ ప్రయాణికురాలికి సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించారు. ఆమె సేవలను గుర్తించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బస్ భవన్లో సునీతను సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ను పలువురు అభినందించారు.

## అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 యాసంగి సీజన్ లో వచ్చే వరి ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలి.అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహానగురువారం మధ్యాహ్నం యాసంగి పంటల దిగుబడి అంచనా, కొనుగోలు, సి.యం.ఆర్ ధాన్యం పై అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు.యాసంగీ సీజన్ లో సైతం వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజావుగా పూర్తి చేయవచ్చున్నారు. ఖరీఫ్ సీజన్ లో మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన టార్పలిన్ లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితంగా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.హార్వెస్టర్లను ముందుగానే పిలిపించి ఒక సమావేశం నిర్వహించాలని, వరి కోతలు చేసేటప్పుడు 18-20 ఆర్.పి యం తో కోతలు చేయాలని, తద్వారా తాలు, చెత్త లేకుండా నాణ్యమైన గింజలు పొందవచ్చున్నారు. డీజిల్ మిగిలించుకోడానికి తక్కువ ఆర్.పి యం.తో యంత్రాలు నడిపి రైతులకు తాలు, చెత్తతో ఇబ్బంది పడే విధంగా చేస్తుంటారన్నారు. అదేవిధంగా అధికారులు తరుచుగా మిల్లులను తనిఖీ చేయాలని, ఖరీఫ్ లో ఇచ్చిన ధాన్యం నిల్వలు తక్కువ ఉంటే మాత్రం మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, అలా జరగని పక్షంలో అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్ లో 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని, దాదాపు 3.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడానికి అవకాశం ఉందన్నారు.

# గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదవాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-చీర్లవంచలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

-తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 06 గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదివేలా చూడాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ పరిధి తెనుగువారిపల్లె లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, గ్రామంలోని రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, మధ్యాహ్నం భోజనం సిద్ధం చేస్తుండగా పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.వాటర్ ప్యూరిఫైర్, ఫ్యాన్లు మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలకు మంచి భవనం ఉందని, కానీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని పిల్లలందరూ ఇదే పాఠశాలలో చదివేలా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన, సాంకేతికతతో కూడిన బోధనపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యార్థులు చదువులో రాణించేలా క్రమశిక్షణతో కూడిన భోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కార్తిలాల్తదితరులు పాల్గొన్నారు.75శాతం ప్రసవాలు ప్రభుత్వఆసుపత్రుల్లోనే జరగాలిప్రభుత్వ వైద్యశాలల్లోనే 75 శాతం ప్రసవాలయ్యేలా చూడాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు తంగళ్ళపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ.హెచ్.సీ) కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ఆవరణలో గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడంతో వాటిని తొలగించాలని ఎం.పీ.ఓ.ను ఆదేశించారు. పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. సీసీ కెమెరాలకు మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.అనంతరం పీ.హెచ్.సీ లోని ఓ.పి. ఇతర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ ఆయా గదులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని 75 శాతానికి పైగా ప్రసవాలు ఇక్కడే జరిగేలా చూడాలని ఆదేశించారు.ఏ.ఎన్.ఎం. ఆశా కార్యకర్తలతో నిత్యం సమావేశం ఏర్పాటు చేస్తూ ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ చంద్రికారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీకీ బిజెపి సిద్దంగా ఉంది

-జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): రాబోయే స్థానిక ఎన్నికలపై చర్చించడానికి ఈరోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని జిల్లావ్యాప్తంగా సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేయడానికి అభ్యర్థులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జిల్లా స్థాయి, అసెంబ్లీ స్థాయిలో ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీలు మరియు మండల ఇంచార్జులను నియమించి మొదటగా పోలింగ్ బూత్ స్థాయిలో సమావేశాలు, శక్తి కేంద్రం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి పోటీచేసే ఆశావావుల అభ్యర్థనలను



తీసుకోవాలని పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ తరపున అండగా ఉంటామని భరోసానివ్వాలని నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం నుంచి పదిమంది సభ్యులతోపాటు మండల ,జిల్లా కమిటీలు, మోర్చాల కమిటీలు సెల్ కన్వీనర్ పూర్తిస్థాయిలో పాల్గొనేలా జిల్లాస్థాయిలో స్థానిక ఎన్నికలపై సమరభేరి సభను నిర్వహిస్తామని ఆ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి లేదా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గార్లచే స్థానిక ఎన్నికలకు సమరశంఖం పూరించనున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం నియమితులైన డి.నారాయణను ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర సమన్వయకర్త చిత్తారి ప్రభాకర్ మహిళా మోర్చా రాష్ట్ర సహా కోశాధికారి జ్యోతి రమణ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి ఏ.సీతారాములు జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల బాలికల భద్రతకు భరోసా పెద్దపీట జిల్లా కలెక్టర్

- ఆదర్శ్ సురభి ఐఏఎస్

- మహిళలు పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి వేధింపుల నుండి బయటపడండి

- భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ

- రావుల గిరిధర్ ఐపీఎస్

వనపర్తి పిబ్రవరి-06 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది:06-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా హాజరైన జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంజిత్ గంగ్వార్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని తేది 06.02.2024, నాడు ప్రారంభించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన



వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ గారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా పోక్సో మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలలో తరుచూ అవగాహన (ప్రెవేన్షన్ అఫ్ చిల్డ్ సెక్సువల్ అబ్యూస్) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న



భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 6 మంది బాధిత మహిళలకు 87,500/- రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్లు భరోసా బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, సంజిత్ గగ్వార్, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, సుధారాణి, వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రాంబాబు, భరోసా సిబ్బంది, భరోసా బాధితులు, షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ అయ్యప్ప స్వామి 27వ వార్షికోత్సవం

-భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

అయ్యప్ప సేవా సమితి పెద్దలు సుధాకర్ గౌడ్ గురు స్వామి....

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 6) పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయం 27 వార్షికోత్సవ ఉత్సవాలను శ్రీ అయ్యప్ప సేవా సమితి పెద్దలు సుధాకర్ గౌడ్ గురుస్వామి. గోనె శంకర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉ 5.00 గం.లకు సుప్రభాత



సేవ , ధ్వజారోహణం, ఆలయ ప్రాంగణంలో సామూహిక మహిళలచే కళాశాల ఊరేగింపు అనంతరం అట్టి కలశాల నీటితో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు,వాస్తుపూజ, పుణ్యహవాచనం ,గణపతిహోమం ,పుష్పార్చన.12.15 ని:లకు మహా హారతి తదుపరి మహా ప్రసాద వినియోగం ఇట్టి దైవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులు కావాలన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగు నీటి అవసరాలు తీర్చండి

నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి జూరాలకు నీటి విడుదల చేయండి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ కు మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు విజ్ఞప్తి.మంత్రుల వెంట ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఉన్నారు.నీటి ఇబ్బందులను వివరించిన మంత్రుల బృందం.నీటి విడుదలకు సానుకూలంగా స్పందించిన డీకే.నారాయణపూర్అవసరాలు తీర్చండి..

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ ప్రియ నగర్ ప్రాంతంలోని కస్తూర్బా కాలనీలో ఒక ఇంటిలో జరుగుతున్న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ ఆదేశాలతో నిజామాబాద్ సి.సి.ఎస్ (ఏసిపి) ఇంచార్జ్ టాస్క్ ఫోర్స్ (ఏసిపి) టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. పేకాట స్థావరం నిర్వాహకుడు తోట సత్యనారాయణ అలియాస్ సత్యంతో పాటు ఏడుగురు పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు రూ.30500 స్వాధీనం చేసుకున్నారు. వారిని రూరల్ పోలీసులకు అప్పగించారు. పేకాటనిర్వాహకుడు సత్యంపై నిజామాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ లలో పేకాట కేసులు ఉన్నట్లు తెలిసింది.

# శ్రీ భూ నీళా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యే పూజలు



నర్సంపేట ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక) నేడు శుక్రవారం రోజున ఉదయం 8 గంటల నుండి శంకుస్థాపన పూజా కార్యక్రమం ప్రారంభం కాగలదు 11 26 నిమిషాలకు కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్ట కార్యక్రమం జరుగును కావున భక్తులందరూ విచ్చేసి శంకుస్థాపన ముహూర్తం లో పసుపు కుంకుమ నవధాన్యాలు ముత్యం పగడం బంగారం సమర్పించి వెంకటేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అర్చక బృందం కోరుచున్నారు.తదుపరి అన్నదాన కార్యక్రమం ఉంటుంది

# మాతృవియోగం పొందిన తమ స్నేహితుడికి బాల్యమిత్రుల చేయూత



నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) గీసుకొండ హైస్కూల్, %యూజ% 1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, దురదృష్టవశాత్తు మాతృ వియోగం పొందిన తమ బాల్య స్నేహితుడు పాకాల శ్రీధర్ ను పరామర్శించి, రూ15,500/- ల నగదు సాయం అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు శ్రీధర్ తల్లి పెద్ద కర్మ సందర్భంగా వారందరూ స్వయంగా వెల్లి తమ స్నేహితుడి కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచారు.ఈకార్యక్రమంలో ముల్క సత్యనారాయణ, బోడకుట్ల ప్రభాకర్, మార్గం రాజు, కాందారి శంకర్ రావు, తొగిటి లింగరాజు, తాటికొండ సురేష్, వంగ శ్రీనివాస్ సింగారపు రాజు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో చింతగూడ గ్రామ వాసి




జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి ఈనెల 27వ తేదీన మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగనున్న ఎన్నికలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ పోటీ చేస్తున్నారు. ఈమేరకు గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి గారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో అక్షయ్ కుమార్ వెంట తన మద్దతుదారులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, జాడి భూమేష్ నేత, కల్వల సాయితేజ పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన రంజిత్ రెడ్డి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదు ఫిబ్రవరి 6: టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసం రంజిత్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరంఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.తాను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేశానని త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరినట్లు తెలిపారు.

# ఎన్నికైన వడ్డేపల్లి నరసింహ రాములు ను శాలువతో సత్కరించిన బిజెపి నియోజకవర్గ నాయకులు

నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీనర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన వడ్డేపల్లి నరసింహరాములు ని పూలమాల వేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి పార్టీ కి మరిన్ని సేవలు అందించాలని కోరిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఇట్టి కార్యక్రమం లో.పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ప్రకటించిన కులగణన రిపోర్ట్ ను కాల్చి బూడిద చేయాలి

**- ధర్మ సమాజ్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు సంగాల శివకృష్ణ**




నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వం ప్రకటించిన కులగలను రిపోర్టును కాల్చి బూడిద చేయాలని ధర్మసమాజ్ పార్టీ నర్సంపేట మండలం అధ్యక్షులు సంగాల శివకృష్ణ డిమాండ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు అగ్రకులాల జనాభా అత్యంత తక్కువగా ఉన్నది అలాంటిది రిపోర్ట్ లో 16% చూపించారు ప్రత్యేకంగా 60 శాతం పైగా ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపించారు 20% పైగా ఉండాల్సిన ఎస్సీ జనాభాను 10 శాతం పైగా ఉండాల్సిన ఎస్టి జనాభాను తక్కువగా చూపించి బీసీ ఎస్సీ ఎస్టీ మెజారిటీ ప్రజలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో తీరని అన్యాయం చేయడానికి ఒక కుట్రపూరితమైన రిపోర్టును ప్రభుత్వం ప్రకటించిందని విమర్శించారు ఈ రిపోర్ట్ వల్ల బీసీలు తీరని అన్యాయనికీ జరుగుతుందని అన్నారు ప్రభుత్వం ప్రకటించిన కులగణన రిపోర్టు ఒక బూటకం అందువల్ల ఈ సర్వే రిపోర్ట్ ని రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి నూతన సర్వే ప్రారంభించాలని ధర్మ సమాజ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు

# ప్రభుత్వ విద్యను అందరూ వినియోగించుకోవాలి




మద్దూరు, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక): మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాకి చంద్రబాను, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు, మాలు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలల ఔన్నత్యాన్ని వాటి గొప్పతనం గురించి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు మెరుగుగా ఉంటారని అన్ని రంగాల్లో బాగుగా రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకొని వారి యొక్క జీవితాలను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా విద్యార్థులు కృషి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను కాపాడుకునేటటువంటి బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిరీష, సంపత్, చంద్రారెడ్డి, రవి, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, కవిత తదితరులు పాల్గొన్నారు.


# రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-06రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన అర్సపల్లి గేట్ వద్ద చోటుచేసుకుంది. నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం. నిజామాబాద్-జానకంపేట రైల్వే స్టేషన్ మధ్య అర్సపల్లి వద్ద ఓ వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు కేసు నమోదు చేసుకుని మృతి దేహాన్ని జి జి హెచ్ మార్చురికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు నిజామాబాద్ రైల్వే పోలీస్ 8712658591 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వం వెంటనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- భూక్య పాండు నాయక్**



మఠంపల్లి,ఫిబ్రవరి 6( తెలంగాణ పత్రిక )పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఈ ప్రభుత్వం కూడా పట్టాలు ఇస్తామని కాలయాపన చేస్తుందని ఇప్పటికైనా ప్రజల ప్రభుత్వం గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములు సుమారు 40 సంవత్సరాల నుండి పంటలు పండించుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఫారెస్ట్ అధికారుల దాడుల్ని ఆపి పేద గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు సూర్యాపేట జిల్లాలో కృష్ణా పట్టె ప్రాంతాల్లో పాలకీడు మండలం మఠంపల్లి మండలం మెళ్లచెరువు మండలం చింతలపాలెం మండలలో ఎక్కువ గిరిజనులు పోడు భూములను సాగు చేసుకుని ప్రభుత్వం పట్టాలు ఎప్పుడు ఇస్తున్నదని ఎదురుచూస్తున్నారని గిరిజనుల ఆశా నిరాశ చేయకుండా ప్రభుత్వం స్పందించి తక్షణమే పోడు భూములను పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లా చెస్ అసోసియేషన్ ఉప అధ్యక్షుడిగా డింగిరి శ్రీకాంత్ చారి



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక)పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి మందమర్రి పా లచెట్టు ఆలయ అర్చకులు, డింగిరి కృష్ణకాంత్ ఆచార్య ని, మాంచెరియల్ జిల్లా చెస్ అసోసియేషన్,ఉపాధ్యక్షులు గా తెలంగాణ రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఎం డి, సిరాజ్ ఉర్ రహమాన్ నియమించినందులకు డింగిరి,శ్రీకాంత్ చారి కి శుభాకాంక్షలు.వీరిని నియమించిన రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం డి సిరాజ్ ఉర్ రహమాన్ కి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ మంచిర్యాల చదరంగం అసోషియేషన్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఈగ కనకయ్య కి ధన్యవాదాలు

# వర్ధవెల్లి దత్తత్రేయ స్వామిని దర్శించుకున్న సుడిగాలి సుధీర్. ఆటో రాంప్రసాద్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలోని శ్రీ దత్తత్రేయ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు దర్శనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.వారు మాట్లాడుతు దాత్తత్రేయ స్వామి దర్శనం అయిన తరువాత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్తాము అన్నారు,

# స్పెషల్ సాంగ్ చేయబోతున్న శ్రియ..!



టాలీవుడ్‌లో శ్రియ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు ఈ బ్యూటీ యంగ్ హీరోల నుంచి సీనియర్ హీరోల వరకూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తెలుగు తమిళ్ భాషల్లో అనేక హిట్లు ఇచ్చిన శ్రియఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించింది. ఆమెస రసన నటించడానికి స్టార్‌హీరోలు కూడా ఎదురు చూసేవారు ఇప్పుడు నాలుగు దశాబ్దాల వయస్సులో కూడా శ్రియ తన అందంతో కుర్రాళ్లను ఆకట్టుకుంటుంది. హిట్లు ఫ్యాన్ ఫాలో యింగ్ ఇప్పటికీ ఆమెకు ఉంది కానీ ఇప్పుడు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ఇటీవల "ఆర్ ఆర్ ఆర్" సినిమాలో చిన్న రోల్‌లో కనిపించి సినిమాల్లో క్రమంగా తగ్గింది.ప్రస్తుతం శ్రియ ఎక్కువగా తన కుటుంబంతో సమయాన్ని గడుపుతోంది భర్త, కూతురు తో కలిసి శ్రియ విదేశాల్లో సమయం గడుపుతోంది.సామాజిక మాధ్యమా ల్లో యాక్టివ్‌గా ఉంటూ రెగ్యులర్‌గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ పోస్ట్‌లు హాట్ హాట్ ఫొటోలు, వీడియోలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెడుతున్నాయి. ఇక శ్రియ ఫ్యాన్స్ కోసంమరో మంచిసర్‌ప్రైజ్ ఇప్పుడు శ్రియ మరోసారి స్పెషల్ సాంగ్‌లో కనిపించనుంది. ఈ సాంగ్ ఓ స్టార్ హీరో సినిమాలో ఉంటు ందని సమాచారం ఆ హీరో ఎవరంటే తమిళ్ టాప్ హీరో సూర్య సూర్య ప్రస్తుతం "రెట్రో" అనే సినిమాలో నటిస్తున్నారు ఈ చిత్రం యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాలో శ్రియ స్పెషల్ సాంగ్‌లో నటిస్తుం దని తెలుస్తోంది . ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14న ఈ సాంగ్ విడుదల కానుంది త్వరలోనే ఈ విషయంపై క్లారిటీ రానుంది సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో మే నెలలో విడుదల కానుంది.

# విద్యార్థినిపై గురువుల పైశాచికం...

## గర్భిణీ అవ్వడంతో వెలుగులోకి నిజం..!



**(తెలంగాణ పత్రిక బ్యూరో) తమిళనాడు ఫిబ్రవరి06:** తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లాలోని పోచంపల్లి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దిగ్భ్రాంతికరమైన సంఘటన జరిగింది. ఆపాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి గత నెల రోజులుగా పాఠశాలకు వెళ్లడం లేదు.ఆమె పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదో తెలుసుకోవడానికి ప్రిన్సిపల్ విద్యార్థిని ఇంటికి వెళ్లాడు.దీంతో అసలు విషయం తెలిసిన ప్రిన్సిపల్ షాక్ అయ్యారు.ఆ విద్యార్థిని గర్భవతి అయి గర్భస్రావం చేయించుకున్న షాకింగ్ సంఘటనను వెల్లడించింది. విద్యార్థి ప్రకటనతో షాక్ అయిన పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం అందించారు.ప్రిన్సిపల్ ఫిర్యాదు ఆధారంగా మరుకూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.విద్యార్థి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నస్వామి, ఆరుము గం,ప్రకాష్‌లపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు చేరడంతో ముగ్గురిపై వేటు వేశారు.అనంతరం బాలికను కృష్ణగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించిన పోలీసులు చికిత్స అందిస్తున్నారు.విద్యార్థినిపై లైంగిక వేధింపుల అంశం తీవ్ర ఉద్రిక్తంగా మారింది.విద్యార్థి తల్లిదండ్రులు,బ ంధువులు, స్థానికులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాఠశాలను చుట్టుముట్టి నిరసన తెలిపారు.దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇదిలా ఉండగా, విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని కృష్ణగిరి జిల్లా ముఖ్య విద్యాశాఖాధికారి ఆదేశించారు.

# రివేంజ్ డ్రామా నేపథ్యంలో.. కోబలి




రవిప్రకాశ్ అనేది తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్ని సంవత్సరా లుగా మంచి గుర్తింపు సంపాదించిన పేరు.తన సత్తా మరియు ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను మెప్పించిన ఈ నటుడు ఇప్పుడు ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్"కోబలి"తో కొత్త అప్‌డేట్‌ను అందించాడు. రేవంత్ లెవక దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్, మొత్తం 8 ఎపిసోడ్‌లుగా స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ,మరాఠీ, బెంగాలీ భాషల్లో కూడా అందుబాటులో ఉ ంది.ఇప్పుడు, ఈ రివెంజ్ డ్రామా ఎలా ఉందో తెలుసుకుందాం. ఆంధ్ర-తెలంగాణ సరిహద్దులో ఉన్న "ముళ్లకట్ట" గ్రామం మన కథకు ప్రేరణగా ఉంది. ఈ గ్రామంలో సాంబయ్య కుటుంబం అనేది ప్రధానంగా ఉ ంటుంది.సాంబయ్యకి ముగ్గురు కొడుకులు: గోపీ, శీను (రవిప్రకాశ్), మరియు రాము. సాంబయ్య నాటుసారా తీసుకుని డబ్బు కోబలి సంపాదిస్తుంటాడు. గోపీ వివాహం చేస్తే శీను మెకానిక్‌గా జీవించడమే కాకుండా కుటుంబాన్ని చూసుకుంటాడు. గోపీ సుజాతను రెండవ వివాహం చేసుకుని, ఆమెతో వెంకటాపురంలో ఉంటాడు. అయితే సుజాత కుటుంబం, గోపీ ఆస్తులను పంచుకోవడంపై పథకం వేస్తుంది.దీంతో కృష్ణాపురంలో గంజాయి వ్యాపారం కూడా మొదలవుతుంది. ఈ సమయంలో సుజాత చనిపోతుంది, రమణ అనే గ్యాంగ్ కూడా ప్రవేశిస్తుంది.సీను గాయపడుతాడు, కానీ రమణ కుటుంబంపై దాడి చేస్తాడు.గ్రామీణ నేపథ్యం, ఊరిలో పాత తరహా కుటుంబ వ్యవహారాలు,అక్రమ సంబంధాలు, పగలు, ప్రతీకారాలు ఈ సిరీస్‌లో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. దర్శకుడు ఈ కథను వాస్తవానికి దగ్గరగా చూపించాడు. మూడు అన్నదమ్ముల మధ్య జరిగే సంఘటనలు, ఆ పక్కన ఉన్న రాజకీయాలు, అవినీతి, మరియు భావోద్వేగాలను మనం అనుభవించగలుగుతాం.ఈ సిరీస్‌లో యాక్షన్, ఎమోషన్, సస్పెన్స్ భలే మిళితమై ఉన్నాయి. పలు అంశాలను చాలా కాస్త క్లారిటీతో చూపించినట్లు చెప్పొచ్చు.

# మంచి స్నేహం..



ఒక ఊరిలో ప్రవళిక, వెన్నెల అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. వారిద్దరూ ఎప్పుడూ కలిసే పాఠశాలకు వెళ్లేవారు. టీచర్లు చెప్పే పాఠాలను ఎప్పటికప్పుడు చదివేవారు. ఆటలు ఆడే సమయంలో ఎవరు గెలిచినా సంతోషపడేవారు. పరీక్షల్లో మార్కులు ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ వచ్చినా ఒకరినొకరు అభినందించు కునేవారు. ఒకరోజు ఆ పాఠశాలకు నేహ వచ్చింది. తనతో ప్రవళికకు స్నేహం కుదిరింది. ఆ రోజు నుంచి వెన్నెలను పట్టించుకోవడం మానేసింది. పాఠాలు వినడం మానేసి నేహ, ప్రవళిక ముచ్చట్లు పెట్టేవారు. ఈసారి పరీక్షల్లో ప్రవళికకు మార్కులు బాగా తక్కువ వచ్చాయి. స్నేహితురాలు చదువులో వెనకబడడం చూసి వెన్నెల చాలా బాధపడింది. ఒకరోజు ప్రవళిక వద్దకు వెళ్లి 'ప్రవళిక, నువ్వు టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడం లేదు. ముచ్చట్లు పెడుతూ కూర్చుంటున్నావు. అందుకే నీకు మార్కులు తక్కువగా వచ్చాయి. ఇకనైనా చదువుపై శ్రద్ధ పెట్టు. నేహని కూడా బాగా చదువుకోమని చెప్పు' అని చెప్పింది. అయినా వెన్నెల మాటలు ప్రవళిక వినిపించుకోలేదు. రోజురోజుకీ నేహ, ప్రవళిక చదువులో బాగా వెనకబడిపోయారు. ఇలాగే ఉంటే స్నేహితురాలు తనకి దూరమవుతుందని వెన్నెల గ్రహించింది. ఒక రోజు నేహతో మాట్లాడాలని చెప్పి, ప్రవళిక ఇంటి దగ్గరికి తీసుకెళ్లింది. ఆ రోజు ప్రవళిక స్కూలుకి రాలేదు. 'ఏంటి ఇక్కడికి తీసుకొచ్చావు. నాకు చాలాపని ఉంది. త్వరగా చెప్పు' అని నేహ నిర్లక్ష్యంగా అంది. అప్పుడు వెన్నెల ప్రవళిక ఇంటి వైపు చూపించింది. అది ఓ చిన్న మట్టి ఇల్లు. 'ఆ ఇంట్లో ప్రవళిక అమ్మానాన్న, తాత, అవ్వ, అక్క, తమ్ముడు అందరూ ఉంటారు. పెద్ద వాళ్లందరూ కూలీకి వెళతారు. ప్రవళిక ఒక్కత్తే చదువు కుంటోంది. వాళ్ల అక్క, తమ్ముడిని చూసుకునేందుకు చదువు మానేసి ంది. ఈ పరిస్థితుల్లో ప్రవళికకి చదువు చాలా ముఖ్యం. ఒకప్పుడు నాతో పోటీపడి మరీ చదివేది. మార్కులు బాగా వచ్చేవి. కానీ ఇప్పుడు అలా లేదు. అది చదువులో బాగా వెనకబడిపోయింది. నాకు తెలిసి మీ అమ్మానాన్న ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. నీకు కూడా చదువు విలువ తెలుసు. కానీ నువ్వు చదువుని బాగా అశ్రద్ధ చేస్తున్నావు. నీతో స్నేహం చేసి ప్రవళిక కూడా మారిపోయింది. ఇకనైనా మీరిద్దరూ చదువుపై శ్రద్ధ పెట్టండి. ప్రవళిక రోజురోజుకీ చదువులో వెనకపడిపో తుంటే నాకు చాలా బాధగా ఉంది. ఏం చేయాలో తెలియకే నిన్ను ఇక్కడికి పిలిచాను' అని వెన్నెల ఏడుస్తూ చెప్పింది. అప్పుడే బజారుకి వెళ్లి తిరిగి వచ్చిన ప్రవళిక ఈ సంభాషణ అంతా విన్నది.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక



దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు ఆపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది.

విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది. కనువిందు చేసే అందాలు: చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉ ండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం. పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు: హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.అద్దాల మెరుపులెన్నో: బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు. ప్రౌడ్ బంజారా: చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉ ండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## హైదరాబాద్ లో జరగనున్న కిసాన్ అగ్రి షో-2025 ని

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్-



చెన్నూర్ /ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలం లోని రైతులు ఈనెల 7 8 9 తేదీలలో హైదరాబాద్ హైటెక్స్లో నిర్వహించనున్న కిసాన్ అగ్రి షో 2025 సదునియాగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు ఎడిఏ బానోత్ ప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని పులిమడుగు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు అగ్రి షోని సందర్శించి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణ లను, ప్రదర్శనలో వీక్షించడం ద్వారా అవగాహన కలుగుతుందన్నారు. వ్యవసాయ ప్రదర్శనలను సందర్శించడం ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకోవ చ్చని, నూతన వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనతో పాటు విత్తనాలు, పురుగు మందులు తదితరాలు వాటిలో నూతన ఆవిష్కరణలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ ప్రదర్శనకు రైతులు స్వంత ఖర్చులతోనే వెళ్లాలని సూచించారు. మండలంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,కనకరాజులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ విద్యార్థి నీరజ్ ఆత్మహత్య

# ప్రైవేట్ స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

### బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనొళ్ల వెంకటేష్

తెలంగాణ పత్రిక /షాద్‌నగర్, ఫిబ్రవరి: షాద్‌నగర్ పట్టణంలోని శాస్త్ర ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి కోరమోని నీరజ్ ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ హతాన్నికర సంఘటన పట్ల బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనొళ్ల వెంకటేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రైవేట్ స్కూల్‌ల మానసిక ఒత్తిడి %-% విద్యార్థులపై తీవ్ర ప్రభావంవిద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంకుల పేరుతో విద్యార్థులపై స్కూల్ యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతు న్నాయి.స్కూల్ ప్రతిష్ఠ కోసం విద్యార్థులను కఠిన నిబంధనలకు లోబరుస్తూ మానసికంగా దెబ్బతీస్తున్నాయి.ఈ ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు జీవితాలను ఆత్మహత్యలతో ముగించుకోవడం హృదయ విదారకం. ప్రభుత్వం, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. నీరజ్ మృతికి బాధ్యులైన



షాద్‌నగర్ శాస్త్ర ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై హత్యా కేసు నమోదు చేయాలని డిమాండ్, విద్య పేరుతో వ్యాపారం చేస్తూ విద్యా ర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతు న్న ప్రైవేట్ స్కూల్‌లు, కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ విద్యాసం స్థలు మరణ శాపాలుగా మారకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాలి, విద్యార్థులకు హితవు,తొందరపాటు నిర్ణ యాలు వద్దు జీవితం చాలా విలువైనది తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకుండా ధైర్యంగా ఎదుర్కొనాలి,సామస్యలు ఉన్నా, సమర్థంగా పరిష్కరించుకోవాలి,నీరజ్ కుటుంబానికి బీజేపీ తరపున ప్రగాఢ సాను భూతి,కోరమోని హరి భూషన్ కుటుంబ సభ్యులకు బీజేపీ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ, పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని యెంకనొళ్ల వెంకటేష్ హామీ ఇచ్చారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్

## నూతన భవనాన్ని ప్రారంభించిన గడ్డం ప్రసాద్ కుమార్



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక: రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి నిమిత్తం నా వంతు తోడ్పాటు అందిస్తానని శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.అనంతరం ఇంటి స్థలం ఉండి పట్టాలు లేకుండా నివసిస్తున్న నిరుపేదలకు వారం వ్యవధిలోనే ముఖ్యమంత్రితో చర్చించి పట్టాలు ఇప్పించే బాధ్యత నాదేనని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం రాజేంద్రనగర్ లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.హిమాయత్ సాగర్ వద్ద ఫిల్టర్ బెడ్ ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలసి ప్రారంభించడం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు,స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. అనంతరం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన సముదాయాన్ని12.80 కోట్ల రూపాయలతో నిర్మించిన దానిని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ మేయర్లు బుర్ర మహేందర్ గౌడ్,లతా ప్రేమ్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,కార్పొరేటర్లు శ్రీలత సురేష్ గౌడ్,సాగర్ గౌడ్,పార్టీ నేతలు,కార్యకర్తలు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను

# పరిశీలించిన కలెక్టర్ డా.సత్య శారద

నర్సంపేట ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక): నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ



వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాది రవిపై దాడిని

# ఖండించిన తుడుం దెబ్బ నాయకులు



దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 న్యాయవాది ఉకే రవి పై దాడికి ప్రయత్నించిన వారి పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం న్యాయవాది ఊకే రవి పై దౌర్జన్యాన్ని ప్రదర్శిస్తూ దాడికి ప్రయత్నింస్తూ ఘర్షణ వాతావరణ సృష్టిస్తున్న గిరిజనేతరులపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అశ్వరావుపేట నియోజకవర్గం తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు,వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది గిరిజనేతరులు అక్రమంగా చొరబడి ఆదివాసీల భూములను అన్యాయంగా లాక్కోవడమే కాకుండా తిరిగి ఆదివాసుల పైన తిరగబడటం ఎంతవరకు సమంజసం అని,ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను అడ్డుకట్ట వేయటానికి న్యాయబద్ధంగా,చట్టబద్ధంగా పోరాడుతున్న మా ఆదివాసి ముద్దుబిడ్డను కొందరు గిరిజనేతరులు ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారనీ ఆలాంటి వారిని కఠినంగా శిక్షించాలి,మా ఆదివాసీల జోలికి వస్తే సహించేది లేదు అని తుడుం దెబ్బ నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో నాయకులు తంబల్ల రవి,బండారు సూర్యనారాయణ,వాసం పోలయ్య పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ వర్గీకరణ

### - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు,-రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక ): సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 30 ఏళ్లుగా సాధ్యం కాని వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే పరిష్కారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మొ దటి నుంచి దళితుల పక్షపాతిగా ఉంటూ వస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం పట్ల హర్షిస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను, కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగజాతి ఔన్న త్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న మన బాహుబలి సాహస వీరుడు రేవంత్ రెడ్డి అన్నారు.బిల్లుకు మొదటి నుండి కర్త, కర్మ క్రియ, ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మాదిగ సమాజం, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,మహంకాళి దేవాలయ చైర్మన్ నాచారం గుం టుక కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్ సి సెల్ కోర్డినేటర్ ఎహె ఆర్ మోహన్, వసునూరి ప్రకాష్ రెడ్డి,ఎస్ సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మహిళా అధ్యకురాలు అమరేశ్వరి,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,గన్నరం విజయ్ కుమార్, బండారం శ్రీకాంత్ గౌడ్,ఎం రాజేష్, తుమ్మల దేవి రెడ్డి,అన్వార్ పాషా,సల్ల ప్రభాకర్ రెడ్డి,ఆఫ్జల్ భాయ్,బోడిగే మల్లేష్, చిన్న చంద్రశేఖర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,అల్వల భాస్కర్,ప్రశాంత్ రెడ్డి,జనగాం రామకృష్ణ,నవీన్ కుమార్,గండు భాస్కర్ రెడ్డి,మోహన్ నాయక్, వెంకటేష్ సేటు, నవీన్ యాదవ్, కుమార్, రాంచేందర్, నాగూర్ బాషా, పీరంబీ, మల్లికార్జున్, సందీప్ భూషణ్, సందీప్,పంతులూరి భాస్కర్,ఎస్ సి సెల్ పస్తం శ్రీరాములు, గారు,దేవాలయ ధర్మకర్త పూర్ణిమ గారు,బొల్లం నరేష్,చిల్కా నరేష్,సుజాత ఏర్పుల బాలరాజ్, అబ్రహం, చందు నాయక్ మునీర్ రాజశేఖర్ కృష్ణా రెడ్డి,రజియా సుల్తానా అజీమ్,గద్ద క్రాంతి,బండారం రఘు శ్రీనివాస్ రెడ్డి, షర్ఫుద్దీన్, షాహిద్, జాఫర్,గణేష్ నాయక్, వాసు నాయక్, డివిజన్ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర నాయక్, చింతల బాబు గారు, విశాల్ కుమార్, శంకర్, జావిద్, షబ్బీర్,అర్జున్, కృష్ణ,రాఘవేంద్ర ప్రసాద్, సాయి కిరణ్, ధర్మరాజు, మహేందర్ కొంపల్లి బాలరాజ్, మహేందర్, కిరణ్ రాజేష్,గణేష్ శంకర్ భరత్,డేవిడ్, రమేష్, గీత బండారు జ్యోతి పంతులూరి భాస్కర్, ఇతరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ వల్ల ఏజెన్సీ ప్రాంత

# ఎస్సి కులాలకు ఎటువంటి ప్రయోజనం ఉండదు

### సాటి ఎస్సీలన్న సంగతి మర్చిపోయిన వర్గీకరణ ఉద్యమాలు.

### స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉంటేనే ప్రయోజనం:బొమ్మెర శ్రీనివాస్ ఆరోపణ

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ నందు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం పట్టణ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ,మాల,మాదిగ ఉప కులాలు రాష్ట్రంలో జనాభా లెక్కకు మాత్రమే ఉపయోగపడతాయి తప్ప ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ప్రయోజనం లేదని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉద్యోగం,ఉపాధి,రాజకీయ, కట్టుకున్నఇంటిపై,సాగు భూమిపై ఎటువంటి హక్కు లేని నిరుపేదలు ఏజెన్సీ ప్రాంత ఎస్సీలు. తెలంగాణ రాష్ట్రఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో తీరని అన్యాయం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చేసిన వర్గీకరణ మైదాన ప్రాంత ఎస్సీ కులాలకు మాత్రమే ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మైదాన ప్రాంత ఎస్సీ కులాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు జరిగే అన్యాయాన్ని సాటిఎస్సి కులాలుగా ఏనాడు ప్రస్తావించలేదని ఖండించారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలు ఏ నాడు ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రులు కావాలని అడగలేదు ఎస్సీ ఎమ్మెల్యే,మంత్రులు, ఎంపీలకు ఎక్కడ తక్కువ చేసిన ఊరుకోలేదని గుర్తుచేశారు. ఇప్పటికైనా మైదాన ప్రాంత మాల మాదిగ సంఘాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సి



కులాల స్థానిక రిజర్వేషన్లపై ఉద్యమించడానికి ముం దుకు రావాలని కోరారు.లేని పక్షంలో అంబేద్కర్ సాధించి పెట్టిన రాజ్యాంగ రిజర్వేషన్ పొందని ఎస్సీ కులాలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయని గుర్తు చేశారు. సామాజిక న్యాయానికి సూత్రం చిట్టచివరిన అభివృద్ధిలో వెనుకబడ్డ వారికి చేరినప్పుడు మాత్రమే సమ న్యాయం జరిగినట్లు అని తెలియజేశారు.

## దేవాలయాల అభివృద్ధి ప్రదాత బైరినేని ప్రదీవ్ రావ్ కవిత

## దంపతులను ఘనంగా సన్మానించిన రేగుంట గ్రామ ప్రజలు



మల్లాపూర్ ఫిబ్రవరి 6 20 25 (తెలంగాణ పత్రిక) రేగుంట ప్రధాన దేవాలయాల అభివృద్ధి ప్రదాత హైకోర్టు న్యాయవాది బైరినేని ప్రదీప్ రావ్ - కవిత పుణ్య దంపతులను కు సన్మానం చేశారు. రేగుంటలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి మకర తోరణం, ఇత్తడి తాపడంతో సహా ధ్వజస్థం భ పునః ప్రతిష్ఠాపన అభయాంజనేయ స్వామికి మకర తోరణం, ఎల్లమ్మ తల్లికి మకర తోరణం ప్రతిష్ఠాపన వసంత పంచమి రోజు వేద పండితులతో నిర్వహించి భక్తులకు అన్నదానం చేసి రేగుంట గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం సొంత నిధులతో పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు గ్రామ అభివృద్ధి ప్రజల బాగు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని గ్రామస్తులు కోరారు ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ ప్రదీప్ రావ్ కవిత మాట్లాడుతూ మాతో పాటు మా కూతురు అమృత (చిన్మయి )సంకల్పం మేరకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఇకముందు కూడా గ్రామ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రజల మేలు కోసం తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హనుమాన్ దీక్షా పీఠం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేలలోని పోషకాల స్థాయిలని గుర్తించే సెన్సార్లు పై

## కలిసి పని చేసేందుకు ఈ ఒప్పందం

### - ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 06,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం,హైదరాబాద్ కు చెందిన ఇండో క్లైమేట్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. రాజేంద్రనగర్ లోని పిజెటిఏయు ఆవరణలోని అగ్రి హబ్ కార్యాల యంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవి ద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్,ఇండో క్లైమేట్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామచం ద్రలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసిఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.నేలలోని పోషకాల స్థాయిలని గుర్తించే సెన్సార్లు పై కలిసి పని చేసేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుంద న్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం,సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకులు డాక్టర్ వాణి,నేలల ఆరోగ్యం యాజమాన్యం విభాగాధిపతి డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



## నీరజ్ మరణం కుటుంబానికి తీరని విషాదం బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో: బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ కుమారుడు నీరజ్ అకాల మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. చిన్న వయస్సులో క్షణికావేశంతో తీసుకున్న నిర్ణయం కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ విషాదకర ఘటనపై స్పందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ, హరి భూషణ్ కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియ జేస్తున్నాం. భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన ప్రారంభోత్సవంలో మీడియా కవరేజ్ కు అనుమతికి నిరకరణ



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి06,తెలంగాణ పత్రిక..: రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని ప్రారంభించేందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రముఖులు హాజరయ్యారు. కవర్ చేసేందుకు మీడియా వెళితే డియా గ్యాలరీలోకి పోలీసులు అనుమతించలేదు. దీంతో లీసులకు పాత్రికేయులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చేసుకుంది. మీడియాను పిలిచి ఇలా అవమాన పరుస్తార అని జర్నలిస్టు సంఘాలు డిపడుతున్నాయి. ప్రజా ప్రతినిధులు పోలీసులకు కూడ కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది.

## కేజీవీబీ ఉపాధ్యాయులను, సమగ్రశిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలో సమస్య సేకరణ నిమిత్తం కేజీవీబీ, సింగాటం, అహ్మదిపూర్, శేరిపల్లి, కొల్గురు, పిడిచేడు, బెజుగామ పాఠశాలలను టీపీటీఫ్ గజ్వేల్ శాఖ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పాపగారి పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి జల్లెల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అదేవిధంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిలర్లు పంబాల ఎల్లయ్య, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడిన ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక :2018 సంవత్సరంలో ఎన్సాన్ పల్లి గ్రామంలో పేకాట ఆడిన కేసులో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. ఆరుగురు వ్యక్తులు గత కొన్ని రోజుల నుండి కోర్టుకు రానందున మెజిస్ట్రేట్ నాన్ బేలబుల్ వారెంట్ జారీ చేయడం జరిగింది. గురువారం ఆరుగురు వ్యక్తులను పట్టుకుని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా విచారణ జరిపి కోర్టుకు హాజరు కానందున ఆరుగురు వ్యక్తులకు జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. ఆరుగురు వ్యక్తులను కరీంనగర్ జైలుకు పంపించడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

– జ్యుడీషియల్ రిమాండ్ కు వెళ్లిన వ్యక్తుల వివరాలు

1. కొలిమి రవీందర్ తండ్రి మైసయ్య 2. పంది పరశురాములు తండ్రి పోచయ్య 3. డాకిని మల్లేశం తండ్రి రాములు 4. ఐలాపురం లక్ష్మణ్ తండ్రి మల్లయ్య 5. కొలిమి మల్లేశం తండ్రి నాగయ్య6. పేరెల్లి రమేష్ తండ్రి మల్లయ్య

## యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష రూ.7వేలజరిమానా

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కు చెందిన ఎడపల్లి సప్న, తండ్రి పేరు రామయ్య, కులం ఎస్సీ మాదిగ అనే యువతిని అదే గ్రామానికి చెందిన కన్నం రాజు, తండ్రి పేరు ఎల్లయ్య, వయసు 35 కులం మాదిగ అనే వ్యక్తి ఎడపల్లి సప్న,అనే యువతి ఇంట్లోకి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించి ఇష్టం వచ్చినట్టు తిడుతూ ఆమెను వాళ్ళ కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించారని పోలీస్ స్టేషన్లో 4/1/2016/లో పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసి చార్జి సీటు దాఖలు చేసి కోర్టుకు సమర్పించారు కోర్టు సానుకూలంగా విచారించి అనంతరం కన్నం రాజు, కు వేములవాడ జె ఎఫ్ సి ఎం కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్ష 7వేల రూపాయల జరిమానా విధించినారని బోయినపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

# హైకోర్టు తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి

### - సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఇటీవల వచ్చిన హైకోర్టు తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పరిష్కరించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం ముంపునకు గురైన గ్రామాల ప్రజలు గజ్వేల్ లోని ఆర్అండ్ఆర్ కాలనీలో సమస్యలతో సతమతం అవుతున్నారని ఇప్పటికి ప్యాకేజీలు, నష్ట పరిహారాలు రాక ఎదురుచూస్తున్నారని, వారు నివసిస్తున్న కాలనీలో మౌలిక వసతుల సమస్యలు అలాగే ఉన్నాయని వీటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకొని అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులకు అనేక హామీలు ఇచ్చి పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. నిర్వాసితులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సందర్భంలో గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నిర్వాసితుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం ఏటిగడ్డ కిష్టాపూర్లో దీక్షలో కూర్చొని నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వారే అధికారంలో ఉన్నందున గతంలో మాట్లాడిన మాటలను గుర్తు చేసుకొని తక్షణమే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు, 60 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులకు ప్యాకేజీలు రాకపోవడంతో నిర్వాసితులు కోర్టుకు వెళ్లి ప్యాకేజీలు ఇవ్వాలని తీర్పు తెచ్చుకుంటే వాటిని గత ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిర్వాసితుల పక్షాన అధికారులు నిర్లక్ష్యం చేసినందుకు వారిని కోర్టు మందలించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇటీవల ఏటిగడ్డ కిష్టాపూర్, వేములగట్ తదితర గ్రామాలకు సంబంధించిన ఒంటరి మహిళలు, పురుషులు మరోసారి న్యాయం కోసం కోర్టుకు వెళ్లడంతో వారిని కుటుంబముగా గుర్తించి ప్యాకేజీలు, పునరావాస పథకాలు అమలు చేయాలని కోర్టు వారు తీర్పు ఇచ్చినారని తెలిపారు. ఈ తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామన్నారు. అమలు చేయలేని పక్షంలో ప్రజా కోర్టులో భవిష్యత్తులో శిక్ష తప్పదని హెచ్చరించారు.

# అంత్యక్రియల చేస్తుండగా తేనెటీగల దాడి

### -40 మందికి గాయాలు -ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు-ఒకరి పరిస్థితి విషమం



నంగునూరు, ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో అంత్యక్రియల ఊరేగింపులో గురువారం తేనెటీగలు దాడి చేశాయి. దీంతో ఊరేగింపులో పాల్గొన్న 40 మందికి గాయాలు అయ్యాయి. వీరిని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స చేసి తీవ్రంగా గాయపడిన ఎనిమిది మందిని మెరుగైన చికిత్స కోసం సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. నంగునూరుకు చెందిన ముత్యాల రాజయ్య (70) అనారోగ్యంతో బుధవారం మరణించారు. గురువారం అంత్యక్రియల కోసం ఊరేగింపుగా తీసుకెళ్తున్న సమయంలో ఊరు చివర తేనెటీగలు దాడి చేశాయి. దీంతో ఊరేగింపులో పాల్గొన్న 40 మందికి గాయాలు కావడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన వారిలో మృతుని భార్య ఎల్లవ్వతో పాటు రాకేష్, రాజెల్లయ్య, చంద్రయ్య, భాగ్యలక్ష్మి, లింగయ్య, మంజుల, ఉప్పలవ్వను మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాజెల్లయ్య పరిస్థితి విషమంగా ఉంది.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించండి బీసీల అభివృద్ధికి ముందడుగు పడటం అభినందనీయం

### -బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్



వనపర్తి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వనపర్తిలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవం స్థానం కల్పించాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయ మని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల అభివృద్ధికి ముం దడుగు పడిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కులగణన చేపట్టాల ని దేశంలోని బీసీలు గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాటం చేస్తున్నా కూడా ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, బీసీ ప్రధాని అని గొప్పగా చెప్పుకునే బిజెపి కూడా సమగ్ర కులగణన చేస్తామని హామీ ఇచ్చి మూడు సార్లు అధికారంలోకి వచ్చింది కానీ కుల గణన చేపట్టలేదని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో బిజెపి ఉందన్నారు. గొంతు చించుకుని అరుస్తున్న బిఆర్ఎస్ నాయకులు 2014 లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సి వస్తోందని ఆ లెక్కలు వెల్లడించకుండా బీసీలను రాజకీయంగా అణచివేశారని కెసిఆర్ పై మండిపడ్డారు. రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసి, బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్,కేటీఆర్ లకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు కానీ రాహుల్ గాంధీ గారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో సమగ్ర కులగణన చేపట్టడమే గాక వెల్లడించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. ఇప్పటివరకు సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు సొసైటీ అధ్యక్షులకు, డీసీసీబీ చైర్మన్లకు మాత్రం కల్పించలేదని, రాబోయే సింగిల్ విండో ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలని పాలమూరు బిడ్డ ఇవాళ దేశానికే ఆదర్శంగా నిలవడమే గాక దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేశారని రేవంత్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు రాఘవేందర్ గౌడ్,రమేష్ సాగర్, వసంత చారి,గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్ అందజేత



నంగునూరు, ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామానికి చెందిన కాయితి రాజుకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 28,500లు మంజూరయ్యాయి. ఈ మొత్తానికి వచ్చిన చెక్కు టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గురువారం లబ్ధి దారునికి అందించారు.

కాంగ్రెస్ పార్టీ నర్మెట గ్రామ శాఖ అధ్యక్షుడు మోతెకాని కనకయ్యతో కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత ప్రభుత్వం కన్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రతి నెలా కోట్ల రూపాయలను సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మండలంలో తాము కోరిన అభివృద్ధి పనుల మంజూరుతో పాటు, వందల మంది రోగుల వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి డబ్బులను మంజూరు చేస్తున్న ముఖ్య మంత్రికి రేవంత్ రెడ్డికి, చెక్ మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖకి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెలికాని యాదగిరి, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివ, దాసరి కిషన్, ఆవుల నాగరాజు, చేర్యాల బాలయ్య, రాములు, జైపాల్ రెడ్డి, తుపాకుల శ్రీనివాస్, మూల రాంరెడ్డి, బంగారు నర్సింలు, డప్పు కనకయ్య, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ యజమానులకు జరిమానా



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం:ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో బిల్డింగ్ మెటీరియల్ ఇసుక కన్స్ట్రక్షన్ మెటీరియల్ కాలువలో మరియు రోడ్డు మీద నిలువ ఉంచటం వలన సైడ్ కాలవలో నీళ్లు ఎటువైపు పోయే వెసులు బాటు లేక మురికి నీరు స్టాక్ ఉండి దోమలు విపరీతంగా పెరిగి దుర్వాసన రావడం, రోడ్ల మీద ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండటం వలన ప్రజల సమస్యలు తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఏడు భవన యజమానులకు పదిహేను వేల రూపాయలా జరిమానా విధించడం జరిగినది ,అంతేకాకుండా బల్లేపల్లి విజయనగర్ కాలనీ నందు సెప్టిక్ ట్యాంక్ వాటర్ ఓవర్ ఫ్లో అయ్యి బయటికి వస్తున్నం దుకు ఆ ఇంటి యజమానికి పదివేల రూపాయల జరిమానా ఇదించడం జరిగింది

## గజ్వేల్ నియోజకవర్గంలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి :- సిపిఐఎం



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్పూర్, మర్కుక మండలాల్లో గృహ అవసరాలకు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా మిషన్ భగీరథ నీటిని గ్రామంలో ప్రజలందరికీ అవసరానికి సరిపడా సరఫరా చేయడం లేదని అన్నారు. మర్కుక మండలం దామరకుంట, కాశిరెడ్డిపల్లి, వరదరాజపురం, కర్కపట్ల, జగదేవ్పూర్ మండలం ఇటిక్యాల, కొత్తపల్లి, చాట్లపల్లి, వట్టిపల్లి, పలుగడ్డ, మాందాపూర్, కొండాపూర్ తదితర గ్రామాలకు నీటిని సరఫరా చేయడం లేదని వేసవి ప్రారంభం కాకముందే గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు ఉండగా గ్రామాలకు నీటి సరఫరాలో ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గం లోని అనేక గ్రామాలు పారిశ్రామిక ప్రాంతం గా అభివృద్ధి జరిగిన కొద్దీ గ్రామాల్లో పట్టణ వాతావరణం పెరిగిందని ప్రజలు రోజు వారి తాగడానికి, గృహ అవసరాలకు అవసరపడే విధంగా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఖాళీ బిందెలతో ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## చెలరేగిన మంటలు-తప్పిన పెను ప్రమాదం



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం డంపింగ్ యార్డ్ లో చెత్తకు నిప్పు పెట్టడం వల్ల మంటలు చెడరేయడంతోరామసముద్రంలో చెరువులో చెట్లకు అంటుకున్న మంటలు స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బంది మంటలను ఆర్పడంతో తప్పిన పెను ప్రమాదం.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06ఆర్మూర్ మండలం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ తెలిపారు. రెంజల్ మండలం సారంగాపూర్ కు చెందిన ఖురేషి మద్యం తాగి వాహనం నడుపుతూ ఆర్మూర్ పోలీసులకు పట్టుబడ్డాడు. గురువారం ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్ ఎదుట హాజరు పరచగా జైలు శిక్ష వేశారన్నారు.

## ఇంద్రవెల్లిలో రేవంత్ రెడ్డి చిత్రపటాల దహనం

ఇంద్రవెల్లి: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలను దహనం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూలల వారీగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లతో మాలలోని మాలలకు తీరని నష్టం జరిగే అవకాశముందని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్ రాజ్ వాగ్మారే అన్నారు. ఎస్సీలో ఉపకులాలకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యానంద్, దిలిప్ మోరే, రాజ్ వర్ధన్, శివాజీ, ఉత్తమ్, అతిష్ , దత్తా, సందీప్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను దహనం చేశారు.

# హైకోర్టు స్టే ఉన్న హల్దీ వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మాఫియా

## చోద్యం చూస్తున్న మైనింగ్ ,రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వెల్దుర్తి మండల ప్రజలు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల లో వెల్దుర్తి, నెల్లూరు, హస్తాల్పూర్, ఆరెగూడెం, పంతులుపల్లి, గ్రామాల నుండిఇసుక మాఫియా రెచ్చిపోతుంది. హల్ది వాగు నుంచి ఇసుక తీయద్దని హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. మండల పరిధిలోని హల్దీ వాగు నుండి పెద్ద ఎత్తున ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పగలు మరియు అర్ధరాత్రి తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక మాఫియా రెవెన్యూ అధికారులు పోలీసులు మైనింగ్ డిపార్ట్మెంట్ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక తీయడం వల్ల భూగర్జ జలాలు అడుగంటి రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని హైకోర్టు ఆశ్రయించడంతో హైకోర్టు స్టే విధించింది అయినప్పటికీ కూడా టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమే యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఇసుక రవాణా అడ్డుకోవాల్సిందని రెవెన్యూ అధికారులు పోలీసులు మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు చూసి చూడనట్టుగా వెవరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారుఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేరు చెప్పుకొని కొంతమంది నాయకులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకొని రాత్రి పగలు తేడా లేకుండా దంపు చేసి టిప్పర్ల ద్వారా బయటకు తరలిస్తున్న. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. హైకోర్టు స్టే ఉన్నప్పటికీ ఇదేచ్ఛగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న కూడా పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మాఫియాతో అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా ముడుపులు ముట్టడంతో ఇసుక హల్దీ వాగు నుండి యదేచ్ఛగా తరలిస్తున్నారని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తూ నిరసన



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 06( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ పట్టణ బంధు దంపు యాడకు వ్యతిరేకంగా బంధు పిలుపు ఇవ్వడంతో బందు విజయవంతం అఖిలపక్షం పిలుపునివ్వడంతో నర్సాపూర్ పట్టణం వర్తక వ్యాపార సంఘాలు హెూటల్స్ కాలేజ్ స్కూలు పూర్తిగా స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన బందులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఇట్టి బందు లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ ,సింగయ్యపల్లి గోపి,మల్లేష్‌గౌడ్,నాగరాజు మిరియాల చంద్రశేఖర్,పాపగారి రమేష్ గౌడ్, కౌన్సిలర్ లు గోడ రాజేందర్ పంబాల రామచందర్ సంఘసాని సురేష్ పంబాల బిక్షపతి బాల్రెడ్డి ఆంజనేయులు గౌడ్ రమణారావు సత్యం గౌడ్ అంజి గౌడ్ జ్ఞానేశ్వర్, రాకేష్ జాన్ రత్నం వేణుగోపాల్ కొత్త శీను నరేందర్ శ్రీకాంత్ ఫైజాన్, సైఫ్ అలీ ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11వ వేజ్ బోర్డు పెన్షన్ ఏరియర్స్ చెల్లించాలని మూడవ దఫా వినతి పత్రం సమర్పించిన రిటైర్డ్ కార్మికులు..



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక): సింగరేణిలో పనిచేస్తూ 2021 నుండి 2023 వరకు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కార్మికులకు 1-7-2021 నుండి రావాల్సిన 11వ వేజ్ బోర్డు దానితో ఏరియర్స్ వెంటనే చెల్లించాల్సిందిగా సీఎం పి ఎఫ్ రామగుండం అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ రవికుమార్ కు మందమర్రి డివిజన్ సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షులు వాసాల శంకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండవ వేజ్ బోర్డుతో పాటు ఏరియర్స్ చెల్లించాలని ఇప్పటివరకు మూడుసార్లు వినతిపత్రం అందజేయడం బాధాకరమన్నారు. మొదటగా 2024 డిసెంబర్ 19, రెండోసారి 2025 జనవరి 10న సమర్పించామని, ఫిబ్ర వరి 6 తారీకు మూడోసారి వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారుల నుండి స్పందన లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. అనంతరం ఇన్చార్జి మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలో సుమారుగా 5000 మంది 11 వ వేజ్ బోర్డ్ పెన్షన్ కు అర్హులు కాగా వెయ్యి మందికి సెటిల్మెంట్ చేసి రామగుండం రీజియన్ లోని గనులకు డిపార్ట్మెంటులకు పంపించడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి దశలవారీగా పంపించడం జరుగుతుందని, సరైన సిబ్బంది లేనందున సెటిల్మెంట్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా 11వ వేజ్ బోర్డు పెన్షన్స్ ఏరియర్స్ ఇప్పించాలని సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్యపై స్పందించకపోవడం పదవీ విరమణ పొందిన కార్మికులపై ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిలువుటద్దంగా ప్రవర్తన చాటుతుంది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కం రాజన్న నాయకులు సిహెచ్ గట్టయ్య పి వీరయ్య పర్శ రామ్ చందర్ ఎండి ఖలీల్ డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి







పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లోని గూడూరు, మచ్చర్ల, అప్పరాజుపల్లి గ్రామాలలోని ఎరువుల దుకాణాలను, ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల. ఈ సందర్భంగా ఎరువుల దుకాణదారులతో మాట్లాడుతూ.. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారి దగ్గరికి వెళ్లి అప్డేట్ చేయించాలని, ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, ఎరువుల షాప్ డీలర్లకు సూచించారు. మండలం లోని మర్రిమిట్ట గ్రామంలో, డిజిటల్ క్రాఫ్ సర్వేను పర్యవేక్షించారు. హైదరాబాదులో కిసాన్ అగ్రి షో ఫిబ్రవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉంది. ఆసక్తిగల రైతులు ఎవరైనా వెళ్లి పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంట గుడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. అబ్దుల్ మాలిక్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది...

## -మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



నంగునూరు, ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక): ఉద్యమం నుంచి ఇప్పటివరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అన్నారు. గురువారం నంగునూరు మండలంలోని నర్మెట్ట, అప్పలచెరువు, మైసంపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త ఇప్పటినుంచే ఒక సైనికుని వాలే పనిచేయాలని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పలాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు గద్దెనెక్కేందుకు ఆచరణలో సాధ్యం కానీ హామీలను ఇచ్చి విస్మరించిందని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకతను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త గుండు భూపేశ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీటీసీ కూతురు రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు అబ్దుల్ అజీజ్, రాజెల్లయ్య, , నాయకులు శ్రీనివాస్, పుప్పాల నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీ వాసులకు ఉచితంగా మంచినీళ్ల కనెక్షన్ ఇవ్వకుండా ఇతరులకు ఇస్తే అడ్డుకుంటాం



-:హుడా కాలనీ వాసులకు

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి06, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ ప్రిన్సిపాలిటీ పరిధిలో హుడా కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని మంచినీటి ట్యాంకు కోసం కేటాయిస్తే మాకు కాకుండా ఇతర బస్తీలకు తాగునీరు కనెక్షన్ ఇస్తే మేము మంచినీటి కోసం ఎక్కడికి వెళ్లాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు హుడా కాలనీ వాసులు మొరపెట్టుకోవడం జరిగిందన్నారు.గురువారంస్థానికంగా ఉన్న హూడ కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీలో ఉన్న రోడ్డులను పరిశీలించి,అనంతరం స్థానికంగా ఉన్న మాకు తాగునీరు ఇవ్వకుండా కిలోమీటర్ దూరంలో ఉన్న మధుర నగర్,ఆర్ బి నగర్,సిద్ధాంతి, శంషాబాద్ లోని తదితర బస్తీలకు మంచినీటి కనెక్షన్ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని శంషాబాద్ మున్సిపాలిటీ హుడా కాలనీ వాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ తీసుకొని హుడా కాలనీలో 60,80 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని నివాసముంటున్న కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత మంచినీటి కనెక్షన్ ఇచ్చి మరి ఎవరికైనా ఇచ్చిన మనకు ఎలాంటి అభ్యంతరం లేదని కాలనీవాసులు వాపోయారు. మా బస్తీలో మేము వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం స్థలం ఇస్తే మాకు నీళ్లు ఇవ్వకుండా ఎవరికో ఇస్తే మాకు తాగడానికి నీళ్లు ఎక్కడ నుండి వస్తాయని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి హుడా కాలనీ వాసులకు ఉచిత మంచినీటి కనెక్షన్ ఇచ్చి ఇతరులకు ఇవ్వాలని,లేనిపక్షంలో మా హుడా కాలనీ నుండి ఇతరులకు ఇవ్వకుండా అడ్డుకుంటామని కాలనీవాసులు ఆరోపించారు.

## పినపాక పీహెచ్సీలో

# అమ్మ కోసం కార్యక్రమం -డాక్టర్ దుర్గ భవాని



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 06,,తెలంగాణ పత్రిక మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రసవానంతర వైద్యసేవల కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ 'అమ్మ కోసం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రసవానంతరం తక్షణం వచ్చే ఇన్ఫెక్షన్లు, కాళ్ల వాపు, నొప్పులు, ఇతర సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రసవం తర్వాత కొంత ఆలస్యంగా వచ్చే ఆరోగ్య సమస్యలపైనా ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. అమ్మ కోసం కార్యక్రమం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల ద్వారా అమలవుతుందని మహిళలను ఏడాదిపాటు పర్యవేక్షిస్తూ సమస్యలుంటే వైద్యం అందిస్తామని జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది , ఆశాలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సమస్యలపై

# సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలి

### -తాగునీటి సమస్య లేకుండా చూడాలి-

### డిఎల్పిఓ సుధీర్ కుమార్




పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 06,,తెలంగాణ పత్రిక :గ్రామపంచాయతీలో ప్రాథమికంగా ఉండే సమస్యలపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ సెక్రెటరీలకు సూచించారు. గురువారం ఆయన పినపాక మండలం లో ఆకస్మికంగా పర్యటించారు. ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి సీతారామపురం గ్రామపంచాయతీని పరిశీలించారు. గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, కంపోస్ట్ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రతిరోజు సేకరించిన చెత్తలో తడి చెత్తలో పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ ఎరువుగా తయారు చేయడానికి ఆయన పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామ సెక్రటరీలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి , పైప్ లీకేజీ పనులు ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత పంచాయతీలది అన్నారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలలో రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి,ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

# చిత్రపటానికి పాలాభిషేకం



యాచారం ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసాలకు సంబందించి యాచారం మండలంలో తక్కళ్లపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,చిత్రపటాలకు గ్రామ లబ్ధిదారులు గురువారం పాలాభిషేకం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదును జమ చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల వెంకటేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంటేకార్ తులసికుమార్,ఎన్ ఎస్ యూ ఐ గ్రామ అధ్యక్షులు కంబాలపల్లి అరుణ్ కుమార్,మండల మహిళా ఉపాధ్యక్షురాలు తీగల నందిని శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు కొండోజు రామాచారి,కంబాలపల్లి బుచ్చయ్య,జిట్టే రాములు,గ్రామ యూత్ ఉపాధ్యక్షులు మల్కాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద లో అండగా యువ నాయకుడు ఆవారి చందు,హెూప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా చేయూత

### మల్లన్న పేటలో లబ్ధి పొందిన రెండు కుటుంబాలు




జగిత్యాల ఫిబ్రవరి 6(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ లో ఆవారి చందు ఆధ్వర్యంలో పక్షవాతంతో బాధపడుతున్న ఉప్పు రాజిరెడ్డి మరియు క్యాన్సర్ తో బాధపడుతున్న భీమా నర్సయ్య కుటుంబాలకు వీరి ఇరువురికి 15 రోజుల ముందే చెరో 5000 రూపాయలు వారి స్వంత డబ్బులు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.వీరి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని హెూప్ స్వచ్ఛంద సంస్థలో సభ్యుడు అయినటువంటి గ్రామ యువ నాయకుడు ఆవారి చెందుసంస్థతో మాట్లాడడం జరిగింది. దీంతో హెూప్ స్వచ్ఛంద సంస్థ చేయూత.వారికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు మరియు మెడిసిన్ పంపిణీ చేయడం జరిగిందిఆర్థిక భారం తో బాధపడుతు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి మేమున్నామంటూ హెూప్ సంస్థ ముందు అడుగు వేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి మెడికల్ పరంగా ఆరోగ్యపరంగా సమస్య ఉన్నవారికి చేయూతగా ప్రతినెల వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూన్నారు. మెడికల్ సంబంధించిన మెడిసిన్ ఇస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హెూప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో కుటుంబాలకు చేయూత ఇస్తున్నారు.సుమారు ప్రతినెల ఐదు లక్షల పై చిలుకు ఖర్చుతో నిత్యవసర సరుకులు, మెడికల్ మెడిసిన్ పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న హెూప్ స్వచ్ఛంద సంస్థ. ఈ కార్యక్రమంలో హెూప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సునీత రావు, మై విలేజ్ సో ఫేమ్ అంజి మామ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం కారణం కాదు



గుండాల తెలంగాణ పత్రిక: పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని సి ఆర్ పి డి .లింగయ్య అన్నారు. మండలంలోని వస్తా కొండూరు గ్రామానికి చెందిన బాదే. సలోమీ తల్లిదండ్రులు జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లి ఆర్థిక ఇబ్బందుల వల్ల హైదరాబాద్ కి వెళ్లి తిరిగి సొంత గ్రామానికి వచ్చి నెలరోజుల నుండి పాఠశాలకువెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్న బాదే సలోమీ ని గుర్తిం చిన సిఆర్పి డి.లింగయ్య విద్యార్థి వివరాలు సేకరించి మాడపాటి హనుమంతరావు బాలికల హైస్కూల్లో 8వ తరగతి చదవగా విద్యార్థికి, తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించి విద్యతోనే పేదరికం జయించాలని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్చారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మంపాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సుర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## విద్యార్థులకు మంచినీటి బాటిల్స్ వితరణ



పినపాక నియోజకవర్గ ప్రతినిది,, పిబ్రవరి 06,,,తెలంగాణ పత్రిక పినపాక మండలపరిధిలోని గోపాలరావుపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు మంచినీటి బాటిల్స్ అందజేశారు. పాఠశాలలోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ దీవెన తన స్వంత ఖర్చుల తో 20 మంది విద్యార్థులకు అందించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు రాలు రమణ గారిచేత విద్యార్థులకు మంచినీటి బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమణ విద్యార్థులకు బాటిల్స్ కొను గోలు చేసిన ఉపాధ్యాయురాలు దీవెనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట,పినపాక,సీతంపేట ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వినయ్,దేవేందర్, నరసింహారావు, సీఆర్పీ గిరి , పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగాజన్మదిన వేడుకలు

రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులుమండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని దుమాల కాంగ్రెస్ సీనియర్ నేత అందే సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలతో ఉండాలని మునుముందు రాజకీయ రంగంలో ఉండి ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారుకేక్ కట్ చేయించి శాలువ కప్పి సన్మానం చేశారు





## జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్రమైంది

# జర్నలిస్ట్ వృత్తికి కళంకం తీసుకురావద్దు

### - టియుడబ్ల్యూజే ఐజెయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

వనపర్తి ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్రమైందని ఆ వృత్తికి కళంకం తీసుకొచ్చే పనిని చేయకూడదని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. తదితర మండలాలలో సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు, సభ్యత్వ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందని ఇదే తరహాలో ప్రతి కృషి చేయాలని నిబద్ధత తో క్రమశిక్షణతో మెలుగుతూ జర్నలిస్టు లోకానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్న యూనియన్ లో సభ్యత్వం పొందిన జర్నలిస్టులు యూనియన్ యొక్క ఇది విధానాలను లక్ష్యాలను తూచా తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ సభ్యత్వ కార్యక్రమానికి జర్నలిస్ట్



గురువారం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్'లో టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండస్థలాలు, నివాస గృహాలు, ఉచిత వైద్యం, జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు జర్నలిస్టులుగా కొనసాగుతూ అవినీతికి పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జర్నలిస్టు యూనియన్'గా ఐజేయు పేరుపొందిందని ఇటీవల వనపర్తి జిల్లాలోని ఆత్మకూర్, గోపాల్పేట, రేవల్లి, పెబ్బేర్, శ్రీరంగాపురం, ఖిల్లాఘణపురం, లోకం పెద్ద ఎత్తున ఐజెయు యూనియన్ లో చేరుతున్నారని మధుగౌడ్ అన్నారు,ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వాల ఇన్చార్జ్ శ్రీనివాసరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ విజయ్, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దామోదర్, శేఖర్, నగేష్ గోపాల్ పేట్, రేవల్లి మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.ంవల్లి మండల ఐజేయు అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ నల్గొండ హరీష్ ను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా వాడల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్, నాగం చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## రాజపేటలో విద్యార్థికి

# ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో గురువారం ఉదయం తహసిల్దార్ దామోదర్,ఎంపీడీవో నాగవేణిలు విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం వేకువ జామున తహసిల్దార్ దామోదర్ చల్లూరు గ్రామంలో దేవేందర్ అనే పదవ తరగతి విద్యార్థి ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. తల్లిదండ్రులతో మాట్లాడి ఇష్టంతో చదువుతూ ఎస్ఎస్సి పరీక్షలో ఉత్తమ ఫలితం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చల్లూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత,ఉపాధ్యాయ బృందం హిందీ పండిట్ కటకం నాందేవ్,గణిత ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, సోషల్ ఉపాధ్యాయులు సుశీల్ తదితరులు ఉన్నారు.పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య విద్యలోవారి పరిస్థితి తహసిల్దార్ అడిగి తెలుసుకుని నూరు శాతంఉత్తీర్ణత సాధించాలని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని కోరారు.అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బేగంపేట గ్రామంలో ఆవుల రాజేష్ ఇంటికి వేకువజామున వెళ్లిన ఎంపీడీవో నాగవేణి విద్యార్థి నైపుణ్యం పరిశీలించారు.ఉత్తమ ర్యాంకు పొంది బంగారు భవిష్యత్తు కి బాటలు



వేసుకోవాలని కోరారు.ఎస్ఎస్సి పరీక్షలు సమీపిస్తుండడంతో మనోధైర్యంగా ఉండాలని ఎలాంటి జంకు లేకుండా పరీక్షలు రాయాలన్నారు.కాగా ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ గురుకుల పాఠశాలను సందర్శించాల్సి ఉండగా అనారోగ్య కారణంగా సెలవులో ఉండడంతో పాఠశాలకు విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమం లో పాల్గొనలేదు.

# కుటుంబ కలహాలతో ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య





పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 06,,తెలంగాణ పత్రిక భద్రాది కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో ఏఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య గురువారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితేములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## డ్యూటీలో ఆర్టీసీ డ్రైవర్ పై చేయి చేసుకున్న ప్రైవేటు వ్యక్తి

తెలంగాణ పత్రిక ఖమ్మం /కొనిజర్ల ఫిబ్రవరి 6:ఖమ్మం నుండి వైరా వైపు వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ డ్రైవర్ పై ఓ ప్రైవేటు వ్యక్తి చేయి చేసుకున్న సంఘటన కొనిజర్ల మండలం లో చోటుచేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన కారు అతివేగంతో వచ్చి బస్సు కు అడ్డంగా నిలిపి డ్రైవర్ పై చేయి చేసుకున్నాడు. ఎందుకు నన్ను కొడుతున్నామంటూ డ్రైవర్ మాట్లాడుతుండగా నా కొడకా అంటూ నన్నే ఓవర్టేక్ చేస్తావా అంటూ చేయి చేసుకున్నాడనీ, బస్సులో ఉన్న ప్రయాణికులు అందరూ ఆ వ్యక్తిపై వాగ్వాదానికి దిగిన ప్రైవేటు వ్యక్తి కారును పల్లిపాడు సెంటర్లో అడ్డంపెట్టి గంటసేపు బస్సు ని కదలనివ్వకుండా హల్చల్ చేశాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని



ప్రయాణికులను ఒప్పించి బస్సును పంపించారు. ప్రైవేటు వ్యక్తి బస్సు డ్రైవర్ ని కొట్టటం ఇది ఎక్కడి అన్యాయం అంటూ నిట్టూర్చారు.

# నిరుత్సాహపడ్డ మాదిగ సామాజిక వర్గం

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 6వేల గొంతుక లక్ష డప్పులతో శుక్రవారం రోజున హైదరాబాదులో నిర్వహించనున్న కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వాయిదా వేస్తున్నామని ప్రకటించడంతో మండలంలోని వివిధ గ్రామాలలోమాదిగ ,ఉప కులాలు నిరసన పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ నిరుత్సాహ పడకూడదు అని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలం, వివిధ గ్రామాల ప్రజలు సహకరించాలని మంద కృష్ణ మాదిగ ఆయన ఆదేశాలు, సూచనల మేరకు పనిచేయాలని అన్నారు. దండోరా వేసి అంబేద్కర్ కు పూలమాల వేసి ఎప్పుడు సమయా న్ని కేటాయిస్తారు తెలుసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. వివిధ గ్రామాలలో డబ్బు చప్పులతో అంబేద్కర్ వద్ద ఆయన రాసిన రాజ్యాంగబద్ధంగా ఉన్న ఎస్సీ మాదిగ ఉపకులాల రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్నరని అంతేకాకుండా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.





## కోమటి పల్లిలో పోలీసుల అవగాహన



(తెలంగాణ పత్రి) ఇనుగుర్తి ఫిబ్రవరి 6: మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు చట్టాలు,సైబర్ క్రైమ్స్,రోడ్డు భద్రత పై గ్రామస్తులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గృహహింస,యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,వంటి పలు చట్టాలపై విద్యార్థులు,యువత, అన్ని వర్గాల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.సైబర్ క్రైమ్స్ పై మాట్లాడుతూ.. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.రోడ్డు భద్రతపై సూచిస్తూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటులో మేము సైతం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక:మందమర్రి పట్టణంలోని స్థానిక అన్నపూర్ణ టిఫిన్ సెంటర్లో , హొటల్ యాజమాన్యం.....ఈరోజు నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నాలుగు సీసీ కెమెరాలు రెండు సీసీ కెమెరాలు రహదారిని కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసినందుకు స్థానిక ఎస్సై రాజశేఖర్ టిఫిన్ సెంటర్ యాజమాని వెంకన్న ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ... ప్రజలు తమ స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వ్యక్తిగత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న క్రమంలో, కనీసం ఒక్క కెమెరా అయినా బయట ప్రదేశాన్ని, రోడ్డును కవర్ చేసే విధంగా ఉండాలని ప్రజలను కోరారు.

## ముగా మహిళా అదృశ్యం



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6. కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామానికి చెందిన బండారి జ్యోతి భర్త శ్రీనివాస్ వయసు 24 సంవత్సరాలు వృతి గృహిణి అను మహిళాకు మాటలు రావు ఆమె (మూగ మహిళా) బుధవారం నాడు ఉదయం ఆమె కొడుకు అద్వైత్ తో కలసి కుటుంబ సభ్యులతో చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఆమె కుటుంబ సభ్యులు కోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమెను సూసినవారు కోటగిరి ఎస్సై 8712659878 రుద్రూర్ సీఐ 8712659875 గల నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోటగిరి ఎస్సై కోరారు.

## రఘునాథపురం ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 06 రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ..ఒక వ్యవస్థ పని చేయడానికి కావలసిన అనేక విషయాలను గూర్చి స్వపారి పాలన దినోత్సవం తెలుపనుందన్నారు.ప్రధానోపాధ్యాయురాలిగా డీ. సౌజన్య, డిఈఓగా అఖిల,కలెక్టర్ గా లిప్సిక్ ఎమ్మెల్యేగా యూనిస్ బాబా,జెడ్పి చైర్మన్ గా విశాల్, సర్పంచ్ గా బింగి సాయి తేజ లతోపాటు పలువురు ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా చక్కగా వ్యవహరిం చారు.న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వ్యవహరించినట్లు చెప్పారు.పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారినందరిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# మహిళ హత్య కేసులో నిందితులను పట్టుకున్న పోలీసులు

## పథకం ప్రకారం హత్య చేసిన నిందితులు చాక చక్యంగా పట్టుకున్న సి ఐ ప్రకాష్ గౌడ్, ఎస్ ఐ నరేందర్ రెడ్డి, సిబ్బంది

**చొప్పదండి/గంగాధర, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 06.** జనవరి ఇరవై ఏడు తేదిన గంగాధర మండల పరిధిలోని కొండన్న పల్లి గ్రామ శివారులో హత్యకు గురైన మహిళ మృతదేహం లభించగా మృతురాలితో ఉన్న కుమారుడు అదృశ్యమైన ఘటనలో చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్, గంగాధర ఎస్ ఐ నరేందర్ రెడ్డి బాలుడుని కనిపెట్టి నానమ్మ, తాతయ్యలకు అప్పగించిన విషయం తెలిసిందే.!కాగా హత్యకు సంబందించిన నిందితులను సీఐ ప్రకాష్ గౌడ్, గంగాధర ఎస్ ఐ నరేందర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి తేది 05-02-2025 రోజున నుద్యాహ్నం 3.00 గంటలకు గంగాధర మండలము వెంకటాయపల్లి స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ నిందితుడు నేల్పుల కళ్యాణ్ తండ్రి పోచమల్లు, 26 సంలు, మాదిగ,సుభాస్ నగర్, లక్షెట్టిపేట అనునతనిని ఆదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.నేరం జరిగిన విధానంమంచిర్యాల జిల్లా, రామక్రిష్ణపూర్కు చెందిన కులుముల్ల భాస్కర్ అనునతడు సింగరేణీలో ఉద్యోగం చేస్తున్నాడు. మృుతురాలు మేడ మనుత భర్త భరత్ కుమార్, 25 సం:లు, ఆరె,కాసిపేట, అను ఆమె తన భర్తతో మనస్పర్ధలు వచ్చి తనకు తెలిసిన వారి ఇంట్లో తిలక్ నగర్, మంచిర్యాలలో ఉంటు క్యాటరింగ్ పని చేసుకుంటు ఉంటుంది. గత కొంత కాలంగా కులుమల్ల భాస్కర్ మేడ మనుతతో సన్నిహితంగా ఉంటూ ఆమెతో శారీరక సంబంధం పెట్టుకొని వచ్చిన జీతం ఆమెకు ఇస్తూ ఇంట్లో కూడా సరిగా చూసుకోకపోవడముతో, అతనికి ఎంత చెప్పిన మాట వినటం వినకపోవడముతో, భాస్కర్ లో మార్పు రావలంటే మమతను దూరం చేయాలనే ఉద్దేశ్యముతో భాస్కర్ య్నెక్క అక్క యగు నర్మద మరియు రఘు కలిసి పథకం రచించి నర్మద యొక్క తండ్రి రాయలింగు, బావ వెంకటేష్ తో కలిసి మనుతను హత్య చేయడానికి నిందితుడు వేల్పుల కళ్యాణ్ రూ: 5 లక్షలకు డీల్ మాట్లాడుకున్నారు. మొదట సుమారు 60 వేల రూపాయల వరకు కళ్యాణ్ కు ఇచ్చారు. కళ్యాణ్ పథకం ప్రకారము మనుత ఫోన్ నెంబరు తీసుకొని ఒక వారం రోజులు ఆమెను అనుసరించి, ఆమెతో పరిచయము పెంచుకొని, ఆమె అవసరాలకు డబ్బులు ఇచ్చి మచ్చిక చేసుకొని అదె క్రమములో సెల్పు డ్రైవింగ్ కారు కిరాయికి తీసుకొని, తేది. 25-01-2025 రోజున ఆమెను నమ్మించి బయటకు తీసుకువెళ్లడానికి సాయంత్రము 4.30 గంటల ప్రాంతములో మమత మరియు ఆమె 4 సం:ల కొడుకును కారులో ఎక్కించుకొని రాత్రి పదేవరకు మంచిర్యాలలోనే తిప్పుతు, సాయంత్రము 6.00 గంటల ప్రాంతములో కారులోనే కత్తితో మెడపై పొడిచి, నైలాన్ తాడుతో గొంతు బిగించి హత్య చేసి, నర్మద వాళ్లను పిలిపించి శవమును చూపించి రూ: 4,00,000/-లు తీసుకొని అదేరోజు రాత్రి కారులో బయలుదేరి మంచిర్యాల నుండి లక్షెట్టిపేట, ధర్మపురి, జగిత్యాల మీదుగా వచ్చి రాత్రి సుమారు 11.00 నుండి 11.30 గంటల మద్యలో మమత శవాన్ని కురిక్యాల శివారులో రోడ్డు ప్రక్కన పడేసి బాబును తీసుకొని హైద్రాబాద్ పారిపోయాడు.

# కేంద్ర బ్యాడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల మహా ధర్నా

## - ప్రజాసంఘాల ఐక్యవేదిక (సీఐటీయూ.రైతు సంఘము.వ్యకస )



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.** ప్రజాసంఘాల ఐక్యవేదిక (సీఐటీయూ.రైతు సంఘము.వ్యకస )ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 తేదీన ఇంద్ర పార్క్ లో మహాధర్న ను అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ను సవరించి మార్చిలో పెట్టబోతున్న తెలంగాణ బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత నివ్వాలని కోరుతూ చేపట్టబోతున్న ఈ ధర్నాకు కార్మికులకు, రైతులకు, ప్రజలకు, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజనంకార్మికులు ఐకేపీ. అసంఘటిక కార్మికులు ఇట్టి మహా ధర్నాకు అన్ని రకాల కార్మికులు ఇంద్రపార్క్ కు తారీలిరావాలన్నారు. మార్చిలో జరిగే బడ్జెట్లో అన్ని రకాల కార్మికులకు కనీస వేతన 26,000 ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమానికి బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవరిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాల పైన అఖిలపక్షంతో ఢిల్లీలో ధర్నాల ద్వారా కేంద్రంపై ఒత్తిడి పెంచవచ్చు కానీ ఇవేమీ చేయకుండా తెలంగాణ నుండి బిజెపికి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది లోక్ సభ సభ్యులు ఉన్న రాష్ట్రం పట్ల బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి కేంద్ర బిజెపి సర్కార్ను బోనులో నిలబెట్టి ప్రజ క్షేత్రంలో ఎండబెట్టడం ద్వారానే రాష్ట్రానికి నిధులు రాబట్టడం సాధ్యమవుతుందన్నారు. అందుకు రాష్ట్రంలో అందరినీ కలుపుకోనీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కూడా సంక్షేమ పథకాలను తగిన విధంగా కేటాయింపులు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, కర్షక, పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నది కావున రేపు జరగబోయే నిరసనలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలు తరలిరావాలని పిలుపునిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరం, వ్యాకాశ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సీఐటీయూ జిల్ల ఉపాధ్యక్షుడు కే రాజనర్సు, ఎస్ ఎఫ్ ఐ జిల్ల అధ్యకులు ముధం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ శవమును గుర్తించిన విధానము

ఇట్టి గుర్తు తెలియని మహిళ శవము యొక్క ఫోటోలను సోషయ్ మిడియా, ప్రింటు మీడియా, ఎలాక్ట్రానిక్ మీడియా ద్వార పంపించడము జరిగింది. తేది. 29-01-2025 రోజున సోషల్ మీడియాలో వార్త చూసి చనిపోయినది తన చెల్లె మేడ మమత అని చౌదర ఉమాదేవి అను ఆమె గంగాధర పోలీస్ స్టేషన్కు వచ్చి చెప్పగా ఆమెను కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలలోని మార్చ్యూరి గదిలో గల ఇట్టి గుర్తు తెలియని శవము చూపించగా, ఆమె గుర్తు పట్టి ఆమె తన చెల్లె మేడ మమత %ఓ/శీ% భరత్ కుమార్, 25 సం:లు, ఆరె %వీ/ూ% కాసిపేట అని కాని ప్రస్థుతము మంచిర్యాలలో ఉంటున్నట్లు తెలిపినాది. అలాగే మంచిర్యాలలో ఆమె బంధువులు కూడ లోకల్ న్యూస్లో ఇట్టి వార్త చూసి వారు కూడ కరీంనగర్కు వచ్చి ముతురాలు తేది. 25-01-2025 రోజున సాయంత్రము 4.00 గంటల ప్రాంతములో తన 4 సం:ల బాబును తీసుకొని కిరాణం షాపు వెల్లి వస్తానని చెప్పి వెల్లి తిరిగిరాలేదని తెలిపినారు. వారు ఇచ్చిన సమాచారముతో పై అధికారుల ఆదేశాల మేరకు చొప్పదండి సి.ఐ గారి బృందము తిలకనగర్, మంచిర్యాల వెల్లి మృతురాలు ఉంటున్న లోకాలిటిలో సి.సి పుటేజిలు చూడగా అట్టి ఎరియాలో గల మూన్ లైట్ బార్ రెస్టారెంట్ వద్ద గల సి.సి కెమెరాలో మృతురాలు తన కొడుకును తీసుకొని సిల్వర్ కలరు షిప్టు డిజైర్ కారులో ఎక్కినట్లు గుర్తించడము జరిగింది. వెంటనే అధునిక టెక్నాలజీతో కారు నెంబరు గుర్తించి, దాని ద్వార అట్టి సెల్ఫ్ డ్రైవింగ్లో నేరస్థుడు కారు కిరాయికి తీసుకున్నట్లు మరియు నేరస్థుడు చైన్నైలో ఉన్నట్లు గుర్తించి పై అధికారుల ఆదేశాల మేరకు చొప్పదండి సి.ఐ గారు, గంగాధర యస్.ఐ గారు తన సిబ్బందితో ఒల ప్రత్యేక బృందంగా ఏర్పడి చెన్నైకు వెళ్లగా, అక్కడ ఒక హెూటల్లో ఉన్న నేరస్థుడు, మృతురాలికొడుకును విడిచిపెట్టి పారిపోయినారు. పోలీసు వారు అట్టి బాబును తీసుకొని వచ్చి బాబును మృతురాలి ఆత్త, మానులకు అప్పగించడము జరిగింది.నేర పరిశోదనలో భాగంగా తేది. 05-02-2025 రోజున నుద్యాహ్నం 3.00 గంటలకు చొప్పదండి సి.ఐ గారు మరియు యస్ .ఐ గంగాధర గారు తను సిబ్బందితో గంగాధర నుండలము వెంకటాయపల్లి స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ నిందితుడు: నేల్పుల కళ్యాణ్ %ం/శీ% పోచముట్లు, 20 సం:లు, మాదిగ %తీ/శీ% సుభాష్నగర్, లక్షెట్టిపేట అనునతనికి అదుపులోకి తీసుకోవడము జరిగింది.

# కమలాపూర్ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

## - అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి ఇందుర్తి జానకి రామారావు
## - 108 కళాశాలతో ఘటాభిషేకం
## - దివ్య పడిపూజ మహెూత్సవానికి హాజరైన భక్తులు





**కమాలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి6)**కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఆలయ పూజారి ఇందుర్తి జానకి రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం గణపతి హెూమం, అష్టోత్తర పూజలు, 108 కళాశాలతో ఘటాభిషేకం నిర్వహించి అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం నిర్వహించగా, సాయంత్రం దివ్య పడిపూజ మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేదమంత్రోత్సవంల నడుమ అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి పడిపూజ మహెూత్సవాన్ని కొనసాగించారు. పలు రకాల అభిషేకాలు నిర్వహించి అయ్యప్పను పూజించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో భోజనాలు చేసి స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తవుటం కరుణాకర్, మౌటం కుమారస్వామి, భూపతి శివశంకర్, విద్యాసాగర్, జక్కు కృష్ణమూర్తి, సదాచారి, సమ్మయ్య గౌడ్, సుధాకర్, నంగునూరు సాగర్, చీరాల సాంబయ్య, నాగేందర్, రాజేశం, హరి, నరేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరి మృతి

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:** -ఆటోను ఢీకొన్న లారీ ఇద్దరు మృతి చెందిన ఘటన నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ వద్ద చోటు చేసుకుంది. మాక్లూర్ కి చెందిన షేక్ ఫర్వాన్(24) షేక్ ఇంతియాజ్(22) ఆటోలో వెళుతుండగా లారీ ఢీ కొట్టింది. దీంతో వారు ఇద్దరు తీవ్రంగా గాయపడి ఘటన స్థలంలోనే మృతి చెందారు. దీంతో లారీ డ్రైవర్ అక్కడనుండి పరారయ్యాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేష్ కుమార్ తెలిపారు.



# నేరము: హత్య (సుపారి/ కాంట్రాక్ట్ మర్డర్)

ముతురాలు: మేడ మమత %ం/శీ% భరత్ కుమార్, 25 సం:లు, ఆరె %తీ/శీ% కాసిపేట, ప్రస్థుతము:తిలక్ నగర్, మంచిర్యాల

నేరస్థులుజి1). వేల్పుల కళ్యాణ్ %ం/శీ% పోచమల్లు, 26 సం:లు, మాదిగ %తీ/శీ% సుభాష్నగర్, లక్షెట్టిపేట, 2). గుంపుల రఘు %ం/శీ% బుచ్చిలింగు, 27 సం:లు మాల %తీ/శీ% మిట్టపల్లి, మం:లక్షెట్టిపేట,3). కులుమల్ల నర్మదా %ఎ/శీ% రాజలింగు, 23 సం:లు, మాల %తీ/శీ% రామక్రిష్ణపూర్4). బండ వెంకటేష్ %ం/శీ% రాజయ్య, 32 సం:లు, మాల %తీ/శీ% కొత్తపేట, మం: ఎండపల్లి,5). కులుమల్ల రాజలింగు %ం/శీ% బుచ్చయ్య, 65 సం:లు, మాల %తీ/శీ% రామక్రిష్ణపూర్తేది. 27-01-2025 రోజున గంగాధర మండలము కురిక్యాల గ్రామ శివారులోని యస్.ఆర్. యస్.పి కెనాల్ సమీపములో కరీంనగర్- జగిత్యాల హైవే రోడ్డు ప్రక్కన వయస్సు సుమారు 25-30 సంవత్సరములు గల ఒక గుర్తు తెలియని ఆడ మనిషి శవము పడిఉన్నాదని తెలియగానే యస్.ఐ గంగాధర జి. నరెందర్ రెడ్డి గారు మరియు చొప్పదండి సి.ఐ. ఆర్. ప్రకాష్ గౌడ్ గారు సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా ఆడ మనిషిని గొంతు నులిమి, మెడ వెనుక భాగములో పదునైన ఆయుధముతో పొడిచి చంపినట్లు నిర్ధారించి హత్య కేసుగా నమోదు చేయనైనది.

**గుర్తు తెలియని మహిళ శవమును గుర్తించిన విధానము**

ఇట్టి గుర్తు తెలియని మహిళ శవము యొక్క ఫోటోలను సోషయ్ మిడియా, ప్రింటు మీడియా, ఎలాక్ట్రానిక్ మీడియా ద్వార పంపించడము జరిగింది. తేది. 29-01-2025 రోజున సోషల్ మీడియాలో వార్త చూసి చనిపోయినది తన చెల్లె మేడ మమత అని చౌదర ఉమాదేవి అను ఆమె గంగాధర పోలీస్ స్టేషన్కు వచ్చి చెప్పగా ఆమెను కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలలోని మార్చ్యూరి గదిలో గల ఇట్టి గుర్తు తెలియని శవము చూపించగా, ఆమె గుర్తు పట్టి ఆమె తన చెల్లె మేడ మమత %ఓ/శీ% భరత్ కుమార్, 25 సం:లు, ఆరె %వీ/ూ% కాసిపేట అని కాని ప్రస్థుతము మంచిర్యాలలో ఉంటున్నట్లు తెలిపినాది. అలాగే మంచిర్యాలలో ఆమె బంధువులు కూడ లోకల్ న్యూస్లో ఇట్టి వార్త చూసి వారు కూడ కరీంనగర్కు వచ్చి ముతురాలు తేది. 25-01-2025 రోజున సాయంత్రము 4.00 గంటల ప్రాంతములో తన 4 సం:ల బాబును తీసుకొని కిరాణం షాపు వెల్లి వస్తానని చెప్పి వెల్లి తిరిగిరాలేదని తెలిపినారు. వారు ఇచ్చిన సమాచారముతో పై అధికారుల ఆదేశాల మేరకు చొప్పదండి సి.ఐ గారి బృందము తిలకనగర్, మంచిర్యాల వెల్లి మృతురాలు ఉంటున్న లోకాలిటిలో సి.సి పుటేజిలు చూడగా అట్టి ఎరియాలో గల మూన్ లైట్ బార్ రెస్టారెంట్ వద్ద గల సి.సి కెమెరాలో మృతురాలు తన కొడుకును తీసుకొని సిల్వర్ కలరు షిప్టు డిజైర్ కారులో ఎక్కినట్లు గుర్తించడము జరిగింది. వెంటనే అధునిక టెక్నాలజీతో కారు నెంబరు గుర్తించి, దాని ద్వార అట్టి సెల్ఫ్ డ్రైవింగ్లో నేరస్థుడు కారు కిరాయికి తీసుకున్నట్లు మరియు నేరస్థుడు చైన్నైలో ఉన్నట్లు గుర్తించి పై అధికారుల ఆదేశాల మేరకు చొప్పదండి సి.ఐ గారు, గంగాధర యస్.ఐ గారు తన సిబ్బందితో ఒల ప్రత్యేక బృందంగా ఏర్పడి చెన్నైకు వెళ్లగా, అక్కడ ఒక హెూటల్లో ఉన్న నేరస్థుడు, మృతురాలికొడుకును విడిచిపెట్టి పారిపోయినారు. పోలీసు వారు అట్టి బాబును తీసుకొని వచ్చి బాబును మృతురాలి ఆత్త, మానులకు అప్పగించడము జరిగింది.

# విద్యార్థుల ఇంటి తలుపు తట్టిన కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 06**పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం సాధించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు "విద్యార్థుల ఇంటి తలుపు తట్టే" కార్యక్రమాన్ని సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెంలో ప్రారంభించారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థి వసతి గృహంలో బుధవారం రాత్రి బస చేసిన కలెక్టర్ అక్కడి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి ప్రేరణ కలిగించారు .విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే నిద్రపోయారు. మరుసటి రోజు గురువారం తెల్లవారుజామున 5 గంటలకే మూడు కిలోమీటర్ల దూరంలోని చిన్న పల్లెటూరు చేరుకున్నారు.విద్యా స్థాయిలో 'సి' గ్రేడ్ ఆ ఉన్న దేవరకొండ భరత్ చంద్ర అనే విద్యార్థి ఇంటికి వెళ్లారు.అతని ఇంటి తలుపు తట్టారు.తాన్ను కలెక్టర్ అని పరిచయం చేసుకొని విద్యార్థితో, అతని తల్లితో మాట్లాడారు.50 రోజులపాటు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే పదో తరగతిలో ఉత్తీర్ణుడయ్యే అవకాశం ఉందని వివరించారు.విద్యార్థి పోషకాహార లోపంతో బలహీనంగా ఉండడాన్ని గుర్తించి అతని పోషణ కోసం నెలకు 5000 రూపాయలు చొప్పున తన సొంత డబ్బులు అందిస్తానని ప్రకటించి అప్పటికప్పుడే డబ్బులు అందజేశారు. విద్యార్థి చదువుకునేందుకు స్టడీ చైర్,స్లాంకు,రాత పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించారు.పంచాయతీ కార్యదర్శి సుభాస్ కు విద్యార్థి చదువును,అతని అవసరాలను పర్యవేక్షించాలని బాధ్యత అప్పగించారు.



# తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో జక్కుల పాల్గుణ జన్మదినం

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక)**ఈరోజు సాయంత్రం కొత్తగూడెం పట్టణంలోని జనం న్యూస్ కార్యాలయం నందు సుజాతనగర్ వాస్తవ్యులైన, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు మరియు తెలంగాణ పత్రిక రిపోర్టర్ అయిన జక్కుల పాల్గుణ 48వ జన్మదిన0 తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో జక్కుల పాల్గుణ కు శాలువాలతో సన్మానం పూలే బోకె లతో ఆహ్వానిస్తూ 48 జన్మదినాన్ని కేక్ కట్ చేసి అనంతరం స్వీట్ల పంపిణీ తో ఘనంగా జరిపారు అనంతరం అధ్యక్షులు అయిన కురుమళ్ళ శంకర్ మాట్లాడుతూ జక్కుల పాల్గుణ సమాజానికి సేవ చేయాలనే తలంపుతో జర్నలిజం వృత్తిని ఎన్నుకోవడం అలాగే ఈ వృత్తిలో సమాజానికి ఎంతో ఉపయోగపడతాడని దినదినం అభివృద్ధి చెందుతూ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా హర్షనీయమని



పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరాట టి జే ఎం యు నాయకులు కొప్పుల రమేష్,,కత్తి బాలకృష్ణ మహేష్ సంపత్ ప్రేమ్ సతీష్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పొందాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 06**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యదాద్రి భువనగిరి మరియు అనంతారం మహాత్మా జ్యోతిబ పులే తెలంగాణ బి.సివెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత విద్యార్థులకు బాలల హక్కులు,లీగల్ సర్వీసెస్ యూనిట్ చిల్డ్రన్, మాదక ద్రవ్యాల వలన దుష్పలితాలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులతో తమ హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను పొందగలుగుతారని అభిప్రాయపడ్డారు పి.ఓ.ఎస్. హెచ్. చట్టంపై ఉపాధ్యాయులు,సిబ్బందికి అవగాహన కల్పించారు. పాఠశాలలో వసతులు, భోజనము పరిశీలించి మాధవి లత సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.గురువారం నాడు జిల్లా వ్యాప్తంగా సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవలను సమీక్షించి తగు సూచనలు చేశారు.



# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.** కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రములో ని గ్రాపంచాయతీ ఆవరణలో గురువారం మల్లారెడ్డి నారాయణ మాల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, బిబిపేట సీనియర్ రాజకీయ నాయకుడు సుతారి రమేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ విభాగం, జనరల్ సర్జరీ విభాగం, ఎముకలు, కీళ్లకు సంబంధించిన విభాగం, ప్రసూతి, మహిళలకు సంబంధిత వ్యాధుల విభాగం, చిన్నపిల్లల విభాగం, చెవి, ముక్కు, గొంతు విభాగం, కంటి విభాగం, ఛాతి వ్యాధుల విభాగం, దెర్మటాలజి, రేడియాలజీ అండ్ లే ప్రసి విభాగం, మానసిక వ్యాధులకు భాగం, ఉచిత లెన్సు, ఉచిత కాన్పులు, ఉచిత శాస్త్ర చికిత్సలు మా హాస్పిటల్ లో చేరిన వారికి ఉచితంగా ఈ సేవలు అందించబడుతుందనీ గైనకాలజిస్ట్ డాక్టర్ నందిని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ జరీనా, నర్సింగ్ స్టాఫ్ సునీత స్నేహిత ఫార్మసిస్ట్ దేవదాస్ కాంప్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.**గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ పనులు, మొక్కలకు వాటరింగ్, భవన నిర్మాణ పనులకు అనుమతులు, ఇంజనీరింగ్ పనులు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటిపన్ను వసూళు,, గత ఎరియర్స్, లను వసూళ్లు చేయాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు డిమాండు మేరకు పన్నుల వసూళ్లు చేయాలని అన్నారు. రోజువారీ వసూళ్ల వివరాలు బిల్ కలెక్టర్ల వారీగా నివేదికలను ప్రతీ రోజు సాయంత్రం 6 గంటలకు తనకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ లు పన్నుల వసూళ్లపై రోజువారీ బిల్ కలెక్టర్ల వారీగా సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా నీటి చార్జీలు వసూలు చేయాలనీ తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలకు ప్రతీ రోజూ ఉదయం 5 గంటలకు పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉండాలని, అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ నిర్వహించాలని తెలిపారు. శానిటరీ వర్కర్లకు గ్లౌసెస్, ఇతర వస్తువులు సమకూర్చాలని తెలిపారు. రోజు వారీ నివేదికలు ఉదయం 7 గంటలకు నివేదికలు సమర్పించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ లు క్షేత్ర పర్యటనలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేయాలని, పాత వాటికి మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. వేసవి కాలంలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని అన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వైకుంఠ ధామల నిర్వహణ, ఎనిమల్ బర్త్ సెంటర్ ల నిర్వహణ చేపట్టాలని అన్నారు. మున్సిపల్ ఆధీనంలోని దుకాణాల సముదాయంలోని అద్దెలు వసూళు,, చేయాలనీ తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించిన ఆన్ లైన్ అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# దేశంలోనే చారిత్రకాత్మక నిర్ణయం కులగణన

## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్
## బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అంకెల గారడి చేస్తున్నాయి
## ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు





**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక )**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక , విద్య, ఆర్థిక , ఉపాధి , రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని , బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయటం ఆనందదాయకమని , సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించాలని కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు . బీసీ లందరికీ సమాజంలో సముచితమైన స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు . దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని , రాహుల్ గాంధీ చూసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు . రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలతో పాటు ,మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు . విద్యా , ఉపాధి , రాజకీయాలు అనే తేడా లేకుండా అన్ని రంగాలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల ను స్వాగతిస్తున్నామని ఆయన అంటూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి , కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ , నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్ , పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమయ్య , జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ , చంద్రుగొండ మండల అధ్యక్షులు వై. శివ , ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ , ఓరుగంటి శీను , బీరెల్లి భద్రం , సంగు యాలాద్రి , దావతు తదితరులు పాల్గొన్నారు .

# హజరత్ సయ్యద్ నిజాం షాహిద్ ఉర్సు -ఎ-షరీఫ్ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న
## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి





తెలంగాణ పత్రిక /నందిగామ, ఫిబ్రవరి 6:నందిగామ మండలం చేగూరు గ్రామంలోని హజరత్ సయ్యద్ నిజాం షాహిద్ దర్గాలో ఉర్సు -ఎ-షరీఫ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు కేశంపేట మండలం మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాల్లో ప్రత్యేక ప్రార్థనలు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మత పెద్దల ఆశీర్వాదం పొందారు. మత పెద్దలు చేసిన ప్రత్యేక ప్రార్థనల ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఉర్సు ఉత్సవాల ప్రాముఖ్యత,ఉర్సు అనేది ఔలియాల విసాల్ (అల్లాహ్‌తో ఏకత్వం) పురస్కరించుకుని జరుపుకునే పవిత్ర ఉత్సవం అని ఎమ్మెల్సీ అన్నారు. సమా క్వాని (ఖవ్వాలీ) ప్రదర్శనలు, మతపరమైన ప్రత్యేక ప్రార్థనలు ఉర్సు ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. సోదర భావాన్ని పెంపొందించే ఉత్సవంగా ఉర్సు గుర్తింపు పొందింది అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ అశోక్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, చేగూరు ఉప సర్పంచ్ సురేష్, నర్సప్పగూడ ఉప సర్పంచ్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్, జంగిలి కుమార్, మంకాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవం ద్వారా మతసామరస్యంతో పాటు సామాజిక ఐక్యత పెరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# నిరుత్సవ పడవద్దుమాదిగ మాదిగ ఉప కులాలకు విజ్ఞప్తి






**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 6**వేల గొంతుక లక్ష డప్పులుతో శుక్రవారం రోజున హైదరాబాదులో నిర్వహించనున్న కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వాయిదా వేస్తున్నామని ప్రకటించడంతో మండలంలోని వివిధ గ్రామాలలోమాదిగ ,ఉప కులాలు నిరసన పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ నిరుత్సాహ పడకూడదు అని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలం, వివిధ గ్రామాల ప్రజలు సహకరించాలని మంద కృష్ణ మాదిగ ఆయన ఆదేశాలు, సూచనల మేరకు పనిచేయాలని అన్నారు. దండోరా వేసి అంబేద్కర్ కు పూలమాల వేసి ఎప్పుడు సమయాన్ని కేటాయిస్తారు తెలుసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. వివిధ గ్రామాలలో డబ్బు చప్పులతో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన రాసిన రాజ్యాంగబద్ధంగా ఉన్న ఎస్సీ మాదిగ ఉపకులాల రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్నరని అంతేకాకుండా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.

# పదవ తరగతి విద్యార్థుల మేలుకొలుపు కార్యక్రమం



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక**జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల ప్రకారం డిఈఓ కందుల నారాయణ సూచనల మేరకు గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను మేలుకొలిపే కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల్లోపు వారి ఇండ్లకు చేరుకొని విద్యార్థుల యొక్క స్టడీ ప్లాన్ గురించి తెలుసుకుంటూ తల్లిదండ్రులకు సూచనలు తెలియజేశారు. రాంపూర్ తండాలోని రమావత్ గౌతం ఇంటికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి తో ఉపాధ్యాయుడు పలుగుల సతీష్ కుమార్, తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం సాయిరాం ఇంటిని మండల విద్యాధికారి మారతితో కలిసి ఉపాధ్యాయుడు విశ్వేశ్వరరావు, మంచి రోనిమామిళ్ల గ్రామానికి చెందిన తాడికొండ మధు గౌడ్ ఇంటికి ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, బిలియా నాయక్ తండాకు చెందిన భూక్య వెంకటేష్ ఇంటికి ఉపాధ్యాయుడు పెద్ది బిక్షమయ్య, పెద్ద తండా లోని బానోతు శివ నాయక్ ఇంటికి బాశెట్టి విష్ణు, తుర్కపల్లిలోని బండారి భరద్వాజ్ ఇంటికి బండి మధుకర్ ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉదయం, సాయంత్రం విధిగా చదివే ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

## జిల్లా విద్యాధికారి రాధాకిషన్



**వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందంతో సమావేశాలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అధ్యాపక బృందం ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షల్లో విద్యార్థులు టెన్ జిపిఏ వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**నల్లబెల్లి ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక)**నల్లబెల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ ను వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు గుడుంబా నిర్మూలన యువత డ్రగ్స్ ,మొబైల్ ఫోన్ వాడకం వల్ల ప్రజలకు నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి శాంతి భద్రతలు కాపాడాలని పోలీస్ శాఖ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆర్బివిఆర్ఆర్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులు



**తుర్కపల్లి, ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక )**తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామాన్ని ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులు గురువారం సందర్శించారు. వన్డే హార్ట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతులకు, ప్రజలకు సృజనాత్మక ఆలోచనల గురించి అవగాహన కార్యక్రమాన్ని అనిలజ బూసి రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, అండ్ ఐ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించారు. కావ్య ,శ్రావణి లు అరటి తోటల వలన అనేక ప్రయోజనాలు కలవని వాటి ఉపయోగాల గురించి వివరించారు. గాయత్రి, శోభారాణి, భూమి, హరిత లు సేంద్రియ ఎరువు ఆవు పేడతో తయారు చేయు విధానాన్ని వివరించారు. జ్యోత్న ,అఖిల, సాధన, మనోజ్ఞ లు తేనెటీగల పెంపకం, తేనెను సేకరించి దాని వలన కలిగే ఉపాధి అవకాశాలను, మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. హేమ కుంకుడుకాయ, ఆముదాలు అలోవెరా జెల్ ను ఉపయోగించి రసాయనిక రహిత షాంపూల ఉత్పత్తి గురించి వివరించారు. వర్షిక, తృప్తి ,చందన, హర్షిత లు సోషల్ మీడియా అప్లికేషన్ గురించి గ్రామస్తులకు వివరించారు.

# మోడల్ స్టూడెంట్స్ కు'ఎస్సై' కౌన్సిలింగ్..



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 6:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 10వ,తరగతి ఇంటర్నెట్ బాలబాలికల తో ఎస్సై రమేష్ బాబు సంబంధిత పాఠశాలలో గురువారం ప్రత్యేక సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తప్పుడు మార్గాల వైపు చూడవద్దని,ఎంచుకున్న లక్ష్యాలను సాకారం చేసేందుకు చదువుల్లో రాణించాలని ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొందరి స్టూడెంట్స్ పై తనకు సమాచారం ఉందని వారు ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ సర్జరీ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అందజేత..

## -45 వ సారి రక్తదానం చేసిన
## సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శాంత కు నిమ్స్ వైద్యశాల హైదరాబాదులో బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి 45 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతిరోజు చాలామంది రక్తం కోసం సంప్రదించడం జరుగుతుందని వారందరికీ సకాలంలో రక్తాన్ని అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలని ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సంతోష్ రెడ్డి కి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజే శారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

# సమయానికి హాజరుకాని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:-** సమయానికి పాఠశాలకు హాజరుకాని నలుగురు ఉపాధ్యాయులకు డి ఈ ఓ అశోక్ షోకాజ్ నోటీసులను అందజేశారు. గురువారం నగరంలోని వినాయక నగర్ ప్రాథమి కోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పద్మావతి, భారతి, విజయశాంతి, కరుణ నలుగురు టీచర్లు సమయానికి పాఠశాలకు రాకపోవడంతో తాఖీదు జారీ చేశారు. అలాగే ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాల సమయానికి హాజరుకావాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

# స్ఫూర్తి... ప్రజా జర్నలిస్ట్ ఆర్.సత్యనారయణ

**- ఒక ధైర్యం.. మంచి ఆత్మీయుడు**
**- ప్రజా సంఘాలు, జర్నలిస్టుల నివాళులు**

**సిద్దిపేట, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):** ఆర్ ఎస్ అర్ ఒక ధైర్యం... సాహెసాసాపతి...త్యాగ శీలిఆర్.సత్యనారాయణ సార్ మాకొ ధైర్యం.. సాహెసొపెతి అటు జర్నలిస్టుగా...రాజకీయ నాయకుడిగా మరింత ఉన్నత స్థాయికి ఎదగక ముందే అధికారాన్ని పదవులను అనుభవించకుండానే అన్నిటిని త్యాగం చేసాడని పలువురు జర్నలిస్టులు,సామాజిక కార్యకర్తలు నివాళులు అర్పించారు. మాజీ యంఎల్సి ఆర్.సత్యనారాయణ సంతాప సభ గురువారం సాయంత్రం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆర్ ఎస్ ఎన్ మిత్రులు, సామాజిక ప్రజా సంఘాల అధ్వర్యంలో పొచబోయిన శ్రీ హరి యాదవ్ అధ్యక్షతన జరిగింది. సినియర్ జర్నలిస్టు అంజయ్య మాట్లాడుతూ ఆర్.సత్యనారాయణ వివిధ రంగాలలో ప్రతిభ కనపర్చిన జర్నలిస్టు అని కొనియాడారు. అకాలం లో పోలీసులు, నక్సలైట్ ల మధ్య ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాడన్నారు.నాటి వ్యాపార వేత్తలు నేటి కార్పొరేట్ ల కథలను ప్రజలకు అందించాడన్నారు. సినియర్ జర్నలిస్టు తోట ఆశోక్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా వార్తలు రాసేటప్పుడు మాకు ఒక ధైర్యమన్నారు. ఫొకస్ పేరుతోఅనేక కథనాలను రాశాడన్నారు. నక్సలైట్ ల అరెస్టు ల వార్తలను రాత్రి సమయంలో సైతం వార్త వేసి అనేక మంది ప్రాణాలను కాపాడన్నారు. జర్నలిజం రంగంలో ఉన్నత స్థాయికి ఎదెగె వడన్నారు. రాజకీయాలలో కి వెళ్ళి పదవిని అనుభవించకుండానే అమరత్వం పొందారన్నారు. జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ సమాజంలో దారి వేస్తు సత్యనారాయణ సార్ స్ఫూర్తితో నింపాడన్నారు. జర్నలిస్టు ల పై పోలీసులు నిర్భంధాలను దిక్కరిస్తు జర్నలిస్టు ల మరణ వాంగ్మూలాన్ని ప్రపంచానికి చాటడన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పక్షనా ప్రజల కోణంలో సత్యనారాయణ అనేక వార్తలు రాశాడన్నారు. ప్రాంతీయ అసమానతలను ప్రశ్నించాడన్నారు.
తెలంగాణ ఉద్యమం లో ఎమ్మెల్సీగా గెలిచి ఒక సంవత్సరానికి రాజీనామ చెశాడన్నారు. రాజీనామా చెసిన సత్యనారాయణ కు తగిన గౌరవం ఇవ్వలేదన్నారు. తెలంగాణ ఉద్యమం లో ఎత్తుగడలతో



పని చేశాడన్నారు. పండుగలకు ప్రత్యామ్నాయ సంస్కృతి తో ఉద్యమానికి తానొక బలమన్నారు.రాజకీయాలలో నిరాశకు గురయ్యడని,వెలి వెశారన్నారు. ఈ సంతాప. సభలో జెఎసి నేత పాపయ్య, జర్నలిస్ట్ నేత రాజిరెడ్డి , మరసం జిల్లా అధ్యక్షుడు సిద్దంకి యాదగిరి, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, టీఎస్జీవో స్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కాంత్, భీమ సేన, మెట్ల శంకర్, దుబాషి సంజీవ్, వేణు, భీమ్ శేఖర్, బోయ శ్రీనివాస్, బోయ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా నవీన్ నియామకం

**కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6**.కోటగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా ఏముల నవీన్‌ను నియమిస్తూ జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తర్వులు జారీ చేసింది.ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల్లోని పలు మండలాల పార్టీ అధ్యక్షులను నియమించిన బీజేపీ పార్టీ కోటగిరి మండల అధ్యక్షుడిగా రెండవ సారి కోటగిరి మండల కేంద్రానికి చెందిన ఏముల నవీన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేయగా రెండవ సారి తనను మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవటంపై పార్టీ పెద్దలకు ఏముల నవీన్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో మరోసారి తనకు మండల అధ్యక్ష పదవి ఇచ్చిన పార్టీ పెద్దలు తనపై పెట్టుకున్న నమ్మకానికి పదింతలు పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఏముల నవీన్ చెప్పారు.



# ఉమెన్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ చైర్మన్ గా పోలు స్వప్న ఏకగ్రీవం

**- కంపెనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్న స్వప్న...**

చిగురుమామిడి,ఫిబ్రవరి06(తెలంగాణ పత్రిక):ఉమెన్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ ఆధ్వర్యంలో మానకొండూరు మండలం మార్కెట్ యార్డ్ లో గురువారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకృతి పర్యావరణ సంస్థ వ్యవస్థాపకురాలు మూగ జయశ్రీ,ప్రకృతి పర్యావరణ రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు,రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్,కంపెనీ సీఈవో చార్లెస్,కంపెనీ ఇంచార్జ్ రాచూరి అరుణాదేవి,పప్పు సమ్మయ్య,జిల్లా ఫిషరీ స్ డైరెక్టర్ జిల్లా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ఫిషరీస్ కూనచుల మహేందర్, ఫిషరీస్ అధ్యక్షులు శ్రీనివాస్, కులకాని మహేష్,గాడచర్ల శ్రీనివాస్,రాజమౌళి,ఎడవేని రామాంజనేయులు గట్టు శ్రీధర్ రజితల ఆధ్వర్యంలో కంపెనీ 5వందల



మంది సభ్యుల ఆధ్వర్యంలో చైర్మన్ తో పాటు 9మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చెందిన పోలు స్వప్న శ్రీనివాస్ ముదిరాజ్ చైర్మన్ గా ఏకగ్రీవంగా కున్నట్లు వివరించారు.తన ఎన్నికకు సహకరించిన 5వందల మంది సభ్యులకి స్వప్న శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# జూనియర్ కళాశాలను డి ఐ ఈ ఓ తనిఖీ

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:-** నిజామాబాద్ నగరంలోని కోట గల్లి గర్ల్స్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి (డి ఐ ఈ ఓ) రవికుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పరీక్ష కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమెరాలు పనిచేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా పరీక్షలు జరుగుతున్న మరికొన్ని కళాశాలలను ఆయన తనిఖీ చేశారు.



# అసమాన ప్రతిభ ప్రదర్శించిన పోలీసులు

మహిళ హత్య కేసును ఎంతో చాక చక్యంగా, నేర్పుతో మృతురాలి గుర్తించి తద్వార నిందితులను గుర్తించి, నిందితులను పట్టుకోవడములో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్వర్యములో అసమాన ప్రతిభ కనబర్చిన గంగాధర యస్.ఐ జీ. నరేందర్ రెడ్డి, గంగాధర హెడ్-కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ జంపయ్య, రామడుగు కానిస్టేబుల్ శ్రీధర్ మరియు ఐ.టి సెల్ కానిస్టేబుల్స్ ప్రదీప్, మహేందర్లను చొప్పదండి సి.ఐ శ్రీ ఆర్. ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.



# కోటగిరిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**కోటగిరి, తెలంగాణ పత్రిక** ఫిబ్రవరి 6కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉమ్మడి మండలాల మాల మహానాడు అధ్యక్షులు మిర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమం చేపడుతూ నిరాసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిర్జాపూర్ చిన్న సాయన్న మాజీ ఎంపీటీసీ సోన్ కాంబ్లే సాయిలు మాట్లాడుతూ..... మాలలపై చిన్నచూపు చూసిన సీఎం రేవంత్ రెడ్డి పై ప్రతీకారం తీర్చుకుంటామన్నారు .దేశంలో ని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువచ్చి ముందుగానే వర్గీకరణ చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. మందకృష్ణ మాదిగ మాటలు నమ్మి ఎస్సీ వర్గీకరణ పై ఆమోదం చేయడం పై మాల మహానాడు నాయకులు మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ చేయడం సబబు కాదన్నారు. ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి డౌన్ డౌన్, డౌన్ డౌన్, అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాల మహానాడు ఉపాధ్యక్షులు కాలే సాయిలు పోతంగల్ మండల గ్రామ అధ్యక్షుడు వీరేందర్ ఎత్తోండ మాల



మహానాడు గ్రామ అధ్యక్షుడు కోర్బా సతీష్,రాజ్ కుమార్ తుకారం కోటగిరి మోరే జీవన్ జంగం సాయిలు, పాల గంగారం, నాగేష్,వినోద్, నిమ్మల రమేష్ సత్యం టాక్లి సత్యపాల్ వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాల మహానాడు నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## దాహం తీరాలంటే..

# సరిహద్దు దాటాల్సిందే

ఆదోని :వేసవిలో ఏటా తాగునీటి సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. కానీ వర్షాకాలం మొదలైనా.. పల్లెలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పశ్చిమ ప్రాంతంలో గుక్కెడు నీటి కోసం గ్రామీణులు అల్లాడుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు చేతులెత్తేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఎవరైనా అడిగితే రోజు విడిచి రోజు తాగునీరు అందిస్తామని లెక్కలు చెబుతారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. కర్ణాటక గ్రామాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కొలువుదీరిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజల నీటి కష్టాలు తీరుతాయని జనం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతం ఎక్కువ శాతం ఎల్లెల్సీ కాల్వపై ఆధారపడి ఉంది. ఎల్లెల్సీకి నీరు బంద్ చేయడంతో సమస్య తలెత్తింది. తుంగభద్ర డ్యాం నీటి మట్టం పెరిగిన తర్వాత కాల్వకు విడుదల చేసే అవకాశం ఉంది. ఆదోని ఉమ్మడి డివిజన్‌లో 32 ఎస్ఎస్ ట్యాంకులు ఉన్నాయి. సుమారు ఎస్ఎస్ ట్యాంకుల్లో 50 శాతం దాక నీరు నిల్వ ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. గ్రామాల్లో బిందెడు నీటి కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి పథకాలు ఉన్నా.. నీరు అందడం లేదు. ఆదోని, ఆస్పరి, ఆలూరు, తుగ్గలి, కౌతాళం, పత్తికొండ, కోస్గి, మంత్రాలయం తదితర మండలాల్లో నీటి సమస్య నెలకొంది.



వర్షాకాలంవచ్చినా.. సమస్య తీరడం లేదు. ఆదోని మండలం సంతేకుడ్లూరు, పెద్దహరివాణం ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం హొళగుంద మండలం హెబ్బటం నుంచి అరకొర నీటిని సరఫరా చేస్తున్నారు. అరకొరగానే అందుతుండటంతో గ్రామస్థులు కర్ణాటకలోని బియ్యం సూగూరు, ఇటిక్యాల గ్రామాలకు నాలుగు కి.మీ. తాగునీటి కోసంవెళ్తున్నారు. ఆదోనిమండలం మండిగిరి పంచాయతీలో తాగునీటి సమస్య వేధిస్తోంది. వారం, పది రోజులకోసారి నీరు సరఫరా చేస్తున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఎలాంటి నీటి సమస్య లేదని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. శాశ్వత పరిష్కరం చూపడంలో విఫలమవుతున్నారు. డివిజన్‌లోని చాలా గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# నాలుగు నెలలుగా బేగంపేట జిపి సిబ్బందికి రాని వేతనాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి** 06దేవుడు కరుణించినా పూజారి వరమివ్వనట్టుగా బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది 4 నెలల వేతనాలు అందలేదు. బేగంపేట గ్రామానికి ప్రత్యేక అధికారినిగా వ్యవసాయ శాఖ ఏవో పద్మజ కొనసాగుతుండగా ఐదు రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల విడుదల కోసం సంబంధిత కార్యదర్శి ఏవో ను కలిసే ప్రయత్నం చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది.కార్యదర్శి దేవమని వేతనాల విడుదల కోసం అవసరమైన సంతకాల కై రైతు వేదిక కార్యాలయం వద్దకు వచ్చినప్పటికీ మోక్షం కలగలేదు.గురువారం ఏవో ను పంచాయతీ కార్యదర్శి కలిసినప్పటికీ సంతకాలు పెట్టలేదు.మిగతా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు రావడం తమకు రాకపోవడం పట్ల బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల నిర్మాణాన్ని కి సహకరించిన దాతకు సన్మానం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.**శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డిపాఠశాల నూతన భవన నిర్మాణానికి సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ని మర్యాదపూర్వకంగా సన్మానించిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి యాజమాన్యం కమిటీ అధ్యక్షులు డాక్టర్ శ్యాంసుందర్ రావు, సంచాలన సమితి అధ్యక్షులు బొడ్డు శంకర్, కార్యదర్శి ప్రతాప్ గౌడ్ , నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# 23 నెలలు.. రూ.1000 కోట్ల నష్టం



అద్దంకి : ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణ వాసులకు మంచినీరు.. 1.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు. రెండేళ్ల క్రితం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. వాటిని తిరిగి ఏర్పాటు చేయడంలో నాటి పాలకులు ఆసక్తి కనబరచలేదు. గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాల కోసమే గేట్ల గురించి పట్టించుకోలేదని నాటి తెదేపా నాయకులు ఆరోపించారు. వారి ఆరోపణలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో దెబ్బతిన్న రెండు గేట్లతో పాటు మెతకగా ఉన్న మిగిలిన గేట్లను మార్చేందుకు నీటిపారుదలశాఖ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో తయారైన నాలుగు గేట్లను అమర్చారు. మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరు నాటికి బిగిస్తామని చెబుతున్నారు. 2022 ఆగస్టు 31న మూడో నంబరు గేటు, 2023 జూన్ 6న రెండో నంబరు గేటు కొట్టుకుపోయాయి. ఈ కారణంగా జలాశయంలోని నీరు మొత్తం సముద్రం పాలైంది. పడవలు, వలలు, చేపలు మొత్తం కొట్టుకుపోయాయి. ప్రస్తుతం జలాశయం వెనుక నీరు లేకపోవటంతో ఖాళీ భూముల్లో నిర్వాసితులు పశుగ్రాసం సాగు చేస్తున్నారు. గుండక్లమ్మ జలాశయం ఆధారంగా సుమారు రెండు వేలమంది జాలర్లు చేపల వేట ఆధారంగా జీవనం సాగించారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన జాలర్లు కుటుంబాలతో సహా ఇక్కడే దీనిపై ఆధారపడ్డారు. ఒక్కో జాలరి సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి వల, పడవ ఏర్పాటు చేసుకున్నారు. ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవటంతో వారి పెట్టుబడి మొత్తం సముద్రం పాలైంది. చేసేది లేక వారంతా సొంత ప్రాంతాలకు తరలివెళ్లారు. స్థానికంగా ఉన్న జాలర్లు చేపలవేట వృత్తికి దూరమై కట్టెలు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరికొంత మంది దినసరి కూలీలుగా మారారు. 70 వేల ఎకరాల ఆయకట్టుకు రెండు పర్యాయాలు కలిపి 1.40 లక్షల ఎకరాలకు నీరు అందించడం అనేది రెండేళ్లుగా జరగలేదు. ఆయకట్టులోని భూములున్న రైతులు అధికశాతం వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాల్సి వచ్చింది. ఒంగోలు పట్టణానికి మంచినీటి సమస్య ఏర్పడింది. భూగర్భజలం అడుగంటడంతో పరివాహకంలోని రైతులు నీళ్లకోసం ఇబ్బందులు పడ్డారు. నష్టం అంచనా ఇలా..: ఒక్కో జాలరి చేపలు పట్టుకోవటం, విక్రయం ద్వారా నెలకు రూ.25 వేల వరకు ఆదాయం సమకూర్చుకుంటాడు. అలాగే ఆయకట్టులోని రైతులు ఒక్కొక్కరూ ఏడాదికి ఎకరాకు గరిష్ఠంగా రూ.30 వేల వరకు ఆదాయం సమకూర్చుకుంటున్నారు. ప్రస్తుతం జలాశయంలో నీరు లేకపోవటంతో కేవలం ఒక పంటకు మాత్రమే పరిమితమవుతున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఒక్కో రైతు సుమారు రూ.60 వేల వరకు నష్టపోయినట్లు లెక్కేస్తే మొత్తంగా 1.40 లక్షల ఎకరాలకు గాను రూ.840 కోట్ల వరకు నష్టపోయినట్లు స్థానికులు అంచనా వేస్తున్నారు.

# నేడు కారేగాంలో ఉచిత వైద్య శిబిరం




పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6. పోతంగల్ మండలంలోని కారేగా గ్రామంలో నరహరి రవి హెల్త్ ప్లస్ ఫార్మసీ అండ్ మెడికల్ వారి ఆధ్వర్యంలో కోటగిరి సంజీవని హాస్పిటల్ వైద్య బృందం ( డాక్టర్లతో ), చేత ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని నరహరి రవి పాత్రికేయులతో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామాల వారు గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని గ్రామస్తులకు కోరారు.ఈ శిబిరంలో బిపి జ్వరాలు టైఫాయిడ్ హస్తమా థైరాయిడ్ నరాల వ్యాధులు కీళ్ల నొప్పులకు వాతములకు ఉచితంగా చూడబడును అని ఆయన అన్నారు.